www.suryaa.com
నేటి దినపత్రిక
సూర్య
కర్నూలు | నంద్యాల
శనివారం | 27 ఏప్రిల్ 2024 | పేజీలు 16

### ఫ్యాక్టరీలను రాష్ట్రం నుండి

# తరిమేసిన ఘనత వైసీపీదే

- కర్నూలు టీడీపీ అభ్యర్థి టీజీ.భరత్



మాట్లాడుతున్న టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి టీజీ భరత్

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:** పారిశ్రామికవేత్తలను తరిమేసిన ఘనత వైసీపీ ప్రభుత్వానికి దక్కుతుందని కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి టీజీ భరత్ అన్నారు. అనంతపురం నుంచి శ్రీకాకుళం వరకు నిరుద్యోగ యువత చపట్టి యాత్ర శుక్రవారం కర్నూలుకు చేరుకుంది. ఈ సందర్భంగా యువకులు నగరంలోని గుమ్మజ్ ప్రాంతంలో టీజీ భరత్‌ను కలిసి మద్ధతు తెలిపారు. తెలుగు దేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పరిశ్రమలు మిగతా 2లో

# ముగిసిన నామినేషన్ల పరిశీలన



నామినేషన్ల స్క్రూటీని నిర్వహిస్తున్న దృశ్యం

- ఏడు నామినేషన్ల తిరస్కరణ
- బరిలో 20 మంది అభ్యర్థులు వైకాపా అభ్యర్థిగా బివై .రామయ్య
- తెదేపా అభ్యర్థిగా బస్తిపాటి నాగరాజు
- కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పిజి. రాంపుల్లయ్య యాదవ్

**కర్నూలు, మేజర్ న్యూస్ బ్యూరో :** కర్నూలు పార్లమెంట్ నియోజకవర్గానికి నామినేషన్ల పరిశీలన శుక్రవారం పూర్తయింది. నిబంధనల ప్రకారం సరైన వివరాలు సమర్పించని 7 నామినేషన్లను తిరస్కరించారు. 20 మంది అభ్యర్థుల నామినేషన్లను అంగీకరించారు. ఇందులో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా బివై.రామయ్య, తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా బస్తిపాటి నాగరాజు, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పీ జీ రాంపుల్లయ్య యాదవ్ బరిలో ఉన్నారు. ఈనెల 29వ తారీకు వరకు నామినేషన్ల ఉపసంహరణకు అవకాశం ఉండగా ఆరోజున ఎంతమంది బరిలో ఉంటారన్నది తేలుతుంది. శుక్రవారం కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో కర్నూలు పార్లమెంట్ నియోజకవర్గానికి సంబంధించి అబ్జర్వర్ల సమక్షంలో నామినేషన్ పత్రాల పరిశీలన కార్యక్రమాన్ని కర్నూలు పార్లమెంట్ మిగతా 2లో

### నాటకీయ పరిణామాల మధ్య

# బుగ్గన నామినేషన్ ఆమోదం

- పరిశీలనలో అభ్యంతరం చెప్పిన కోట్ల న్యాయవాదులు
- మొదట నోటీసు జారీ.. తర్వాత ఆమోదం
- అభ్యంతరం చెబుతున్న తెదేపా
- ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు
- అవసరమైతే కోర్టు మెట్లెక్కుతామంటున్న తెదేపా

**కర్నూలు, మేజర్ న్యూస్ బ్యూరో :** నామినేషన్ల పరిశీలన సందర్భంగా డోన్ నియోజకవర్గంలో తీవ్ర ఉత్కంఠ నెలకొంది. వైకాపా అభ్యర్థి బుగ్గన రాజేంద్రనాథ్ నామినేషన్‌పై కోట్ల న్యాయవాదులు అభ్యంతరాలు వ్యక్తం చేయడంతో నాటకీయ పరిణామాలు చోటు చేసుకున్నాయి. కోట్ల న్యాయవాదులు భాస్కరరెడ్డి, శ్రీనివాసభట్ అభ్యంతరాలతో బుగ్గన నామినేషన్‌ను పెండింగ్‌లో పెడుతున్నట్లు రిటర్నింగ్ అధికారి మహేశ్వరరెడ్డి ప్రకటించారు. కోట్ల న్యాయవాదులు తెలిపిన అభ్యంతరాలకు సమాధానం ఇవ్వాలని బుగ్గన న్యాయవాదులకు రిటర్నింగ్ అధికారి నోటీసులు జారీ చేశారు. దీంతో బుగ్గన నామినేషన్ ఆమోదిస్తారా? తిరస్కరిస్తారా? అన్న ప్రశ్నలు డోన్ నియోజకవర్గాన్నే కాకుండా ఉమ్మడి కర్నూలు జిల్లాను కుదిపేసాయి. అయితే, చివరకు బుగ్గన రాజేంద్రనాథ్ నామినేషన్‌ను పరిశీలించిన మిగతా 2లో



మాట్లాడుతున్న టీడీపీ,బీజేపీ నాయకులు,టీడీపీ న్యాయవాదులు

### నంద్యాలలో 31నామినేషన్లు

# ఆమోదం

**నంద్యాల నూనెపల్లె, మేజర్‌న్యూస్ :**

నంద్యాల నియోజకవర్గం అసెంబ్లీ ఎన్నికలకు 41 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు . శుక్రవారం నామినేషన్ల పరిశీలన జరిగింది. అందులో 31 మంది అభ్యర్థుల నామినేషన్లు ఆమోదం పొందాయి. 10 మంది అభ్యర్థుల నామినేషన్లు తిరస్కరణకు గురయ్యాయి. నంద్యాల పార్లమెంట్‌కు 35 మంది నామినేషన్లు ఆమోదం పొందాయి. ఆళ్ళగడ్డ అసెంబ్లీలో 19 నామినేషన్లు ఆమోదం పొందగా రెండు నామినేషన్లు తిరస్కరణకు గురయ్యాయి. శ్రీశైలం నియోజకవర్గంలో 19 నామినేషన్లు ఆమోదం పొందాయి. 5 నామినేషన్లు తిరస్కరణకు గురయ్యాయి. నందికొట్కూరు నియోజకవర్గంలో 32 నామినేషన్లు ఆమోదం పొందాయి. బనగానపల్లె నియోజకవర్గంలో 33 నామినేషన్లు ఆమోదం పొందాయి.

### శ్రీశైలంలో శాస్త్రోక్తంగా

# జగన్మాత కుంభోత్సవం

- గుమ్మడి,కొబ్బరి,నిమ్మకాయలతో భ్రమరాంబదేవి అమ్మవారికి సాత్విక బలిజి
- స్త్రీ వేషధారణలో కుంభహారతి ఇచ్చిన పురుషుడు
- శ్రీ భ్రమరాంబాదేవి నిజరూప దర్శనంతో పులకించిన భక్తులు



**శ్రీశైలం,మేజర్ న్యూస్:** లోక కల్యాణం కోసం శ్రీశైలంలో శుక్రవారం జగన్మాత శ్రీ భ్రమరాంబాదేవికి శాస్త్రోక్తంగా కుంభోత్సవం నిర్వహించారు. అమ్మవారి ఆలయంలో ఉదయం రజకునితో ప్రత్యేక రంగవల్లిని వేయించారు. లోక కల్యాణాన్ని కాంక్షిస్తూ అర్చకులు ఉత్సవ సంకల్పం పఠించారు. ప్రాతఃకాల పూజల అనంతరం జపపారాయణాలను ఏకాంతంగా నిర్వహించారు. తొలి విడత సాత్విక అమ్మవారికి గుమ్మడి,కొబ్బరి, నిమ్మకాయలను సమర్పించారు. అలాగే హరిహర రాయగోపుర ద్వారం వద్ద మహిషాసురమర్దిని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి కొబ్బరి,గుమ్మడికాయలు సమర్పించారు. సాయంకాలం శ్రీమల్లికార్జున స్వామివారికి ప్రదోషకాల పూజల అనంతరం మిగతా 2లో

# 26సెట్ల నామినేషన్లకు ఆమోదం

- 9 మంది అభ్యర్థుల నామినేషన్లు తిరస్కరణ
- పాణ్యం నియోజకవర్గ రిటర్నింగ్,జేసీ నారపురెడ్డి మౌర్య



నామినేషన్ల పరిశీలిన నిర్వహిస్తున్న దృశ్యం

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:** పాణ్యం నియోజకవర్గానికి సంబంధించి 23మంది అభ్యర్థులు 37నామినేషన్లు దాఖలు చేయడం జరిగింనది, అందులో 15మంది అభ్యర్థులు దాఖలు చేసిన 26సెట్ల నామినేషన్లు ఆమోదించడంతో పాటు 8మంది అభ్యర్థుల నామినేషన్ల వివిధ కారణాల తిరస్కరణకు గురైనట్లు పాణ్యం నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, జేసీ నారపురెడ్డి మౌర్య తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో పాణ్యం-138నియోజకవర్గానికి సంబంధించి స్క్రూటీని అనంతరం ఆమోదించిన, తిరస్కరించిన నామినేషన్ల వివరాలను ఆమె వివరించారు. నామినేషన్లు ఉపసంహరించుకునేందుకు ఏప్రిల్ 29వతేదీ మధ్యాహ్నం3గంటల వరకు అవకాశం ఉందన్నారు. ప్రభుత్వ సెలవు మిగతా 2లో

సూర్య



# నాటకీయ పరిణామాల మధ్య బుగ్గన నామినేషన్ ఆమోదం

(మొదటి పేజీ తరువాయి)

తర్వాత ఆమోదిస్తున్నట్లు రిటర్నింగ్ అధికారి అధికారికంగా ప్రకటించడంతో ఉత్కంఠకు తెరపడింది. కానీ, తెదేపా అభ్యర్థి కోట్ల సూర్యప్రకాశ్ రెడ్డి న్యాయవాదులు బుగ్గన నామినేషన్‌ను ఆమోదించడాన్ని తప్పు పడుతున్నారు. నామినేషన్‌లో సరైన ఆస్తుల వివరాలు ప్రకటించలేదని, తప్పులను ఎత్తి చూపినా రిటర్నింగ్ అధికారి దాన్ని ఆమోదించడం వెనుక అధికార పార్టీ కుట్ర ఉందని కోట్ల వర్గం ఆరోపిస్తోంది.

రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజే ంద్రనాథ్ డోన్ నుండి పోటీ చేస్తున్న విషయం తెలిసిందే. ఇక్కడ ఆయనకు ప్రత్యర్థిగా తెదేపా అభ్యర్థిగా కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డి బరిలో ఉన్నారు. శుక్రవారం నామినేషన్ల పరిశీలన సందర్భంగా కోట్ల న్యాయవాదులతోపాటు ఒక స్వతంత్ర అభ్యర్థి బుగ్గన నామినేషన్ సంపూర్ణంగా లేదంటూ అభ్యంతరం వ్యక్తం చేశారు. దీంతో బుగ్గన నామినేషన్‌ను పెండింగ్‌లో పెట్టారు. సమాధానం కోసం సాయంత్రం 5 గంటల వరకు సమయం కోరిన న్యాయవాదులు ఆ తర్వాత రిటర్నింగ్ అధికారిని కలిసారు. అనంతరం ఐదు గంటల ఉత్కంఠకు తెరదించుతూ శుక్రవారం సాయంత్రం 6 గంటల సమయంలో ఆయన నామినేషన్‌ను ఆమోదిస్తున్నట్లు రిటర్నింగ్ అధికారి ప్రకటించారు. దీన్ని కోట్ల వర్గం తీవ్రంగా తప్పు పట్టింది. నిబంధనలకు విరుద్ధంగా అధికారపార్టీకి అనుకూలంగా రిటర్నింగ్ అధికారి నిర్ణయం తీసుకున్నారని కోట్ల వర్గం ఆరోపించింది. రాష్ట్రానికి ఆర్థిక మంత్రి అయిన బుగ్గన ప్రజలకు తన ఆస్తుల వివరాలు చెప్పకుండా దాచి పెట్టారని కోట్ల వర్గం ఆరోపిస్తోంది. నామినేషన్ పత్రాల్లో ఆయన కోట్లాది రూపాయల ఆస్తులను వెల్లడించకుండా నామినేషన్ దాఖలు చేశారని ఆరోపించింది. నిబంధనల ప్రకారం నామినేషన్ పత్రాల్లో ఖాళీలు ఉంచకూడదన్న నిబంధన ఉన్నా బుగ్గన నామినేషన్‌లో ఖాళీలున్నాయని, సరైన ఆస్తుల వివరాలు కూడా ప్రకటించలేదని కోట్ల వర్గం అంటోంది. నిబంధనలకు విరుద్ధంగా ఉన్న బుగ్గన నామినేషన్‌ను ఆమోదించడాన్ని ఎన్నికల కమిషన్ దృష్టికి తీసుకెళతామని, అవసర మైన కోర్టు మెట్లెక్కుతామని కోట్ల తరపు న్యాయవాదులు ప్రకటించారు.

**బుగ్గన వర్గంలో ఆందోళన :** బుగ్గన నామినేషన్‌ను తిరస్కరించే అవకాశం ఉందంటూ వచ్చిన వార్తలు బుగ్గన రాజేంద్రనాథ్ వర్గంలో తీవ్ర ఆందోళన సృష్టించాయి. నామినేషన్ పెండింగ్‌లో పెట్టినట్లు వార్తలు వచ్చిన తర్వాత దాన్ని ఆమోదించినట్లు ప్రకటన వచ్చే వరకు బుగ్గన అభిమానులు నరాల తెగే ఉత్కంఠను అనుభవించారు. నామినేషన్ ఆమోదించినట్లు ప్రకటన వచ్చాక వారు ఊపిరి పీల్చుకున్నారు.

**బుగ్గన చూపించని ఆస్తుల వివరాలను ప్రకటించిన ఇండిపెండెంట్**

రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ తన నామినేషన్‌లో ఆస్తుల వివరాలు సంపూర్ణంగా పొందుపరచలేదని కోట్ల న్యాయవాదులతో పాటు ఇండిపెండెంట్ అభ్యర్థి రవికుమార్ కూడా ఫిర్యాదు చేశారు. బుగ్గన నామినేషన్‌లో చూపించని ఆస్తుల వివరాలను ఆయన వెల్లడించారు. బేతంచర్ల మండలం కొలుములపల్లె గ్రామంలో సర్వే నెంబర్ 25లో 10.20 ఎకరాలు, అదే గ్రామంలో సర్వేనెంబర్ 24లో 6 ఎకరాలుండగా 4.25 ఎకరాలు మాత్రమే చూపించారని, అలాగే రెవెన్యూ రికార్డుల ప్రకారం కేవలం 24 సర్వే నెంబర్ ఉండగా, 24/1, 24/2 అని చూపడాన్ని ఆయన తప్పు పట్టారు. బేతంచర్ల గ్రామంలో సర్వే నెంబర్ 361/1లో 1.03 ఎకరాలు, 389లో 1.86 ఎకరాల భూమి ఉంటే 0.70 సెంట్ల భూమిని మాత్రమే చూపించారని ఆయన రిటర్నింగ్ అధికారికి ఫిర్యాదు చేశారు. 373/బిలో 1.01 ఎకరాలు నామినేషన్‌లో చూపించలేదని కూడా ఫిర్యాదులో పేర్కొన్నారు. అలాగే నామినేషన్ పత్రాల్లో అనెగ్జర్ 1 నుండి 9 వరకు అసంపూర్తిగా వదిలేసారని, ఇది నిబంధనలకు విరుద్ధమని, నామినేషన్‌ను తిరస్కరించాలని ఆయన కోరారు.

# శ్రీశైలంలో శాస్త్రోక్తంగా జగన్మాత కుంభోత్సవం

(మొదటి పేజీ తరువాయి)





అన్నాభిషేకం జరిపించారు. అమ్మవారికి ఎదురుగా ఉండేవిధంగా వండిన అన్నాన్ని కుంభరాశిగా సమర్పించారు. సింహమండపం వద్ద సాత్విక బలిగా గుమ్మడి,కొబ్బరికాయలు సమర్పించి శ్రీభ్రమరాంబాదేవి నిజరూప దర్శనం భక్తులకు కలిగించారు.చివరిగా అమ్మవారికి పునఃపూజలను చేసి పలు రకాల వంటకాలతో మహా నివేదన చేశారు.ఉత్సవంలో భాగంగా అంకాళమ్మకు ఉదయం ప్రత్యేక పూజలు నిర్వహించారు.అన్నాన్ని కుంభరాశి వేశారు.సంప్రదాయాన్ని అనుసరించి స్త్రీ వేషంలో ఉన్న పురుషుడు అమ్మవారికి కుంభ హారతి సమర్పించారు.ఈ ఉత్సవంలో దాదాపు నాలుగువేల గుమ్మడికాయలు,రెండువేలకు పైగాకొబ్బరికాయలు, సుమారు 50 వేలకు పైగా నిమ్మకాయలు మరియు వండిన అన్నం(కుంభం)అమ్మవారికి సాత్త్వికబలిగా సమర్పించడం జరుగుతోంది.ఈ ఉత్సవంలో అధిక పరిమాణంలో పసుపు, కుంకుమలను అమ్మవారికి సమర్పిస్తారు.ఈ పసుపు, కుంకుమల సమర్పణకే "శాంతి ప్రక్రియ" అని పేరు.స్థానికవ్యాపార సంఘంవారు గుమ్మడికాయలు, కొబ్బరికాయలు,వండిన అన్నం అమ్మవారికి సాత్త్విక బలిగా సమర్పిస్తున్నారు.ఈ ఉత్సవానికి సాత్త్వికబలికి గాను పలువురు భక్తులు నిమ్మకాయలను, గుమ్మడికాయలను,విరాళంగా సమర్పించడం జరిగింది.రెండో విడత సాత్విక బలిగా ఈ ఉత్సవాలలో భాగంగానే సాయంకాలం శ్రీమల్లికార్జున స్వామివారికి ప్రదోషకాల పూజల అనంతరం అన్నాభిషేకం నిర్వహించారు.కాగా ఈఉత్సవంలో భాగంగానే గ్రామదేవత అంకాళమ్మకు ప్రత్యేక పూజలు జరిపించారు.ఈ కార్యక్రమములో కార్యనిర్వహణాధికారి డి.పెద్దిరాజు, ఎగ్జిక్యూటీవ్ ఇంజనీరు వి. రామకృష్ణ, సహాయ కార్యనిర్వహణాధికారులు ఎం.హరిదాసు,జి.స్వాములు, పర్యవేక్షకులు,కె.అయ్యన్న,బి. శ్రీనివాసులు,అర్చకులు, వేదపండితులు సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

**కుంభోత్సవం ఎందుకు చేస్తారంటే.. :** అమ్మవారు లోకాన్ని చల్లగా చూసేందుకు లోకక ల్యాణం కోసం కుంభోత్సవం నిర్వహిస్తారు. అతివృష్టి,అనావృష్టి నివారించబడి సకాలంలో తగినంత వర్షాలు పడేందుకు,పంటలు బాగా పండేందుకు,ప్రజలంతా ఆయురారోగ్యాలతో ఉండేందుకు, అంటువ్యాధులు ప్రబలకుండా, చిన్నపిల్లలకు తట్టు,అటలమ్మ తదితర వ్యాధులు సోకకుండా ఉండేందుకు, భూతాలు,పిశాచాలు, ప్రేతాలు జనులను పీడించకుండా ఉండేందుకు కుంభోత్సవం నిర్వహిస్తారు.

**ఏడాదిలో ఒక్క రోజే భ్రమరాంబ దేవి నిజరూప దర్శనం :** కుంభోత్సవం రోజు మాత్రమే భ్రమరాంబ దేవి అమ్మవారి నిజరూప దర్శనం ఉంది.ఎనిమిది చేతులలో వివిధ ఆయుధాలను ధరించి ఉన్న భ్రమరాంబాదేవి వారు రోజూ అలంకార మూర్తిగా దర్శనమిస్తారు. అమ్మవారికి స్వర్ణముఖకవచం అలంకరింపబడి ఉంటుంది.అయితే సంవత్సరంలో ఒక్క కుంభోత్సవం రోజున మాత్రమే అమ్మవారి ముఖానికి కవచాలంకరణ ఉండదు. కుంభోత్సవం రోజు భక్తులు అమ్మవారి నిజరూప దర్శనాన్ని చేసుకోవచ్చు.కుంభోత్సవాన్ని పురస్కరించుకుని స్థానికులందరు అమ్మవారిని దర్శిం చుకుంటారు. ఉత్సవం సందర్భంగా అమ్మవారి ఆలయం అంతా పలురకాల పుష్పాలతో,నిమ్మకాయల దండలతో,వేపమండలతో అలంకరిస్తారు. శ్రీశైలంలో నివసించే స్థానికులందరూ ఈఉత్సవాన్ని తమ ఊరి పండుగగా భావిస్తారు.

## జెఇఇ మెయిన్స్‌లో రావూస్ అద్భుత ఫలితాలు

**నంద్యాల నూనెపల్లె, మేజర్‌న్యూస్ :** జెఇఇ మెయిన్స్‌లో రావూస్ కళాశాల అద్భుత ఫలితాలు సాధించారని చైర్మెన్ అప్పారావు తెలిపారు. వెంకట కార్తీకేయ శర్మ 98.651 పర్సంటైల్ సాధించారని తెలిపారు. మొత్తం 29 మంది విద్యార్థులు అడ్వాన్స్‌కు అర్హత సాధించారన్నారు. గత 33 సంవత్సరాలుగా రావూస్ కళాశాలలో మెయిన్స్‌తోపాటు నీట్ కోచింగ్‌ను ఇస్తున్నామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న టాప్ అధ్యాపకులతో కోచింగ్ ఇస్తున్నామన్నారు. ఒక కళాశాల జూనియర్, సీనియర్, ఇంటర్ ఫలితాలతోపాటు జెఇఇ మెయిన్స్, నీట్ ఫలితాలను సాధిస్తున్న ఏకైక సంస్థ రావూస్ అన్నారు. ఇందుకు కృషి చేసిన అధ్యాపకులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ మనీష్ చంద్ర, వైస్ ప్రిన్సిపల్ సుంకన్న తదితరులు పాల్గొన్నారు.



## ఫ్యాక్టరీలను రాష్ట్రం నుంచి తరిమేసిన ఘనత వైసీపీదే

(మొదటి పేజీ తరువాయి)

తీసుకవచ్చేందుకు కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా నగరంలోని నిరుద్యోగ చైతన్య యాత్ర కరపత్రాలను యువకులతో కలిసి ఆయన ఆవిష్కరించారు. అనంతరం టీజీ భరత్ మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వ హయాంలో చెప్పుకోదగ్గ ఒక్క పరిశ్రమ కూడా రాష్ట్రానికి రాలేదన్నారు. పరిశ్రమలు పెట్టేందుకు ముందుకు వస్తున్న పారిశ్రామికవేత్తలకు సరైన ప్రోత్సాహం అందించలేదన్నారు. చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి అయితేనే ఏపీలో పరిశ్రమలు పెట్టేందుకు పారిశ్రామికవేత్తలు ముందుకు వస్తారన్నారు. ఆయన ముందు చూపువల్లే నేడు హైదరాబాద్ ప్రపంచపటంలో నిలిచిపోయిం దన్నారు. తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే కర్నూలుకు పరిశ్రమలు తీసుకవస్తానన్నారు. ఇప్పటికైనా యువత గ్రహించి మూకుమ్మడిగా తెలుగుదేశం పార్టీకి ఓటు వేసి గెలిపించాలని టీజీ భరత్ కోరారు.

# ముగిసిన నామినేషన్ల పరిశీలన

(మొదటి పేజీ తరువాయి)

నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి/జిల్లా కలెక్టర్ డా జి.సృజన నిర్వహించారు.ఈ సందర్భంగా కర్నూలు పార్లమెంట్ రిటర్నింగ్ అధికారి/ జిల్లా కలెక్టర్ డా జి.సృజన మాట్లాడుతూ కర్నూలు పార్ల మెంట్ నియోజకవర్గ ఎన్నికలకు 27 మంది అభ్యర్థులు 41 నామినేషన్ల సెట్లు దాఖలు చేశారని, ఎలక్షన్ కమీషన్ వారి మార్గదర్శకాలు, సూచనల ప్రకారం ప్రతి ఒక సెట్ ను పరిశీలించామన్నారు.

**నామినేషన్లు తిరస్కరించిన అభ్యర్థుల వివరాలు :**

1) జయసుధ, తెలుగు దేశం పార్టీ ,2) శంకర్ రెడ్డి, స్వతంత్ర అభ్యర్థి,3) కోడిపుంజుల పద్మ, స్వతంత్ర అభ్యర్థి,4) వర ప్రసాద్, స్వతంత్ర అభ్యర్థి,5) సయ్యద్ ముర్షాద్ పీర్, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ ,6) నాగేంద్రుడు, తెలుగు రాజాధికార సమితి పార్టీ,7) అమీర్ మావ్య, సోషల్ డెమోక్రటిక్ పార్టీ ఆఫ్ ఇండియా.

**నామినేషన్లు సక్రమముగా ఉన్న అభ్యర్థుల వివరాలు**

1)బస్తిపాటి నాగరాజు, టిడిపి పార్టీ ,2) బి.వై.రామయ్య, యువజన శ్రామిక రైతు కాంగ్రెస్ పార్టీ (వైఎస్ఆర్సిపి),3) టి.బీచుపల్లి, స్వతంత్ర అభ్యర్థి,4) మల్లెపోగు నాగన్న, సోషలిస్ట్ యూనిటీ సెంటర్ ఆఫ్ ఇండియా (కమ్యూనిస్టు),5) వడ్డే ఉరుకుంద, స్వతంత్ర అభ్యర్థి,6) రాజబాబు, అల్ పీపుల్స్ పార్టీ ,7) షేక్ జహంగీర్ అహ్మద్, సోషల్ డెమోక్రటిక్ పార్టీ ఆఫ్ ఇండియా, 8) రామపుల్లయ్య యాదవ్, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్(ఐఎన్సి),9) కోదండ, స్వతంత్ర అభ్యర్థి,10) సల్కాపురం అమృత కుమార్, లిబర్షన్ కాంగ్రెస్ పార్టీ, 11) విజయభాస్కర్ రెడ్డిపోగు, స్వతంత్ర అభ్యర్థి,12) వాల్మీకి అర్జున్, భారత చైతన్య యువజన పార్టీ,13) అబ్దుల్ సత్తార్, అన్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ,14) మంచాల లక్ష్మీ నారాయణ, బహుజన్ సమాజ్ పార్టీ (బిఎస్‌పి),15) సుంకర శ్రీధర్, జై భారత్ నేషనల్ పార్టీ,16) రెడ్డిపోగు ప్రవీణ్ కుమార్, స్వతంత్ర అభ్యర్థి,17) సయ్యద్ నవీద్, స్వతంత్ర అభ్యర్థి,18) ప్రకాష్ రెడ్డి, స్వతంత్ర అభ్యర్థి,19) దేవర పోగు మదిలేటి, స్వతంత్ర అభ్యర్థి,20) బోయ సురేష్, స్వతంత్ర అభ్యర్థి..

కార్యక్రమంలో కర్నూలు, కోడుమూరు, ఎమ్మిగనూరు, మంత్రా లయం నియోజకవర్గాల జనరల్ అబ్జర్వర్ జాఫర్, పత్తికొండ, ఆదోని, ఆలూరు నియోజక వర్గాల జనరల్ అబ్జర్వర్ మీర్ తారీఖ్ ఆలీ, అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ చల్లా కళ్యాణి, డిఆర్ఓ మధుసూదన రావు, అభ్యర్థులు తదితరులు పాల్గొన్నారు.

# 26సెట్ల నామినేషన్లకు ఆమోదం

(మొదటి పేజీ తరువాయి)

రోజుల్లో నామినేషన్ల ఉపసంహరణకు అవకాశం లేదన్నారు.

**పాణ్యం నియోజకవర్గానికి సంబంధించి నామినేషన్లు ఆమోదించిన అభ్యర్థుల వివరాలు:** కాటసాని రాంభూపాల్‌రెడ్డి(వైసీపీ), గౌరుచరితారెడ్డి(టీడీపీ), గౌస్‌దేశాయ్(సీపీఐ), దాసరి రామశేషయ్య(బీఎస్పీ), బత్తుల చిన్నయ్య(ఏఐఎఫ్‌బీ), మల్లెపోగు జమన్న(జనసహాయశక్తి), బొగ్గుల మహేంద్రబాబు(సూపర్ రేంజర్స్ పార్టీ), కె.కృష్ణమాచారి(ఆంధ్ర రాష్ట్ర ప్రజా సమితి), హరుణ్(అన్నా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ), రఘురామిరెడ్డి(జైభారత్ పార్టీ), తెలుగు భాస్కర్ (నవ రంగ్‌కాంగ్రెస్ పార్టీ), మల్లపురాజు(ఇందియా ప్రజాబంధు పార్టీ), గౌరు వెంకటరెడ్డి(స్వతంత్ర అభ్యర్థి), జలదుర్గం సీతమ్మ(స్వతంత్ర అభ్యర్థి), చిరంజీవి(స్వతంత్ర అభ్యర్థి)

**నామినేషన్లు తిరస్కరించిన అభ్యర్థుల వివరాలు:** కాటసాని శివనరసింహారెడ్డి(వైసీపీ), గౌరు వెంకటరెడ్డి (టీడీపీ), జి.రామక్రిష్ణ(సీపీఎం), చంద్రశేఖర్(నేషనల్ మహాసభపార్టీ), ఆవుల చిన్న అయ్యన్న(రివల్యూషనరీ సోషలిస్ట్ పార్టీ), పెరుగు శివక్రిష్ణ(సమాజ్‌వాదీపార్టీ), మొలకలసూర్య ప్రదీప్(రాయలసీమ ప్రజాసమితి), షేక్‌అబుబకర్‌బాష్(జాతీయ జనసేన పార్టీ), బికె.నాగరాజు (స్వతంత్ర)

## టీడీపీలో చేరిన హుసేనాపురం వైసీపీ నాయకులు

**బనగానపల్లెమేజర్,న్యూస్‌:** బనగానపల్లె తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే బిసి జనార్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో హుసేనాపురం గ్రామానికి చెందిన ఝూంగీర్ సమక్షంలో వైసీపీ నాయకులు టీడీపీలో చేరారు. వీరు ఒక్కరోజు ముందే టీడీపీని వీడి వైసీపీలో చేరారు. వెంటనే మనస్సు మార్చుకొని సొంత గూటికి చేరుకున్నారు. వారిలో హుసేన్‌సా, హుసేని, యర్రగుడి హుసేని, షేక్ మావి, హుసేనాపురం గ్రామానికి గద్దం మాబు, ఇమామ్ హుసేన్, ఖాసీం వలి, రెహమాన్, హుసేన్ వలి, అబ్దుల్ తదితరులకు మాజీ ఎమ్మెల్యే కండువాకప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అందరూ కలిసి కష్టపడి టీడీపీ పార్టీని అధికారంలోకి తీసుకురావాలని తెలిపారు.



# 28న జిల్లా స్థాయి క్రికెట్ ఎంపిక పోటీలు

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్:**

ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరుగనున్న అండర్–15, 19 సీనియర్ బాలికల అంతర్‌జిల్లా క్రికెట్ టోర్నమెంట్‌లో పాల్గొననున్న కర్నూలు జిల్లా జట్టు క్రికెట్ ఎంపిక పోటీలు ఈ నెల 28వతేదీన నగరంలోని ఔట్‌డోర్ స్టేడియంలో కర్నూలు జిల్లా అసోసియేషన్ నెట్స్‌లో జరుగనున్నాయి. ఆసక్తి గల క్రీడాకారులు ఈ ఎంపిక పోటీల్లో పాల్గొనవచ్చని కార్యదర్శి దేవేందర్‌గౌడ్ తెలిపారు. అండర్–15లోపాల్గొనే క్రీడాకారులు1-9-2009నుంచి 31-8-2011 లోపు పుట్టిన వారు అర్హులన్నారు.

# చదువుతోపాటు అన్ని రంగాల్లో రాణించాలి



విద్యార్థులను అభినందిస్తున్న దృశ్యం

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్:** విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాల్లో రాణించాలని రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బాయినేని శ్రీనివాసులు పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం వారి విద్య, పర్యావరణ మంత్రిత్వ శాఖల సంయుక్త ఆధ్వర్యంలో ఈ నెల 12న నిర్వహించిన గ్రీన్ ఒలింపియాడ్ ఫర్ యూత్ పరీక్షలో కర్నూలు డాక్టర అబ్దుల్ హక్ ఉర్దూ యూనివర్సిటీకి చెందిన 16మంది విద్యార్థులు ప్రతిభ చాటారు. శుక్రవారం యూనివర్సిటీ క్యాంపస్‌లో అభినందన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడతూ విద్యార్థులకు కేవలం పాఠ్యపుస్తకాలకే పరిమితం కాకుండా పాఠ్యంశేతర వాటిలో కూడా ఆసక్తి చూపడం వల్ల వారిలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు ఆస్కారం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.జహనారా, విద్యార్థులు పాల్గొన్నారు.

# టీడీపీలో చేరిన 30 కుటుంబాలు



బీవీ సమక్షంలో టీడీపీలో చేరుతున్న దృశ్యం

**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్ :** ఎమ్మిగనూరు మండలం బనవాసి గ్రామానికి చెందిన దాదాపు 30 కుటుంబాలు టీడీపీ అభ్యర్థి బీవీ. జయ నాగేశ్వర రెడ్డి సమక్షంలో టీడీపీలో చేరారు. పార్టీలో చేరిన వారిని కండువా కప్పి సాధారణంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ.. టీడీపీ విజయానికి, బీవీ గెలుపుకు సైనికుల్లా పని చేస్తామన్నారు. చంద్రబాబు ప్రవేశ పెట్టిన సూపర్ సిక్స్ పథకాలకు అకర్షితులై తాము పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

# సూపర్‌సిక్స్ పథకాలతో సంక్షేమం

**బనగానపల్లెమేజర్,న్యూస్ః** తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే సూపర్‌సిక్స్ పథకాలతో సంక్షేమం చేకూరుతుందని బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బిసీ జనార్ధన్ రెడ్డి అన్నారు. శుక్రవారంనాడు ప్రజాగళం కార్యక్రమంలో భాగంగా బనగానపల్లె పట్టణంలోని పింజరిపేట , అవుకు మెట్ట, జెండామాన్ ఏరియా ప్రాంతాల్లో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌ను పూర్తిగా నాశనం చేసిందని ధరలు పెంచి ప్రజల రక్తాన్ని జలగళా పీల్చేస్తున్నారని రాష్ట్రంలో వైసీపీ బాధితులు నష్టపోయిన రైతులు , నిరుద్యోగ యువత, మహిళలే టీడీపీకి స్టార్ కాంపెయినర్స్ అని రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలని ఆయన తెలిపారు.



# కరెంటు బిల్లులుచెల్లించకపోతే..కరెంటు కట్ చేస్తా..?

**మేకడోనా విద్యుత్ వినియోగ దారులను హెచ్చరించిన లైన్ మ్యాన్..**
**అక్రమ విద్యుత్ కనెక్షన్ తొలగించిన తర్వాతనే కరెంటు బిల్లులు కడతాం..!**
**వైసిపి నాయకుడు షేర్ ఖాన్ పటేల్..**

**పెద్దకడుబూరు మేజర్ న్యూస్ :** పెద్దకడుబూరు మండల పరిధిలోని మేకడోనా గ్రామంలో ఎన్నో ఏళ్ళ నుండి పెండింగ్‌లో ఉన్న పాత విద్యుత్ బకాయిలను వెంటనే చెల్లించాలని లేని పక్షంలో మీ గ్రామానికి విద్యుత్ కరెంట్ సరఫరా నిలిపివేస్తామని లైన్ మ్యాన్,సిబ్బంది విద్యుత్ వినియోగదారులను హెచ్చరించారని అదే గ్రామానికి చెందిన వైసిపి నాయకులు షేర్ ఖాన్ పటేల్ శుక్రవారం విలేకరులకు తెలిపారు. దీంతో షేర్ ఖాన్ పటేల్‌తోపాటు మరికొందరు విద్యుత్ వినియోగదారులందరు కలిసి మాట్లాడుతూ లైన్ మ్యాన్ మీరు మెట్టమొదటి సారిగా(లైన్ మ్యాన్) తుంగభద్ర దిగువ కాలువగట్టు భూమిలోనుంచి త్రీఫేస్ కరెంట్ వైరులాగి దిగువ కాలువ అవతలి ఉన్న కొంతమంది నానాయకట్టు రైతులనుండి ఎంతెంత డబ్బులు వసూలు చేసికొని అక్రమంగా విద్యుత్ కనెక్షన్లు ఇచ్చావని లైన్ మ్యాన్‌ను వారు నిలదీశారు. అక్రమంగా కరెంటు ఇచ్చిన రైతులు నుంచి ఎంత మొత్తం వసూళ్లు చేశావు..? అని వారు లైన్ మ్యాన్‌ను ప్రశ్నించడంతో.అయన నేను మాత్రం తుంగభద్ర దిగువ కాలువ అవతలి వైపున ఉన్నకొంతమంది రైతులకు అక్రమంగా విద్యుత్ కనెక్షన్లు నేను ఇవ్వలేదని ఆయన తమతో చెప్పాడన్నారు.అందుకు షేర్ ఖాన్‌పటేల్ అక్రమంగా కనే కనెక్షన్ తీసుకున్న వారందరితోను కరెంటు బిల్లులు వసూలు చెయ్యి.. మేము కూడా కరెంటు బిల్లులు తప్పకుండా చెల్లిస్తామని చెప్పడంతో అక్కడ నుండి లైన్ మ్యాన్ మెల్లగా జారుకున్నట్లు వారు తెలిపారు.మీ విద్యుత్ శాఖ సిబ్బంది అవినీతి వల్ల విద్యుత్ శాఖకు చెడ్డపేరు వస్తుందని వినియోగదారులు పేర్కొన్నారు. ఇప్పటికైనా విద్యుత్ శాఖ అధికారులు స్పందించి ఎల్లెల్సీ కాలువగట్టు పై అడుగు భాగమును ఉన్న విద్యుత్ వైర్లును తోలగించి ప్రజలు యొక్క ప్రాణాలను కాపాడాల్సిన బాధ్యత విద్యుత్ శాఖ పై ఉందని అటుగ్రామస్తులు ఇటు కరెంటు వినియోగదారులు పలువురు రైతులు కోరారు.

# రాష్ట్రంలో వెలుగులు రావాలంటే 'చంద్రో'దయంలా బాబు రావాలి

**– రాష్ట్రాన్ని గట్టెక్కించేది ఒక్క చంద్రబాబుతోనే సాధ్యం**
**– స్వతంత్ర కౌన్సిలర్, టీడీపీలో చేరిన ఖండే శ్యాంసుదర్‌లాల్**



మాట్లాడుతున్న స్వతంత్ర కౌన్సిలర్, టీడీపీ నేత ఖండే శ్యామ్‌సుందర్‌లాల్, శ్యాంసుందర్ గుప్త, తదితరులు

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** వైయస్ జగన్ పాలనతో రాష్ట్రం అంధకారంలో ఉండిపోయిందని...రాష్ట్రం ఇలాంటి గడ్డు పరిస్థితి నుంచి బయటపడాలంటే.. రాష్ట్రంలో వెలుగులు రావాలంటో చంద్రుడు రావాలని అప్పుడే రాష్ట్రం బాగుపడుతుందని ఇటీవలే నారా లోకేష్ సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరిన 12వ వార్డు స్వతంత్ర కౌన్సిలర్ ఖండే శ్యాంసుందర్‌లాల్ పేర్కొన్నారు. ఖలీల్ థియేటర్‌లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల్లో బాలాజీ కాంప్లెక్స్‌లో స్వతంత్ర అభ్యర్థిగా తాను పోటీ చేసి అధికార పార్టీపై భారీ మెజారిటీతో విజయం సాధించిన విషయం అందరికి తెలిసిందేఅన్నారు. నా విజయానికి ప్రధానపాత్ర ప్రజలు, పాత్రికేయులు, స్నేహితులు, శ్రేయోభిలాషులు అండగా నిలబడడంతో విజయం సాధించడం జరిగిందని అన్నారు. సమిష్టి కృషితో నిలబడడం గర్వపడుతున్నాన్నారు. తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సమక్షంలో నంద్యాలకు చెందిన ఆర్యవైశ్య ప్రముఖులు పార్టీలో చేరి కండువా వేసుకున్నామని అన్నారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలన్నా గడ్డు పరిస్థితి నుంచి బయటపడాలంటే నారా చంద్రబాబు నాయుడుతోనే సాధ్యమవుతుందన్నారు. రాష్ట్రాన్ని దిశా నిర్దేశం, శక్తి సామర్థ్యాలతో అభివృద్ధి వైపు పయనించే సత్తా ఒక్క చంద్రబాబు నాయుడుకే సాధ్యమవుతుందని పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం పార్టీ ఆశయాలు, సిద్ధాంతాలకు కట్టుబడి ఉండడంతో సీనియర్ నేత ఎన్‌ఎండి ఫరూక్ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, మంత్రి పదువులు పొందారన్నారు. పదవులు ఎన్ని పొందినా ప్రజలు అందరూ శాంతిగా ఉండాలని గొడవలు, అవినీతికి దూరంగా ఉండాలని చెప్పే గొప్ప నాయకుడు అన్నారు. ఈనేపథ్యంలోనే ఆదివారం ఉదయం బాలాజీ కాంప్లెక్స్‌లో బాలాజీ హైట్స్ పక్కన భారీ బహిరంగ సభ ఏర్పాటు చేస్తున్నామని సభను విజయవంతం చేయాలని కోరారు. బహిరంగ సభకు టీడీపీ పార్లమెంట్ అభ్యర్థిని బైరెడ్డి శబరి, నంద్యాల టీడీపీ అసెంబ్లీ అభ్యర్థి ఎన్‌ఎండి ఫరూక్, న్యాయవాది రామచంద్రరావు, ఏవీ ఆర్ ప్రసాద్, ఏవీ సుబ్బారెడ్డి, నంద్యాల ఉప ఎన్నికల్లో నంద్యాల చరిత్రను రాష్ట్రస్థాయిలో నిలిపిన భూమా బ్రహ్మానందరెడ్డి, నంద్యాల పార్లమెంట్ బీజేపీ కో ఆర్డినేటర్ అభిరుచి మధు, జనసేన నాయకులు హాజరై అందరి సందేశాలు వివరిస్తారని అన్నారు. తెలుగుదేశం అభ్యర్థులను గెలిపించుకోవడం అందరి బాధ్యత అన్నారు. బింగుమళ్ళ శ్యామ్ సుందర్ గుప్త మాట్లాడుతూ భావితరాల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఐటీ రంగం తీసుకుని రావడంతో ఎందరో జీవితాలు ఆనందంగా ఉన్నాయని అన్నారు. ఆనంద్ గురూజీ మాట్లాడుతూ నంద్యాలలో 18 ఏళ్లుగా ఆయుష్ యోగా సెంటర్ నిర్వహిస్తున్నామని దేశ, రాష్ట్ర పరిస్థితులు చూసి సేవలు చేయడానికి తెలుగుదేశం పార్టీలో చేరానని అన్నారు. బీజేపీ పార్టీ పదేళ్ళల్లో ఎంతో అభివృద్ధి చేసిందని వైసీపీ ప్రభుత్వంలో అన్ని వర్గాలు నష్టపోయాయని అన్నారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలన్నా, నిరుద్యోగ సమస్య పరిష్కారం కావాలన్నా తెలుగుదేశం జెండా ఎగరాలని ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు వస్తేనే అన్ని వర్గాల ప్రజలు ఆనందంగా ఉంటారన్నారు. ఈకార్యక్రమంలో నరేష్, నాగరాజు, మాజీ కౌన్సిలర్ రంగప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డిని గెలిపించండి

**డోన్, మేజర్‌న్యూస్ః** డోన్ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కోట్ల జయసూర్య ప్రకాశ్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని శుక్రవారం మండలంలోని తిమ్మాపురం, తాడురు గ్రామాలలో బాబు ష్యూరిటీ..భవిష్యత్తుకు గ్యారంటీ, సూపర్ సిక్స్ పథకాలను ఇంటింటికి తిరుగుతూ కరపత్రాలను అందించి కోట్ల సూర్యప్రకాశ్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే బాబుష్యూరిటీ..భవిష్యత్తు గ్యారంటీ పథకాలను అందించేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. ఇంటింటికి తిరుగుతూ ఓటర్లను ప్రసన్నం చేసుకొని వేడుకున్నారు. గ్రామాలు అభివృద్ధి జరగాలంటే టిడిపి ప్రభుత్వం అధికారంలోకి రావాలని, ప్రతి ఒక్కరు టిడిపికి ఓటు వేసి గెలిపించాలని ఆమె కోరారు. గడిచిన ఐదే ళ్ళ వైకాపా ప్రభుత్వంలో ఎక్కడ అభివృద్ధి జరగలేదని, కేవలం మంత్రి బుగ్గన పట్టణానికే అభివృద్ధి చేశారే తప్పా గ్రామాలలో త్రాగునీటి సమస్య, రోడ్ల దుస్థితి అద్వానంగా ఉన్నాయన్నారు. టిడిపి అధికారంలోకి వచ్చిన తరువాత సూపర్‌సిక్స్ పథకాలు ప్రతి ఇంటికి అందిస్తామని ఓటర్లకు భరోసానిచ్చారు. ఇప్పటికైనా ఓటర్లు మేల్కొని టిడిపికి ఓటు వేసి ఎంపి అభ్యర్థి బైరెడ్డి శబరి, ఎమ్మెల్యే అభ్యర్థి కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డికి అత్యధిక



ప్రచారంలో పాల్గొన్న కోట్ల సుజాతమ్మ

మెజార్టీని అందించాలని ఆమె ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి వలసల రామక్రిష్ణ,నంద్యాల జిల్లా టీడీపీ పార్లమెంటు అధికార ప్రతినిధి విజయభట్టు,మాజీ ఎంపిపి టి.ఈ శేషఫణిగౌడు,న్యాయవాది భాస్కర్‌నాయుడు, మండల టీడీపీ అధ్యక్షులు శ్రీనివాసులు యాదవ్,చెనుగొండ్ల శ్రీరాములు, బీజేపీ నాయకులు వడ్డె మహరాజ్,తిమ్మాపురం టిడిపి నాయకులు వెంకటేష్, తాడూరు వెంకట రమణయ్య, బీజేపి నాయకులు, జనసేన నాయకులు, ఎమ్మార్పిఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జేఈఈ అడ్వాన్స్కు అర్హత సాధించిన గిరిజన విద్యార్థులు

**శ్రీశైలం,మేజర్ న్యూస్:** శ్రీశైలం ఐటీడీఏ పరిధిలోని ఏపీ గిరిజన సంక్షేమ గురుకుల ప్రతిభా పాఠశాల,కళాశాలకు చెందిన విద్యార్థులు ఉపేంద్ర నాయక్,పవన్ కళ్యాణ్ నాయక్,అనిల్ కుమార్ నాయక్ జేఈఈ మెయిన్స్లో ఉత్తీర్ణత సాధించారు.దీంతో జేఈఈ అడ్వాన్స్కు అర్హత సాధించారని ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్.జి.కిషోర్ బాబు తెలిపారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ తోపాటు ప్రాజెక్ట్ అధికారి డాక్టర్ బి.రవీంద్ర రెడ్డి విద్యార్థులను అభినందించారు.

సూర్య
శనివారం | 27 ఏప్రిల్ 2024

# పడకండ్లలో భూమా కిషోర్ రెడ్డి ప్రచారం



ప్రచారం నిర్వహిస్తున్న భూమా కిషోర్ రెడ్డి

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** మున్సిపాలిటీ పరిధిలోని పడకండ్ల గ్రామంలో తాలూకా వైకాపా నాయకులు భూమా కిషోర్ రెడ్డి శుక్రవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. వైకాపా ప్రభుత్వ హయాంలో అభివృద్ధి సంక్షేమం పెద్ద ఎత్తున జరిగిందని రానున్న ఎన్నికల్లో వైకాపా గెలిస్తే ప్రతి కుటుంబానికి పెద్ద ఎత్తున అభివృద్ధి సంక్షేమం జరుగుతుందని అన్నారు. మే 13న జరిగే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ఆళ్లగడ్డ వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థి గంగుల నానిని గెలిపించాలని ఆయన ఓటర్లను అభ్యర్థించారు. ఈ ప్రచారంలో వైకాపా నాయకులు బద్రి భాస్కర్ రెడ్డి, అంబటి మహేశ్వర్ రెడ్డి, వెంకటసుబ్బయ్య, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# బుగ్గన నామినేషన్ తిరస్కరణపై అపోహలు నమ్మొద్దు



మాట్లాడుతున్న మంత్రి లీగల్ అడ్వైజర్, న్యాయవాదులు

**డోన్, మేజర్‌న్యూస్:** మంత్రి బుగ్గన నామినేషన్‌పై అపోహలు నమ్మొద్దని మంత్రి లీగల్ అడ్వైజర్ నరసింహులు, సీనియర్ న్యాయవాది ఎం.నాగభూషణంరెడ్డి, కడిమెట్ల నారాయణ, ధనుంజయ్‌రెడ్డి, విశ్వనాథరెడ్డిలు అన్నారు. శుక్రవారం స్థానిక వైకాపా కార్యాలయంలో వారు మాట్లాడుతూ 26వ తేది మద్యాహ్నం 12ః00 గంటల సమయంలో నామినేషన్ పత్రాల పరిశీలన సమయంలో ప్రతిపక్షాలు చేసిన ఆరోపణలపై బుగ్గన నామినేషన్ పత్రాలలో ఆస్తుల వివరాలను కనబరచలేదని, అలాంటి లేనిపోని విషయాలపై ప్రతిపక్షాల నాయకులు చేసిన ఆరోపణలో నిజం లేదని, వీటిపై ప్రతిపక్ష నాయకులు అనుకూల మీడియా ద్వారా ఫేక్ ప్రచారాలు చేసి ప్రజలను భయాందోళనకు గురిచేయడంపై మండిపడ్డారు. మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి డోన్ నియోజకవర్గంలో పోటీ చేసే సమయంలో నామినేషన్ 2014, 2019లలో ఆయన కుటుంబ ఆస్తుల వివరాలను అఫిడవిట్‌లో పొందుపరిచామని, ప్రస్తుతం 2024లో కూడా ఆస్తి వివరాలను పొందుపరిచామని, మంత్రి బుగ్గన కుమార్తె కుమార్తె వివరాలను ఎలా పొందుపరుస్తారన్న తెలివితేటలు లేకుండా ఉన్నాయా అని ప్రశ్నించారు. మంత్రి బుగ్గన 2014లో ప్రతిపక్షంలో ఉండగా, బిఏసి చైర్మన్‌గా పనిచేశారని, అలాగే 2019లో రాష్ట్ర ఆర్థికశాఖమంత్రి, అసెంబ్లీ నిర్వహణశాఖ, ఐటిఐశాఖ వంటి పదవుల్లో ఉన్న వ్యక్తి మంత్ర బుగ్గన అని తెలిపారు. ఆయనకు వ్యాపారాలు, లావాదేవీలు ఉన్నాయన్నారు. అలాంటిది ప్రతిపక్షాలు చిన్న కారణాన్ని పట్టుకొని, మంత్రిపై ప్రతిపక్ష అనుకూల మీడియా ద్వారా అసత్య ప్రచారాలు, అపోహాలు సృష్టించి ప్రజలను గందరగోళానికి గురిచేస్తున్నారని, ఇప్పటికైనా ప్రజలు మేల్కొని, ఇప్పటికైనా వారు చేస్తున్న అపోహలను, అసత్య ప్రచారాలను నమ్మకుండా, మంత్రి బుగ్గనను గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# శిరివెళ్ల మండలంలో వైకాపా అభ్యర్థి గంగుల నాని ప్రచారం

**శిరివెళ్ల ,మేజర్ న్యూస్ :** అభివృద్ధి సంక్షేమం కావాలంటే వైకాపా ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి రావాలని మీరంతా ఆశీర్వదించాలని ఆళ్లగడ్డ వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థి శాసనసభ్యులు గంగుల నాని పిలుపునిచ్చారు. శుక్రవారం మండలంలోని పచ్చర్ల, మహాదేవపురం, మోత్కుల పల్లె గ్రామాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో పెద్ద ఎత్తున సంక్షేమం అభివృద్ధి చేశామని తాము చేసిన సంక్షేమం అభివృద్ధి మళ్లీ గెలిపిస్తుంది అని అన్నారు. మీరంతా నన్ను మరోసారి ఆశీర్వదించాలని ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఆయన ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వసీమ్, మహాదేవపురం సర్పంచ్ పెద్ది రమణయ్య, అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వివాహ వేడుకల్లో పాల్గొన్న టీడీపీ సీనియర్ నాయకులు

**కౌతాళం, మేజర్‌న్యూస్:** మండలంలోని అగసలదిన్నె గ్రామంలో శుక్రవారం జరిగిన టీడీపీ కార్యకర్త ఉరుకుంద, లింగాలదిన్నె నరసింహులు కుమార్తె వివాహ వేడుకల్లో టీడీపీ సీనియర్ నాయకులు, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి అడివప్పగౌడ్, టీడీపీ జిల్లా ఉపాధ్యక్షులు చెన్నబసప్ప, టీడీపీ సీనియర్ నాయకులు ఉరుకుంద ఈరన్నస్వామి ఆలయ మాజీ ట్రస్టు బోర్డు చైర్మన్ బాపురం శివమోహన్‌రెడ్డి పాల్గొన్నారు. నూతన వధూవరులను ఆశీర్వదించారు. కలకాలం సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆశీర్వదించారు. వివాహ వేడుకల్లో పాల్గొనడం సంతోషంగా ఉందని చెప్పారు. ఈ వేడుకల్లో తెలుగు రైతు జిల్లా కార్యదర్శి అల్లూరి వెంకటపతిరాజు, టీడీపీ జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి కొట్రేష్‌గౌడ్, దమ్ములదిన్నె సర్పంచ్ రమేష్‌గౌడ్, టీడీపీ బీసీ నాయకులు కురువ సంఘం మండలాధ్యక్షులు కురువ వీరేష్, రాష్ట్ర బీసీ సాధికారిక సభ్యులు సిద్ధు, ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి రాజబాబులను పెళ్లి పెద్దలు శాలువాలు, పూలమాలలు వేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉరుకుంద నరసింహులు, ఓబుళాపురం నరసింహులు పాల్గొన్నారు.



# సంక్షేమ పథకాలు కొనసాగాలంటే ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయండి

**టిడిపి నాయకులు చెప్పే అసత్యపు మాటలు నమ్మకండి**
**వైసీపీ యువ నాయకుడు కే. రామ్మోహన్ రెడ్డి**



**వెల్దుర్తి రూరల్, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో సంక్షేమ పథకాలు కొనసాగాలంటే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఫ్యాన్ గుర్తుపై రెండు ఓట్లు వేసి గెలిపించాలని పత్తికొండ నియోజకవర్గ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి తనయుడు కంగాటి రామ్మోహన్ రెడ్డి అన్నారు. మండల పరిధిలోని చర్లకొత్తూరు రామల్లకోట గ్రామాలలో మండల వైకాపా కన్వీనర్ బొమ్మన రవీంద్రనాథ్ రెడ్డి సచివాలయాల గృహసారదుల కన్వీనర్ దేశాయ్ షమీర్ కుమార్ రెడ్డి, జెడ్పిటిసి సుంకన్నలతో కలసి ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాలలో వైసిపి యువ నాయకుడికి అవ్వ తాతలు అన్నలు ఘన స్వాగతం పలికి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మే 13వ తేదీన జరిగే సార్వత్రిక ఎన్నికల్లో పత్తికొండ నియోజకవర్గం ఎమ్మెల్యే గంగాది శ్రీదేవమ్మను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆయా గ్రామ ప్రజలను కోరారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుండి ప్రతి సంక్షేమ పథకం ప్రతి అక్క చెల్లెమ్మకు, అవ్వ తాతలకు, రైతన్నలకు అందించడం జరిగిందని పేర్కొన్నారు. త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో టిడిపి నాయకులు అసత్యపు మాటలు చెబుతూ గ్రామ గ్రామాన తిరుగుతు ప్రజలను మభ్య పెట్టేందుకు సూపర్ సిక్స్ పథకాలు అంతా ఒక బూటకమన్నారు. అమలుకు సాధ్యం కానీ హామీలను ఇస్తూ ప్రజలను మభ్యపెట్టడానికి వస్తున్నారని వారు చెప్పే కల్లబొల్లి మాటలను ఎవ్వరు నమ్మవద్దని ఆయన గ్రామ ప్రజలకు తెలియజేశారు. ఫ్యాన్ గుర్తుపై ఎమ్మెల్యేకు ఒకటు ఎంపికి ఒక ఓటు వేసి అత్యధిక మెజారిటీతో ఎమ్మెల్యే కంగ్రాటి శ్రీదేవమ్మను గెలిపించాలని ఆయన గ్రామ ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ వైసీపీ నాయకులు మాజీ ఎంపీటీసీ కృష్ణారెడ్డి, రాధాకృష్ణారెడ్డి, కో ఆప్షన్ నెంబర్ మాలిక్ భాష, సంజీవరెడ్డి, శేఖర్, మందుల షాపు శ్రీనివాసులు, లింగం రామయ్య శెట్టి, బత్తల రాముడు, మండల వైసీపీ నాయకులు శ్రీరామ్ రెడ్డి, కొత్తూరు వెంకటేశ్వర్ రెడ్డి, నర్సాపురం కృష్ణారెడ్డి, నర్సింగ్ కృష్ణారెడ్డి, పట్టణ కన్వీనర్ వెంకట్ నాయుడు, చక్రపాణి రెడ్డి, కృష్ణాపురం ఎల్ల స్వామి, గోవర్ధనగిరి రంగన్న, కమలాకర్, సిద్దయ్య, రహిమాన్ భాష, స్వాములు, వైకాపా నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందిస్తాం

- జగన్ పాలనలో అన్నివర్గాల ప్రజలందరూ విసిగిపోయారు
- చంద్రబాబు సుపరిపాలన కోసం రాష్ట్రం ఎదురుచూస్తుంది
- ఎన్నికల ప్రచారంలో టిడిపి అభ్యర్థి బీవీ



24వ వార్డులో ప్రజలతో మాట్లాడుతున్న టీడీపీ అభ్యర్థి బీవీ

**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్ :** టీడీపీ అధికారంలోకి రాగానే ప్రజలకు ఎటువంటి ఆంక్షలు లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలను అందిస్తామని ఎన్డీఏ కూటమి ఎమ్మిగనూరు టీడీపీ అభ్యర్థి డాక్టర్ బీవీ.జయనాగేశ్వరరెడ్డి తెలిపారు.ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన శుక్రవారం స్థానిక 24వ వార్డులో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి తిరిగి సూపర్ సిక్స్ పథకాల గురించి ప్రజలకు వివరించారు.ఆ వార్డులో నెలకొన్న పలు సమస్యలను అడిగితెలుసుకున్నారు.అనంతరంబీవీమాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం రెండూ కొనసాగిస్తారని పేర్కొన్నారు. వైసీపీ పాలనలో షరతుల పేరిట చాలామందికి పెన్షన్లను తొలగించారని మండిపడ్డారు. ఐదేళ్ల జగన్ పాలనలో అన్నివర్గాల ప్రజలందరూ పూర్తిగా విసిగి పోయారన్నారు. రాష్ట్ర ప్రజలు చంద్రన్న నాయకత్వం కోసం, ఆయన సుపరిపాలన కోసం ఎదురు చూస్తున్నారని తెలిపారు. వైసిపి హయాంలో ఎమ్మిగనూరు నియోజకవర్గంలో ఎలాంటి అభివృద్ధి జరగలేదన్నారు. టిడిపి అధికారంలోకి రాగానే బీసీ డిక్లరేషన్ అమలు చేసి తీరుతామని చెప్పారు. ఆర్టీసీ చార్జీలు, విద్యుత్ చార్జీలు, నిత్యావసర ధరలను విపరీతంగా పెంచేసి సామాన్యులపై ఆర్థిక భారాన్ని మోపిన దుర్మార్గమైన వైసీపీ పాలన రాష్ట్రంలో కొనసాగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. టిడిపి అధికారంలోకి వస్తే.. 50 ఏళ్లకే రూ.4 వేల పెన్షన్ తో పాటు సూపర్ సిక్స్ పథకాలు అన్నిటినీ అమలు చేసి తీరుతామని స్పష్టం చేశారు. హైదరాబాదు నుండి డబ్బు సంచులతో ఎమ్మిగనూరు ప్రజలను కొనాలని అవతలి వాళ్లు చూస్తున్నారని ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు బీవీ సూచించారు. నేను మీలో ఒకడిని.. బీవీ మోహన్ రెడ్డి బిడ్డగా తనను నిండు మనసుతో ఆశీర్వదించి మరోసారి అసెంబ్లీకు పంపితే.. ఎమ్మిగనూరు నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసే బాధ్యత తనదేనని భరోసానిచ్చారు. వైసీపీ వాళ్ల మాయమాటలను మరోసారి నమ్మి మోసపోవద్దని ఆయన ప్రజలను కోరారు. సైకిల్ గుర్తుకు ఓటు వేసి తనను భారీ మెజార్టీతో గెలిపించాలని బీవీ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. బీవీ చేస్తున్న ప్రచారానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థిస్తున్న బీవీ

# వైసీపీ నాయకులు టీడీపీలో చేరిక

**– మాండ్ర శివానందరెడ్డి జయసూర్య సమక్షంలో చౌడ్మూరులో దాదాపుగా వంద కుటుంబాలు వైసీపీని వీడి టీడీపీలో చేరిక**

**మిడ్తూరు, మేజర్‌న్యూస్ :** మిడ్తూరు మండల పరిధిలోని చౌడ్కూరు గ్రామంలో వైసీపీని వీడి టీడీపీలో నందికోట్కురు ఇంచార్జి మాండ్ర శివానందరెడ్డి తెలుగుదేశం పార్టి అభ్యర్థి గిత్తా జయసూర్య సమక్షంలో టీడీపీ మండల కన్వీనర్ కాతా రమేష్‌రెడ్డి ఆధ్వర్యంలో చౌడ్కూర్ గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు గోకారి, నరసింహాగౌడ్, షబాజ్ ఖాన్, చంద్రస్వామప్ప, ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టి కండువాను వేసి మాండ్ర శివానందరెడ్డి పార్టిలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసీపీ అరాచక పాలనను అంతమొందించాలని జగన్‌మోహన్‌రెడ్డిని అవలంబించిన వ్యతిరేక విధానాల పట్ల టీడీపీలో చేరినట్లు అంతేకాకుండా చంద్రబాబు సూపర్‌సిక్స్ పథకాలను ప్రజల నుండి మంచి స్పందన రావడం పట్ల రానున్న ఎన్నికల్లో తెదేపాను గెలిపించాలని నందికోట్కూరు తెలుగుదేశం పార్టి అభ్యర్థి గెలుపుకు కృషి చేస్తామని వారు హామీ ఇచ్చారు. అనంతరం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి తిరుగుతూ 18 ఏండ్లు నిండిన ప్రతి ఆడబిడ్డకు 1500ల రూపాయలు, కుటుంబంలోచదువుకుంటున్న ప్రతి విద్యార్థికి 15000ల రూపాయలు, నిరుద్యోగులకు నిరుద్యోగభృతి, మహిళలకు బస్సులలో ఉచిత ప్రయాణం అమలు చేస్తామని ఇంటింటికి 4000ల రూపాయల పింఛన్ అందజేస్తామని అక్కచెల్లెమ్మలకు, అవ్వతాతలకు ఇంటింటికి తిరుగుతూ తెలుగుదేశం పార్టికి ఓటు వేసి గెలిపించాలని మాండ్ర, గితా జయసూర్య కోరారు. ఈ కార్యక్రమంలో మాండ్ర సురేంద్రనాథరెడ్డి, కాతా రమేష్‌రెడ్డి, గుండం రమణారెడ్డి, కడుమూరు సుధాకర్‌రెడ్డి, వంగాళ శివరామిరెడ్డి, గుండం సర్వోత్తం రెడ్డి, సంపంగి రవీంద్రబాబు, సోఫి సాహెబ్, నాగలూటి రమణారెడ్డి, బన్నూరు రమణారెడ్డి మాజీ సర్పంచ్ నాగేంద్రుడు, యరబం ప్రమోద్‌రెడ్డి, గూడెం శివ, పిట్టల సుభాన్, ఐటీడీపీ కన్వీనర్ ఇంతియాజ్ బాషా తదితరులు పాల్గొన్నారు.



మాండ్ర, గిత్త సమక్షంలో వైసీపీని వీడి టీడీపీలో చేరిన వంద కుటుంబాలు

# పేదరిక నిర్మూలన టిడిపితోనే సాధ్యం-భూమ అఖిలప్రియ..



చింతలచెరువులో ప్రసంగిస్తున్న మాజీమంత్రి భూమా అఖిలప్రియ

**చాగలమర్రి,మేజర్ న్యూస్ :** పేదరిక నిర్మూలన,పల్లెల్లో అభివృద్ధి, పేదల ఇళ్లల్లో సంక్షేమ పథకాలు కొనసాగాలి అంటే టిడిపి ప్రభుత్వం అధికారంలోకి రావాలని ఆళ్లగడ్డ టిడిపిఅభ్యర్థిభూమా అఖిలప్రియ పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిధిలోని చింతలచెరువు, పెద్ద వంగలి,చిన్నవంగలి,బ్రాహ్మణపల్లె,నేలంపాడు,గొట్లూరు,మల్లెవేముల గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఎన్నికల ప్రచారానికి వెళ్లిన ఆమెకు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై పూలవర్షం కురిపిస్తూ ఘన స్వాగతం పలికారు..ఆయా గ్రామాలలో రోడ్ షో నిర్వహించి సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి అళ్ళగడ్డ ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న తనను నంద్యాల ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న బైరెడ్డి శబరిని సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి వేయించి గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చంద్రబాబు పాలనలో ప్రతి ఒక్కరికీ సులువుగాసంక్షేమ పథకాలు సక్రమంగా అందుతాయన్నారు. అర్హులైన వారందరికీ పెన్షన్లు పెంచి ఇస్తామన్నారు.వైసీపీ ప్రభుత్వం అన్ని వర్గాలకు అన్యాయం చేసిందన్నారు.రాష్ట్ర అభివృద్ధి టిడిపికే సాధ్యమన్నారు.కార్యక్రమంలో పరిశీలకులు కేవి సుబ్బారెడ్డి, రాష్ట్ర టిడిపి మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు అన్సర్ బాషా,టిఎన్టియుసి రాష్ట్ర కార్యదర్శి గుత్తి నర్సింహులు,జిల్లా బిసి సెల్ స్పోక్ పర్సన్ సల్లానాగరాజు,టిడిపి నాయకులు కొలిమి హుసేన్‌వలి,షరీఫ్,నర్సిరెడ్డి,జెట్టి నాగరాజు, నాదిండ్ల బాబయ్య, కృష్ణారెడ్డి, లక్ష్మీ రెడ్డి, రామకృష్ణారెడ్డి నారాయణరెడ్డి,ఓబయ్య,పాల షరీఫ్,నాగేంద్ర,సర్పంచ్ మాధవి, శగ్నారెడ్డి,నాగేశ్వర్రావు,లక్ష్మికాంతరెడ్డి,సంజీవరెడ్డి,గురుశేఖర్ రెడ్డి, నరసింహారెడ్డి,నర్సిరెడ్డి, బాబయ్య, వెంకటేశ్వర రెడ్డి,వెంకట్రామిరెడ్డి, జనార్ధనరెడ్డి,జమాల్‌రెడ్డి, ఈదుల ప్రతాప్‌రెడ్డి, గఫార్, అజీం,హనీఫ్, తదితరులు పాల్గొన్నారు. అనంతరం బ్రాహ్మణపల్లి గ్రామంలో వైసీపీకార్యకర్తలు ఆళ్లగడ్డ అసెంబ్లీ టిడిపిఅభ్యర్థి భూమా అఖిలప్రియ సమక్షంలో పార్టీలో చేరారు. యోనా, ప్రవీణ్,జయమ్మ, చెన్నయ్య, జీవమ్మ, జ్యోతి, మేరమ్మ, విజయ్ కుమార్, సురేష్ మరికొంతమంది పార్టీలో చేరారు అధైర్య వచ్చేది తెలుగుదేశం ప్రభుత్వమే అన్ని విధాల ఆదుకుంటామని ఆమె భరోసా ఇచ్చారు.

# రాష్ట్ర అభివృద్ధి కోసం టిడిపిని గెలిపించుకుందాం..మండ్ర శివానందరెడ్డి

మద్యపాన నిషేధం పేరుతో కల్తీ బ్రాండ్లు

**పాములపాడు, మేజర్ న్యూస్ :** రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే తెలుగు దేశంపార్టీని గెలిపించుకోవాలని నంద్యాల అసెంబ్లీ ఇన్చార్జ్ మాండ్ర శివానందరెడ్డి నందికొట్కూరు అసెంబ్లీ అభ్యర్థి జయ సూర్య లు అన్నారు శుక్రవారం మండల పరిధిలోని భానుముక్కల గ్రామంలో బండ్లమూరి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో శంఖారావం బాబు సూపర్ సిక్స్‌డోర్‌టుడోర్‌కార్యక్రమంనిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒక్క ఛాన్స్ అంటూ ప్రజలను వైయస్ జగన్మోహన్ రెడ్డి మభ్య పెట్టారని అన్నారు ప్రజలు ఒక్క ఛాన్స్ ఇచ్చిన పాపానికి అనేక రకాలుగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలన్నీ గారికి వదిలేస్తారని ఎద్దేవా చేశారు మద్యపాన నిషేధం చేస్తానని కల్తీ మద్యం అమ్మకాలు జరిపి ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుకుంటున్నారని అన్నారు ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తానని యువతకు మభ్య పెట్టాడని అన్నారు రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి కనీసం జీతాలు కూడా ఇవ్వలేని పరిస్థితిలో



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉందని అదేవిధంగా ఎన్నికల హామీలు 25 ఎంపీలను గెలిపిస్తే మోడీ తలను వంచి ప్రత్యేక హెూదా సాధిస్తానని చెప్పిన ఈ జగన్మోహన్ రెడ్డి పోయి ఆయన దగ్గర తలవంచుతున్నాడని చేశారు తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో మండ్ర సురేంద్రనాథ్ రెడ్డి కన్వీనర్ రవీంద్రారెడ్డి, హరినాథ్ రెడ్డి, గోవిందు, మధు కృష్ణ, కరీం భాషా గోవిందరాజులు, ఆఫీస్, పూసల కృష్ణ, రాములమ్మ మద్దిలేటి లింగస్వామి సుంకన్న తదితరులు పాల్గొన్నారు.

# మన్నెకుంట,ఎస్.ఎర్రగుడి గ్రామాలలో ఎంపిపి ప్రచారం





**క్రిష్ణగిరి,మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని మన్నెకుంట,ఎస్.ఎర్రగుడి గ్రామాలలో శుక్రవారం ఇంటింటి ప్రచారం క్రిష్ణగిరి ఎంపిపి కంగాటి వెంకట రామిరెడ్డి నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,పత్తికొండ నియోజకవర్గం వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా కంగాటి శ్రీదేవమ్మను,కర్నూలు పార్లమెంటు వైసీపీ ఎంపి అభ్యర్థిగా బి.వై రామయ్యను గెలిపించాల్సిందిగా ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో జడ్పిటీసీ సభ్యురాలు కె.యి సుభాషిణి,మండల కన్వీనర్ ఆర్.బి వెంకట రాముడు,సొసైటీ చైర్మెన్ బి.బ్రహ్మానందరెడ్డి,పత్తికొండ మార్కెట్‌యార్డు ఉపాధ్యాక్షులు మాధవరావు,మన్నెకుంట నాయకులు డి.సుదర్శనం, వై.రామలింగయ్య,జె.సి.బి రాముడు,కె.మల్లికార్జున,ఎస్.ఎర్రగుడి గ్రామ నాయకులు వై.శేఖర్‌రెడ్డి,ఉమర్‌బాషా సర్పంచ్ గిరిబాబు, చంద్రారెడ్డి,ఇంకా పలువురు పాల్గొన్నారు.

# అభివృద్ధికి అండగా నిలవండి..బుగ్గన అర్జున్‌రెడ్డి

**డోన్, మేజర్‌న్యూస్:** భవిష్యత్తులో డోన్ నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందాలంటే మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డిని మూడవసారి ఎమ్మెల్యేగా గెలిపించి, అభివృద్ధికి అండగా నిలవాలని మంత్రి బుగ్గన తనయుడు బుగ్గన అర్జున్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని కన్నపకుంట, కమలాపురం గ్రామాలలో స్థానిక వైకాపా నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బుగ్గన అర్జున్‌రెడ్డి గ్రామాలలోని ఇంటింటికి తిరుగుతూ తన తండ్రి చేపట్టిన అభివృద్ధి, వైకాపా ప్రభుత్వం నిర్వహించిన సంక్షేమాన్ని గురించి ప్రజలకు వివరించారు. అభివృద్ధి, సంక్షేమం ఇలాగే కొనసాగాలంటే త్వరలో జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో వైకాపా విజయం సాధించాలని ఆయన ప్రజలకు కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి రేగటి రాజశేఖర్‌రెడ్డి, మండల వైకాపా అధ్యక్షులు టి.రామచంద్రుడు, కన్నపకుంట గ్రామ సర్పంచ్ కళ్యాణి, వైకాపా నాయకులు బొబ్బల శివరామిరెడ్డి, బుగ్గన జయచంద్రారెడ్డి, సోమేష్‌యాదవ్, మండల వైకాపా యువజన నాయకులు దొరపల్లె చిరంజీవి, కొచ్చెర్వు మధుసూదన్‌రెడ్డి, వెంకటాపురం లక్ష్మిరెడ్డి, ఉడుములపాడు తోపిరెడ్డి కృష్ణారెడ్డి, వెంకటనాయునిపల్లె ఎ.రాజు, ఆయా గ్రామాల వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# వై. దేవేంద్ర గౌడ్ కన్నుమూత..



వై. దేవేంద్ర గౌడ్ ( ఫైల్ )

**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్ :** ఎమ్మిగనూరు పట్టణానికి చెందిన వీరశైవ లింగాయత్ సంఘటన వేదిక రాష్ట్ర అధ్యక్షులు వై. దేవేంద్ర గౌడ్ ( 77) అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందారు. ఆయన న్యాయవాది వృత్తిని చేపట్టారు .. మాజీ ఎమ్మెల్యే వీరభద్ర గౌడు కు స్వయానా సోదరుడు, తెలుగుదేశం ఆవిర్భావం నుండి 20 ఏళ్లుగా బి.వి మోహన రెడ్డి వెంట నడిచిన దేవేంద్ర గౌడ్, కాంగ్రెస్ లో ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి వెంట కూడా పయనించారు.. ఆ తర్వాత బిజెపి ఎమ్మిగనూరు కన్వీనర్ గా కూడా బాధ్యతలు చేపట్టారు.. ప్రస్తుతం ఆయన ఎమ్మిగనూరు రిక్రెషన్ క్లబ్ అధ్యక్షులుగా కొనసాగుతున్నారు. ఎంతో మంచి మనసున్న గౌడ్ మృతి పట్టణంతో పాటు ఎమ్మిగనూరు నందవరం మండలాల్లోని పలు గ్రామాల్లో ఆయన అనుచర వర్గం తీవ్ర దిగ్భ్రాంతికి గురైంది.. గౌడు మరణ వార్త తెలుసుకుని ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవరెడ్డి, వీరశైవ లింగాయత్ కార్పొరేషన్ చైర్మన్ వై రుద్ర గౌడ్, మాజీ ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర్ రెడ్డి, మాజీ ఎంపీ బుట్టా రేణుక, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు అనారోగ్యంతో మృతి చెందిన దేవేంద్ర గౌడ్ కు ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. శనివారం ఎమ్మిగనూరు పట్టణంలో అంత్యక్రియలు నిర్వహిస్తున్నారు కుటుంబ సభ్యులు తెలిపారు.

# ప్రత్యేక హోదా కోసం కాంగ్రెస్,సిపిఐని గెలిపించండి



**క్రిష్ణగిరి,మేజర్‌న్యూస్ :** రాష్ట్రానికి ప్రత్యేక హోదా కోసం ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించాల్సిందిగా పత్తికొండ నియోజకవర్గ సిపిఐ అభ్యర్థి పి.రామచంద్రయ్య కోరారు.మండల కేంద్రమైన క్రిష్ణగిరి గ్రామంలో పార్టీ ఎన్నికల కార్యాలయాన్ని జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య ప్రారంభించారు.ఈ సందర్భంగా పత్తికొండ ఎమ్మెల్యేఅభ్యర్తిగా పి.రామచంద్రయ్య మాట్లాడుతూ,వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు ఏర్పాటు చేసి నిరుద్యోగా యువతకు ఉద్యోగ ఉపాది కల్పించేందుకు కృషి చేస్తానన్నారు.అలాగే రాష్ట్రానికి ప్రత్యేక హోదా దక్కుతుందన్నారు.కర్నూలు కాంగ్రెస్ ఎంపి అభ్యర్థిగా పి.జి రాం పుల్లయ్య యాదవ్,పత్తికొండ ఎమ్మెలేగా తనను గెలిపించాల్సిందిగా ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో నబిరసూల్,శ్రీనివాసులు,కటారుకొండ సర్పంచ్ లెనిన్‌బాబు,బోయబొంతిరాళ్ల సర్పంచ్ రవిమోహన్,మండల సిపిఐ కార్యదర్శి ఖలీల్‌బాషా,ఇంకా పలువురు పాల్గొన్నారు.

# నాన్నను ఎమ్మెల్యేగా గెలిపించండి..

బుగ్గన అర్జున్‌రెడ్డి

**ప్యాపిలి, మేజర్‌న్యూస్:** ప్రస్తుతం జరిగిన అభివృద్ధికి మించి భవిష్యత్తులో మరింత మెరుగైన అభివృద్ధి డోన్ నియోజకవర్గంలో జరగాలంటే నా తండ్రి మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డిని మూడవసారి ఎమ్మెల్యేగా అధిక మెజార్టీతో గెలిపించాలని మంత్రి బుగ్గన తనయుడు నియోజకవర్గ వైకాపా యువనేత బుగ్గన అర్జున్‌రెడ్డి ప్రజలను విజ్ఞప్తి చేశారు. శుక్రవారం మండల పరిధిలోని కొమ్మెమర్రి, సిద్దనగట్టు, గుట్టలపల్లి గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలోని గడపగడపకు తిరుగుతూ అభివృద్ధి గురించి ప్రజలకు వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మునుపెన్నడూ లేని విధంగా డోన్ నియోజకవర్గం నేడు అభివృద్ధికే మారుపేరుగా నిలిచిందని, అలాంటి అభివృద్ధి భవిష్యత్తులో జరగాలంటే మంత్రి బుగ్గన మూడవసారి ఎమ్మెల్యేగా గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి బోరెడ్డి శ్రీరామ్‌రెడ్డి, వ్యవసాయ సలహ మండలి చైర్మన్ మెట్టు వెంకటేశ్వరరెడ్డి, జెసిఎస్ కన్వీనర్ బోరా మల్లికార్జునరెడ్డి, ప్యాపిలి ఉపసర్పంచ్ గడ్డం భువనేశ్వరరెడ్డి, సింగిల్ విండో అధ్యక్షులు బోరెడ్డి రాము, గండికోట చిన్నరామాంజి, న్యాయవాది ఎం.నాగభూషణంరెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, ఆయా గ్రామాల వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న బుగ్గన అర్జున్‌రెడ్డి

సూర్య



సాంబవరంలో సమస్యలను...

# టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే పరిష్కరిస్తాం

**– మాజీ మంత్రి ఫరూక్, ఫిరోజ్**

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** ఉమ్మడి అభ్యర్థులను గెలిపిస్తేనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని టీడీపీ నంద్యాల ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్ఎండి ఫరూక్, టీడీపీ రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్‌లు పేర్కొన్నారు. గోస్పాడు మండలం సాంబవరం గ్రామంలో శుక్రవారం గోస్పాడు మండల కన్వీనర్ తులసీశ్వర్ రెడ్డి అధ్యక్షతన టీడీపీ నాయకులు సాంబవరం మాజీ సర్పంచ్ జూపల్లి రామ్‌గోపాల్ రెడ్డి, జూపల్లి భూపాల్‌రెడ్డి, మద్దిలేటి రెడ్డి, ఆదినారాయణ, దూదేకుల రమణల ఆధ్వర్యంలో ప్రచారం వహించారు. ఇంటింటికి తిరిగి చంద్రబాబు నాయుడు విడుదల చేసిన మానిఫెస్టోలో ఉన్న సూపర్ సిక్స్ పథకాల గురించి వివరించారు. ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ ప్రజలు చూపించే ఆదరణ చూస్తుంటే భారీ మెజార్టీతో గెలువబోతున్నామన్నారు. గత 20 రోజుల నుంచి చూస్తుంటే ఎపుడెపుడు తెలుగుదేశంలో చేరుదామని వైసీపీ నాయకులు ఎదురు చూస్తున్నారన్నారు. వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థి శిల్పా రవికి అసలు ఎన్నికల ప్రచారం చేసుకోవడమే రాదని, ఏసి గదుల్లో కూర్చుంటారని, వారికి ప్రజల స్పందన ఎలా తెలుస్తుందని ప్రశ్నించారు. మొదట్లో తెలుగుదేశం 60 శాతం ఖాళీ అవుతుందన్నారు, తర్వాత 20 శాతం అన్నారన్నారు. ఇపుడు ఓటమి భయంతో మాట్లాడుతున్నారన్నారు. తెలుగుదేశం ప్రభంజనం చూసి ఏం మాట్లాడాలో తెలియక ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారన్నారు. ఇప్పటివరకు వైకాపా నాయకుల దౌర్జన్యాలకు భయపడి మౌనంగా ఉన్నవారు బయటకు వచ్చి తెలుగుదేశం పార్టీకి మద్దతు తెలుపుతున్నారన్నారు. సాంబవరం గ్రామంలో మంచినీటి సమస్య ఉందని వాటిని టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే పరిష్కరిస్తామన్నారు. అదే విధంగా రోడ్లు, కాలువలు వేసి గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వీర సింహారెడ్డి, కొట్టాల శివ నాగిరెడ్డి, మాబు సుభాని, మస్తాన్‌వలి, డీఆర్ ఉసేని, షరీఫ్, మహమ్మద్ రఫీ, పి.వెంకటేశ్వర్లు, పి.రాముడు, ఫరీద్, దస్తగిరి, జనసేన నాయకులు మహమ్మద్ రఫీ, మస్తాన్ వలి మరియు నూర్ బాష, దూదేకుల సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.



వృద్ధురాలితో ఆప్యాయంగా మాట్లాడుతున్న ఫరూక్



మాట్లాడుతున్న ఎన్ఎండి ఫరూక్

**10వ వార్డులో వైసీపీకి షాక్**
**– టీడీపీ విజయం ఖాయం – ఏవి సుబ్బారెడ్డి**

నంద్యాల పట్టణంలోని 10వ వార్డులో వైసీపీకి భారీ షాక్ తగిలింది. వార్డు ఇన్‌చార్జి గోవిందనాయుడు, ఫయాజ్, షాకీర్‌ల ఆధ్వర్యంలో వంద కుటుంబాలు వైసీపీని వీడి టీడీపీలో చేరాయి. ఎన్ఎండి ఫిరోజ్, ఏవి సుబ్బారెడ్డి సమక్షంలో పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఏవి సుబ్బారెడ్డి, ఫిరోజ్‌లు మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో టీడీపీ విజయం ఖాయమన్నారు. చంద్రబాబును ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అన్వర్, మహబూబ్‌బాష, ఖలీల్ బాష, మాబాష, హుసేన్, యూసుఫ్, ఆసిఫ్, అమీర్‌ల నేతృత్వంలో పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో ఖలీల్, ఆయుబ్ బాష, అమీర్, ఖాజా, రియాజ్, మియా, జబ్బార్, తదితరులు పాల్గొన్నారు.

భక్తి శ్రద్ధలతో సద్గురు సాయిబన్నదాదా

## ఉరుసు ఉత్సవాలు

**హాళగుంద,మేజర్‌న్యూస్ :** హాళగుందలో భగీరథి తీరంలో కొలువైన సద్గురు మేల్‌మరి సాయిబన్నదాద ఉరసు ఉత్సవాలు శుక్రవారం భక్తులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. తెల్లవారి జామున ఆశ్వమేధం ద్వారా గంధాన్ని ఊరేగింపుగా తీసుకొచ్చి దాద దర్గాలో భక్తులు ప్రత్యేకంగా పూజించారు. డప్పులు మేళాతాలతో భక్తులు దర్గాకు వచ్చి ప్రత్యేకంగా ఫాతేహల్ నిర్వహించి నైవేద్యాలను సమర్పించి మొక్కుబడులను తీర్చుకున్నారు. హాళగుందకు చెందిన భక్తులే కాకుండా కర్ణాటక ప్రాంతాల నుండి తరలి వచ్చిన భక్తులు కూడా దాదకు ప్రత్యేకంగా పూజలు చేశారు. భక్తులతో దాద దర్గా కిటకిటలాడింది. కార్యాక్రమంలో నాటక ప్రదర్శనలు, సాంస్కృక కార్యాక్రమాలు విశేషంగా జరిగాయి. ఉత్సవాలో పోలీసు బంధోబస్తును నిర్వహించారు.



కొలువైన సాయిబన్నదాద

ఒక్కసారి అవకాశం ఇవ్వండి...

## అభివృద్ధి చేసి చూపిస్తాం : టీడీపీ

**హాళగుంద, మేజర్‌న్యూస్ :** ఒక్కసారి అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తామని టీడీపీ కర్నూల్ ఎంపీ అభ్యర్థి బస్తిపాటి నాగరాజు, ఆలూరు స్థానం ఎమ్మేల్యే అభ్యర్థి వీరభద్రగౌడ ఓటర్లను కోరారు. శుక్రవారం హాళగుంద, ఎల్లార్తి, వందవాగలి గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. హాళగుందలో ఏర్పాటు చేసినా కార్యాక్రమంలో వారు మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి నారాచంద్రబాబు నాయుడుతోనే సాధ్యమన్నారు. సూపర్ సిక్స్ పథకాలను బాబు ప్రవేశ పెట్టారని అధికారంలోకి రాగానే తప్పక అమూలు చేస్తామన్నారు. గ్రామాలో సీసీ రోడ్లు, డ్రైనేజీలు, మంచినీరు, ప్రధాన రోడ్డు సమస్యలను పరిష్కరించి అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు. వారి ఆధ్వర్యంలో పలువురు వైసీపీని వీడి టీడీపీలోకి చేరారు. కార్యాక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు గోవిందగౌడ, పోంపాపతి, ఎల్లార్తి మల్లికార్జున, మిక్కిలినేని ప్రసాద్, మహమ్మద్ ఆదాం, దర్గన్న, వీరనగౌడ, పార్టీనాయకులు కార్యాకర్తలు పాల్గొన్నారు.



హాళగుందలో ప్రచారం చేస్తున్న టీడీపీ ఎంపీ,ఎమ్మేల్యే అభ్యర్థులు

## సున్నిపెంటలో సాయుధ పోలీసుల కవాతు



**శ్రీశైలం, మేజర్‌న్యూస్:** శ్రీశైల మండల కేంద్రమైన సున్నిపెంటలో సాయుధ పోలీసులు శుక్రవారం ఉదయం కవాతు నిర్వహించారు. సున్నిపెంట సీఐ రమేష్ కుమార్, ఎస్సై గంగయ్య యాదవ్ ఆధ్వర్యంలో బీఎస్ఎఫ్, స్పెషల్ పార్టీ, పోలీస్ సిబ్బందితో పురవీధుల్లో కవాతు చేపట్టారు. త్వరలో జరిగే ఎన్నికల్లో ప్రజలు నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని, శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు తప్పవని ప్రజల్లో అవగాహన కల్పించే విధంగా కవాతు చేపట్టారు.

## సున్నిపెంటను పూర్తిస్థాయి గ్రామపంచాయతీగా తీర్చిదిద్దుతా

**-జై భారత్ నేషనల్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సీకీందర్ భాష**

**-ముమ్మరంగా సాగుతున్న ఇంటింటి ఎన్నికల ప్రచారం**

**శ్రీశైలం, మేజర్‌న్యూస్:** జై భారత్ నేషనల్ పార్టీకి ఓటు వేసి తన నాయకత్వాన్ని బలపరిచి గెలిపిస్తే సున్నిపెంట గ్రామాన్ని పూర్తిస్థాయి గ్రామపంచాయతీగా తీర్చిదిద్దుతానని ఆ పార్టీ శ్రీశైల నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి సయ్యద్ మహమ్మద్ సీకీందర్ భాష అన్నారు. గత రెండు రోజులుగా ఆయన సున్నిపెంట గ్రామంలో ముమ్మరంగా ఎన్నికల ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు. స్టోర్ సెంటర్, సిలోమన్ సెంటర్, చేపల మార్కెట్ ఏరియాలో ఆయన విస్తృతంగా ఇంటింటికి తిరుగుతూ నియోజకవర్గ మేనిఫెస్టో కరపత్రాన్ని అందజేసి తనను గెలిపించాలని అభ్యర్థించారు. ఆయన మాట్లాడుతూ స్థానిక సమస్యల పరిష్కారం స్థానిక నాయకుల సాధ్యమని, ఎవరైతే నివాసం ఉంటున్నారో ఆ గృహాలపై పూర్తి యాజమాన్య హక్కులు కల్పిస్తానన్నారు. తమ పార్టీ అధ్యక్షులు వి.వి లక్ష్మీనారాయణ ఒక విజన్ వున్న నాయకుడని, రాష్ట్రవ్యాప్తంగా ఒక్కొక్క నియోజకవర్గానికి ఒక్కొక్క మ్యానిఫెస్టో రూపొందించారని, తద్వారా రాష్ట్రం మరింతగా అభివృద్ధి చెందే అవకాశం ఉందన్నారు. తాను గెలిచిన వెంటనే గ్రామంలో త్రాగునీటి సమస్యను పరిష్కరించి, ప్రభుత్వ వైద్యశాలను పూర్తిస్థాయిలో ఆధునికరించి పేదలకు వైద్య సదుపాయాలు కల్పిస్తామన్నారు. శ్రీశైల దేవస్థానంలో అనేక మార్పులు చేసి అభివృద్ధి చేస్తానని, లింగాలగట్టు మత్స్యకార గ్రామ సమస్యలను పరిష్కరిస్తామన్నారు. ఆయన వెంట ఆ పార్టీ నాయకులు డాక్టర్ రామయ్య, బాలాజీ సింగ్, కార్యకర్తలు పాల్గొన్నారు.



ఎల్లార్తి శేక్షావలి తాత దర్గా

ఎల్లార్తి దర్గా హుండీ లెక్కింపు

# రూ.9.31లక్షల ఆదాయం

★ హుండీ ఆదాయం వచ్చింది ఎంత.. లెక్క చూపింది కొంత

★ హుండీ లెక్కింపుపై భక్తులు అనుమానాలు

**హాళగుంద, మేజర్‌న్యూస్ :** హాళగుంద మండలం హజరత్ శేక్షావలి, హజరత్ షాషావలితాతల దర్గాలో హుండీని లెక్కించగా రూ.9.31లక్షల ఆదాయం వచ్చిందని దర్గాఈఒ అబ్దుల్ రెహమాన్ శుక్రవారం తెలిపారు. వక్ఫ్‌బోర్డు శాఖా ఆధ్వర్యంలో మూడు నెలలకు సంభందించిన రెండు దర్గా హుండీని లెక్కించినట్లు చెప్పారు. వచ్చిన ఆదాయాన్ని దర్గా అభివృద్ధి ఉపయోగిస్తామన్నారు. కార్యాక్రమానికి వక్ఫ్‌బోర్డు ఎగ్జిక్యూటివ్ అధికారి అబ్దుల్ ఖుద్దూస్, సూపర్‌డెంట్ హైదర్, ఇన్స్‌ఫెక్టర్ సుహేల్, సిబ్బంది పాల్గోన్నారు. ఇదిలా ఉండగా హుండీ లెక్కింపు కార్యాక్రమం ఒక గదిలో నిర్వహించడంతో భక్తులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. గదిలో సీసీ కెమారాలు లేవుని నియమ నిబంధనాలకు విరుద్ధంగా అధికారులు హుండీని లెక్కించారని భక్తుల ద్వారా విమర్శలు వినబడుతున్నారు. భద్రత లేని గదిలో ఎందుకు హుండీని లెక్కించించారని.. మీడియాకు సమాచారం లేదు.. రెవిన్యూ అధికారులు ఉండాలి.. కేవలం రూ.9.31లక్షల డబ్బులను గురవారం రాత్రి 11.30 గంటలకు వరకు లెక్కించడంపై సర్వత్ర అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.. ఆదాయం ఎక్కువగా వచ్చి ఉండోచ్చని అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఆలాగే రాత్రి భద్రత కూడా లేకుండా లెక్కించినట్లు సమాచారం. హుండీ లెక్కింపుపై జిల్లా కలెక్టర్, వక్ఫ్‌బోర్డు ఉన్నతాధికారులు పూర్తిస్థాయిగా విచారణ చెయాలని భక్తులు కోరుతున్నారు.



సీసీ కెమారాలు ,భద్రత లేని గది ఇదే



సర్టిఫికెట్లు అందజేస్తున్న దృశ్యం

## క్రీడా నైపుణ్యాలతో ప్రతిభను చాటవచ్చు

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్:** విద్యార్థులు తమలో దాగి ఉన్న క్రీడా ప్రతిభా పట్టవాలను చూపినప్పుడే ఉత్తమ క్రీడాకారులుగా రాణించవచ్చని కర్నూలు సర్వజన వైద్యశాల డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ ప్రభాకర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం నగరంలోని ఔట్‌డోర్ స్టేడియంలో ఉన్న స్కేటింగ్ రింక్‌లో జిల్లా రోలర్ స్కేటింగ్ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రాష్ట్ర పోటీల్లో ప్రతభ కనబరచిన స్కేటింగ్ క్రీడాకారులకు సర్టిఫికెట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఉస్మానియా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్‌సమీఉద్దీన్ ముజమ్మిల్, జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి భూపతిరావు, జిల్లాస్కేటింగ్ సంఘం అధ్యక్షుడు ఎస్.సుధాకర్‌గౌడ్, జిల్లా సంఘం ఉపాధ్యక్షుడు సునిల్‌కుమార్‌తో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లలను స్కేటింగ్ శిక్షణ వైపు పంపడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో స్కేటింగ్‌సంఘం సహాయ కార్యదర్శి పుణితచౌదరి, చావ అనూష, కోశాధికారి అబూబాకర్, స్కేటింగ్ సంఘం ప్రతినిధి అవినాష్‌శెట్టి, చరణ్, ఇర్ఫాన్ పాల్గొన్నారు.

## 1,361మంది వాలంటీర్లు రాజీనామా

**కర్నూలు ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** కర్నూలు జిల్లాల ఈ నెల 24తేదీ వరకు 1,251మంది గ్రామ సచివాలయ వాలంటీర్లు తమ వ్యక్తిగత కారణాల వల్ల రాజీనామా చేశారని జడ్పీ సీఈవో నాసరరెడ్డి శుక్రవారం తెలిపారు. 26న 110మంది గ్రామ సచివాలయ వాలంటీర్లు తమ వ్యక్తిగత కారణాల వల్ల రాజీనామా చేశారన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు 1,361మంది వాలంటీర్లు సంబంధిత మండల పరిషత్ అభివృద్ధి అధికారులు రాజీనామాలను ఆమోదించినట్లు తెలిపారు. కౌతాళం-1, క్రిష్ణగిరి-13, మద్దికెర-1, కోసిగి-45, గూడూరు(నగరపంచాయతీ)-21, కల్లూరు-3, ఓర్వకల్లు-1, పత్తికొండ-8, గూడూరు-6, గోనెగండ్ల-2, ఆదోని-9మంది ఉన్నారు.

## ఘనంగా వార్షికోత్సవం, చండీయాగం



మహోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

**కల్లూరు, మేజర్‌న్యూస్:** కల్లూరు అర్బన్‌లోని వీకర్‌సెక్షన్ కాలనీలో ఉన్న శ్రీశ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయం పునఃనిర్మాణానికి భూమిపూజ శంకుస్థాపన కార్యక్రమం, ఆలయం 44వ వార్షికోత్సవం, చండీయాగం శుక్రవారం ఘనంగా నిర్వభహించారు. ఆలయ కమిటీ సభ్యులు చిన్న చంద్ర, రాజులు మాట్లాడుతూ 40ఏళ్లుగా కోరిన కోరికలు తీరుస్తూ భక్తుల పాలిట కొంగు బంగారంగా నిలుస్తూ సంరక్షిస్తూ శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి అనుగ్రహిస్తుందన్నారు. ఆలయ నిర్మాణంలో భక్తులు సహాయ, సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పరిషత్ రాష్ట్ర నాయకులు నందిరెడ్డి సాయిరెడ్డి, డిప్యూటీ మేయర్ సిద్ధారెడ్డి రేణుక, వైసీపీ నాయకులు హనుమంతరెడ్డి పాల్గొన్నారు.

### ఆర్టీసీ బస్సు ఢీకొట్టడంతో
## ఇద్దరికి గాయాలు

**హొళగుంద, మేజర్‌న్యూస్ :** హొళగుంద,సుళవాయి మార్గంలో శుక్రవారం ఆర్టీసి బస్సు మోటర్ బైక్‌ను డీ కోట్టడంతో ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు గాయపడ్డారని ఎస్ఐ పెద్దయ్యనాయుడు తెలిపారు.ఆదోని పట్టణానికి చెందిన జగన్నాథ,కుడితిని గ్రామానికి చెందిన హేమంత్‌కుమార్ పెద్దహ్యట గ్రామంలో బంధువుల పెళ్లికి వచ్చి స్వంత పని నిమిత్తం హొళగుందకు మోటార్ బైక్ మీద వచ్చి తిరిగి పెద్దహ్యాటకు వెళ్తుండా అటు నుండి అతి వేగంతో జాగ్రత్తగా వస్తున్న ఆర్టీసి బస్సు మోటార్ బైక్‌కు డీ కొటిందన్నారు.ప్రమాదంలో హేమంత్‌కు తలపై బలంగా,జగన్నాథకు స్వలంగా గాయాలు పాలు కావడంతో కర్ణాటక బళ్ళారి ఓపిటి ఆస్పత్రికి చికిత్స కోసం తరలించామన్నారు.ఈ మేరకు ఆర్టీసిడ్రైవర్‌పై కేసును నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నాట్లు ఎస్ఐ తెలిపారు.

## పేకాటరాయుళ్ళు అరెస్టు

**హొళగుంద, మేజర్‌న్యూస్ :** హొళగుందలో ఉరవకొండ స్వామి మఠంలో పేకాట ఆడుతున్న 14 మంది పేకాట రాయళ్ళను అరెస్టు చేసినట్లు ఎస్ఐ పెద్దయ్యనాయుడు శుక్రవారం తెలిపారు.అందర్‌బార్ పేకాట ఆడుతున్న వారిని పట్టుకుని వారి వద్ద రూ.52,520 నగదును స్వాధీనం చేసుకుని వారిపై కేసును నమోదు చేసామన్నారు.

## ఆలూరు అసెంబ్లీలో రెండు నామినేషన్లు తిరస్కరణ...




**ఆలూరు, మేజర్ న్యూస్:** ఆలూరు నియోజకవర్గం లో అసెంబ్లీ స్థానానికి జరగనున్న ఎన్నికల్లో 15 మంది అభ్యర్థులు 25 నామినేషన్ లను దాఖలు చేయగా అందులో ఇద్దరి నామినేషన్ లను ఎన్నికల అధికారి రాము నాయక్ తిరస్కరించారు. 1,గిరి మల్లేష్ గౌడ్,2. బుసినే రామాంజినమ్మ ల నామినేషన్ లు తిరస్కరణకు గురి అయ్యాయి. మిగతా 13మంది నామినేషన్ లను ఆమోదం చేశారు. ఈ సందర్భంగా అయా పార్టీల నాయకుల సమక్షంలో స్కూట్నీ నిర్వహించారు. 1ఏ మంది అభ్యర్థులు బరిలో నిలిచారని వారికి రెండు రోజుల సమయంలో విత్ డ్రాలకు అవకాశం ఉందని తదుపరి మిగిలిన అభ్యర్థులను ప్రకటిస్తామని తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ,వైసీపీ ఇతర పార్టీల నాయకులు తహశీల్దార్ చంద్ర శేఖర్,డిటి.రజనీకాంత్ రెడ్డి,గుండాల్ నాయక్,బసవన్న గౌడ్ లు పాల్గొన్నారు.

## సీఎం జగన్ అరాచక పాలన అంతం

### - కర్నూలు జిల్లా టీడీపీ అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి



మాట్లాడుతున్న పాలకుర్తి తిక్కారెడ్డి

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:** ఈ ఎన్నికల్లో సీఎం జగన్ అరాచక పాలనకు అంతం తప్పదని కర్నూలు జిల్లా టీడీపీ అధ్యక్షుడు పాలకుర్తి తిక్కారెడ్డి అన్నారు. శుక్రవారం నగరంలోని జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జనసేన పార్టీ అధ్యక్షుడు సురేష్, రాష్ట్ర టీడీపీ ప్రధాన కార్యదర్శి సోమిశెట్టి వెంకటేశ్వర్లు, కర్నూలు పార్లమెంటు సభ్యుడు సంజీవకుమార్, పార్లమెంటు ప్రధాన కార్యదర్శి ఆకెపోగు ప్రభాకర్‌లతో కలిసి విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఎన్నికలకు ముందు జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీలను విస్మరించి ప్రజలను మభ్యపెట్టి అన్ని రంగాలను నిర్వీర్యం చేసి మూడు రాజధానుంటూ ఉత్తమ కుమారునిలా ప్రగల్భాలు పలికి కొత్త నాటకానికి తెర లేపారన్నారు. రాష్ట్ర ప్రజలు రాజధాని పేరు చెప్పుకోకుండా రాజధాని లేకుండా చేసిన ఘనుడు జగన్ అన్నారు. 2019 ఎన్నికల్లో చేసిన పొరపాటును సరిదిద్దుకునే అవకాశం మే 13న రానుందని, జగన్‌ను ఇంటికి పంపేందుకు ఎదురుచూస్తున్న ప్రజుల ఓటు అనే ఆయుధంతో జగన్‌కు బుద్ధి చప్పి రాష్ట్రంలో తెలుగుదేశం, జనసేన, బీజేపీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు చిన్నమారెన్న, షేక్షావలి, జేమ్స్, ముంతాజ్, సత్రం రామక్రిష్ణుడు, హనుమంతరావుచౌదరి, నవీన్ పాల్గొన్నారు.

## పాలిసెట్ పరీక్షకు ఏర్పాట్లు పూర్తి

**బేతంచెర్ల మేజర్ న్యూస్ :** నేడు జరగనున్న పాలిసెట్ పరీక్షకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు పరీక్ష నిర్వహణ సమన్వయకర్త ఎం.పి రాజేష్ శుక్రవారం తెలిపారు. పట్టణంలో ఐదు పరీక్ష కేంద్రాలలో పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు ఉదయం పది గంటలకు హాజరై తమకు సంబంధించిన పూర్తి సమాచారాన్ని ఓ ఎం ఆర్ షీట్ నందు పూర్తి చేసి ఇవ్వాలని కోరారు. ఉదయం 11.00 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంట వరకు ఉంటుందని , ఒక్క నిమిషం ఆలస్యమైనా పరీక్ష కేంద్రంలోని అనుమతి ఉండదని తెలిపారు. ప్రభుత్వ పాలిటెక్నిక్, ఐటీఐ, సెంటెన్స్ స్కూల్,శ్రీ సుధ హై స్కూల్, రీడ్ జూనియర్ కళాశాల సెంటర్లలో పరీక్షలు జరుగునని తెలిపారు. మొత్తం 1140 మంది విద్యార్థులు హాజరవుతున్నట్లు వారు తెలిపారు.పరీక్ష కేంద్రాలను విజయవాడ డిప్యూటీ డైరెక్టర్ బి. నాగేశ్వరరావు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేసినట్లు తెలిపారు.

## కలసి పని చేద్దామని పిలుపు

### - బీజేపీ కార్యాలయంలో టీడీపీ నేతలు
### - టీడీపీ, బీజేపీ సమన్వయ సమావేశం



**నంద్యాల నూనెపల్లె, మేజర్‌న్యూస్ :** రానున్న ఎన్నికల్లో పొత్తు పార్టీలు కలసి పని చేద్దామని టీడీపీ నేతలు మాజీ మంత్రి ఏరాసు ప్రతాప్‌రెడ్డి, టీడీపీ రాష్ట్ర కార్యదర్శులు వెదుర్ల రామచంద్రరావు, తులసిరెడ్డిలు అన్నారు. నంద్యాల పార్లమెంట్ బీజేపీ కార్యాలయంలో బీజేపీ నేతలతో శుక్రవారం సాయంత్రం సమన్వయ సమావేశం జరిగింది. సమావేశానికి సుధాకర్, కశెట్టి చంద్రతోపాటు స్వాతిరెడ్డి, రామకృష్ణారెడ్డి తదితర బీజేపీ నేతలు హాజరయ్యారు. ముందుగా వెదుర్ల రామచంద్రరావు మాట్లాడుతూ చంద్రబాబును ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. తులసిరెడ్డి మాట్లాడుతూ విభేదాలను ప్రక్కన పెట్టి టీడీపీ అభ్యర్థుల విజయం కోసం కృషి చేద్దామన్నారు. ఏరాసు ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ చిన్న చిన్న సమస్యలను కూర్చొని మాట్లాడుకుందామన్నారు. అభిరుచి మధు మాట్లాడుతూ పొత్తు ధర్మాన్ని పాటించాలన్నారు. ప్రతి ఎన్నికల్లో ప్రతి ఓటు కీలకమన్నారు. ఏ ఒక్కరిని నిర్లక్ష్యం చేసినా భారీ మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు. చివరి సమాచారం అందే సరికి సమన్వయ సమావేశం కొనసాగుతుంది.

సూర్య



జగనన్న పాలన

# బంగారు బాతు గుడ్డు లాంటిది..!



★ పేదలను ఆర్థికవంతులు చేయాలనే ప్రజా సంక్షేమం అందించారు

★ నెల నెల పేదలకు ఆర్థిక చేయూత అందించారు

★ మే 13న ఈవిఎంలలో ఫ్యాన్‌ను గిరగిర తిప్పెయ్యండి

★ బుట్టా, ఎర్రకోట, బిఆర్‌ల పిలుపు



**ఎమ్మిగనూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్ :**రాష్ట్రంలో 58 నెలలు జగనన్న అందించిన పాలన బంగారు బాతుగుడ్డు లాంటిదని.. పేదలను ఆర్ధికంగా ఆదుకునే సంక్షేమ పలాలలతో నెలనెల ఏదో ఒక సంక్షేమ పథకం పేదల ఖాతాల్లో వేసి బంగారు బాతుగుడ్డు అందిచారు.. ఆలాంటి బాతును కాదనుకోని గద్దెనె క్కాక దోచుకునే చంద్రబాబు లాంటి గుంటనక్కల పాలన మనకొద్దు అంటూ ఎమ్మిగనూరు వైకాపా అభ్యర్ధి బుట్టా రేణుక, సీనియర్ నాయకులు ఎర్రకోట జగన్మోహన్‌రెడ్డి, బిఆర్ బసిరెడ్డి లు ప్రజలకు పిలుపునిచ్చారు. శుక్రవారం నందవరం మండలం ఇబ్రహింపురం, ఐ.కొట్టాల, నదికైరవాడి, కొత్తకైరవాడి, గ్రామాల్లో ఎన్నికల ప్రచారం సంద ర్భంగా రోడ్డుషోలు చేపట్టారు. ఈసంందర్భంగా ఆయా గ్రామాల్లో ప్రజలు , కార్యకర్తలు, నాయకులు బ్రహ్మరథం పట్టారు.ప్రచారంలో బాగంగా వారు మాట్లాడుతూ ఈ నెల 13వ తేదిన ప్రతి బూత్‌లో ఈవిఎంలు ఫ్యాన్ బటన్‌లను మీరు నొక్కతుంటే జూన్ 4 వ తేదిన లెక్కింపులో బుట్టా గెలుపుతో ప్యాన్ గిరగిర తిరగాలన్నారు.. ఇక్కడి ప్రాంతం అభివృద్ధి జరగాలంటే ఎర్రకోట చెన్నకేశవరెడ్డి ఆశీర్వచనాలతో మన బుట్టా రేణుకను వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి కానుకగా అందించడం మనముందున్న కర్తవ్యం అన్నారు. చంద్రబాబు 14 ఏళ్లు ముఖ్యమంత్రిగా ఉన్నా పేదల గురించి పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. తన ఆస్తులు పెంచుకునేందుకు గుంట నక్కలా పాలన చేపట్టి స్కాంల వీరుడనే బిరుదు సాదించుకున్నారని విమర్శించారు. జగనన్న పాలన రెండేళ్లు కరోనా మహమ్మారితో పోరాడారని నాడు పాలనా పరంగా ఎన్ని ఇబ్బందులు ఉన్నా ప్రజలకు ఇచ్చిన మాటకు నిలబడి ప్రతి ఇంటికి సంక్షేమ ఫలాలా అందించారు, కేవలం మూడేళ్లు మాత్రమే కుదుటపడేలా ఆర్థిక సంస్కరణలతో పాలన అందిస్తూ ముందుకు పోయ్యారని ఇది ప్రజలు గుర్తించాలన్నారు. రాష్ట్రం అభివృద్ధి, సంక్షేమం దిశగా మరో ఐదేళ్లు ముందుకు పోవాలంటే ఫ్యాన్ ప్రభంజనం ప్రతి గడపన కనిపించాలని పిలుపునిచ్చారు. గత ఎన్నికల్లో ఎవరికి ఓటు వే శారని జగనన్న చూడకుండా సచివాలయ, వాలెంటీర్ వ్యవస్థతో కుటుంబాలను ఆదుకున్నా ఘనత ఉందన్నారు. పార్టీలకు అతీతంగా ప్రజలకు సంక్షేమ పథకాల్లో బాగస్వాములను చెయ్యడం జరిగిందన్నారు. టిడిపి వారి మాదిరి జన్మభూమి కమిటీలతో దోచుకొని దాచు కోలేదని ఆరోపించారు. జగనన్న సంక్షేమం అందిస్తే రాష్ట్రం ఆర్థికంగా చితిపోతుంది అన్న వారు మేము సంక్షేమం అందిస్తాం అని ఈ ఎన్నికల్లో ఊకదంపుడు ఉపన్యాసాలు ఇస్తున్నారు.. అమలు కానీ మామీలతో ముందు కు వస్తున్నారు అలాంటి వారిని నమ్మకండి అన్నారు. వారు ఇచ్చె ది సూపర్ సిక్స్ పథకాలు కాదు మరో మారు ఎన్నికలు సమీపిస్తున్న వేళ అంటే 2029 ఎన్నికల ఆరు నెలలకు ముందు అందించే పథకాలు అని దాని అర్తం కావున ప్రజలు అర్థం చేసుకోవాలన్నారు. అందుకే వారు సూపర్ సిక్స్ అని పేరుపెట్టుకుని ముందుకు వస్తున్నారని అని ఎద్దేవ చేశారు. కావున మన ముందున్న ఎన్నికల్లో జగనన్న సిఎం కావాలన్నదే సంకల్పంగా ఓటు వెయ్యాలన్నారు. ఈ కార్యక్రమంలో కనకవీడు లక్ష్మికాంతరెడ్డి, ముగతి విరుపాక్షిరెడ్డి, నదికైరవాడి ఈశ్వరమ్మ, డీలర్ రాముడు, చాంద్‌బాషా, కృష్ణమూర్తి, వెంకటేశ్వరరెడ్డి, ప్రకాష్‌రెడ్డి, సర్పంచులు, ఎంపిటీసిలు, పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలే వైసీపీని గెలిపిస్తాయి



మాట్లాడుతున్న రామానాయుడు

**తుగ్గలి, మేజర్‌న్యూస్:** వైసీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజలకు సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిని రెండోసారి సీఎం చేసేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని వైసీపీ నాయకుడు గుడుంబాటి ముక్కెళ్ళ రామానాయుడు అన్నారు. శుక్రవారం ఆయన విలేఖరులతో మాట్లాడారు. పత్తికొండ నియోజకవర్గంలో చయేసి అభివృద్ధిని చూసి ఎమ్మెలేయ శ్రీదేవమ్మను రెండోసారి ఎమ్మెల్యేగా మే 13వతేదీ ఓటు వేసేందుకు పత్తికొండ నియోజకవర్గ ప్రజలు సిద్దంగా ఉన్నారన్నారు. గ్రామాల్లో సీసీరోడ్లు, గ్రామ సచివాలయాలు, హెల్త్ క్లీనిక్‌లు, ఇలా ఎన్నో సంక్షేమ పథకాలతో ముక్కెళ్ల గ్రామ పంచాయతీ ఎమ్మెల్యే సహకారంతో అభివృద్ధిచేయడం జరిగిందన్నారు. ఇంకా అభివృద్ధి చెందాలంటే ఎమ్మెల్యే శ్రీదేవమ్మకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు.



విలేఖరుల సమావేశం నిర్వహిస్తున్న దృశ్యం

వైసీపీ అభ్యర్థి ఇంతియాజ్‌కు

# బ్రాహ్మణ కార్పొరేషన్ నాయకుల మద్దతు

**కర్నూలు రూరల్, మేజర్‌న్యూస్:** కర్నూలు నియోజకవర్గ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎఎండి.ఇంతియాజ్‌కు, వైసీపీకి తమ సంపూర్ణ మద్ధతు తెలుపుతున్నామని దేవాదాయ, ధర్మాదాయక శాఖ ప్రభుత్వ సలహాదారుడు జ్వాలాపురం శ్రీకాంత్, బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ కామేశ్వరరావు, కార్పొరేషన్ మంగళంపల్లి అంజిబాబు తెలిపారు. శుక్రవారం ఎమ్మెల్యే అభ్యర్థి ఇంతియాజ్ కార్యాలయంలో విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అగ్రకులాల్లో ఉన్న పేదలను వైసీపీ ప్రభుత్వం గుర్తించిందని, ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి బ్రాహ్మణ కార్పొరషన్ ఏర్పాటు చేసి పేద బ్రాహ్మణుల అభివృద్ధికి సహకరించిందన్నారు. టీడీపీ ప్రభుత్వంలో చంద్రబాబు ఒక్క డైరెక్టర్ పదవి కూడా ఇవ్వలేదన్నారు. అన్ని కులాలకు కార్పొరేషన్‌లు ఏర్పాటు చేసిన ఘనత వై.ఎస్.జగన్‌కే దక్కుతుందన్నారు. జిల్లాలో వైసీపీ అభ్యర్థుల విజయానికి కృషి చేయాలన్నారు. ఎఎండి.ఇంతియాజ్ మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో పేద బ్రాహ్మణులకు ఎంతో మేలు జరిగిందన్నారు. బ్రాహ్మణ కార్పొరేషన్ ఏర్పాటు చేసి డైరెక్టర్ పదవులు ఇచ్చి గౌరవించారన్నారు. వారి సంపూర్ణ మద్ధతు లభించడం మంచి శుభపరిణామన్నారు. అన్ని వర్గాల ప్రజల మద్ధతుతో మా నాయకుడు జగన్‌మోహన్‌రెడ్డి వై నాట్ 175సాధించి తీరుతామన్నారు. కర్నూలు జిల్లాలో రూ.2.75కోట్ల నిధులు దేవాలయాల అభివృద్ధికి మంజూరు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుగు నాగులవరం రాజశేఖర్‌రావు, అర్చక సంఘం జిల్లా అధ్యక్షుడు సాయి, 51వవార్డు వైసీపీ ఇన్‌చార్జి కృష్ణకాంత్‌శర్మ, మేఘనసుబ్రహ్మణ్యప్రసాద్, రంగనాథ్‌శర్మ, బ్రాహ్మణపెద్దలు పాల్గొన్నారు.



మద్దతు తెలుపుతున్న బ్రాహ్మణ కార్పొరేషన్ నాయకులు

రాష్టంలో స్వర్ణయుగం రావాలంటే

# వైసీపీ అధికారంలోకి రావాలి : విరుపాక్షి

జగనన్న ముఖ్యమంత్రి అయితేనే పేద ప్రజలకు సంక్షేమ పథకాలు



ఆలూరు లో ప్రచారంలో విరుపాక్షి,శశికళలు



చింతకుంట లో ప్రచారం నిర్వహిస్తున్న వైకుంతం మల్లికార్జున

**ఆలూరు, హోలహర్వి, మేజర్‌న్యూస్ :** రాష్టంలో స్వర్ణయుగం రావాలంటే జగనన్న మళ్లీ ముఖ్యమంత్రి కావాలని ఆలూరు ఎమ్మెల్యే అభ్యర్థి విరుపాక్షి, వైకుంతం మల్లికార్జున, శశికళలు అన్నారు. శుక్రవారం ఆలూరు,హోలహర్వి మండలాలలో వారు వేర్వేరుగా ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆలూరు లో వైసీపీ అభ్యర్థి విరుపాక్షి, కురువ సంఘం నాయకురాలు శశికళ లు ఆలూరులో కొట్టాల గేరి, తేరుబజారు కాలనీలలో ఇంటింట ప్రచారం నిర్వహించారు.జగనన్న చేపట్టిన సంక్షేమ పథకాలు పేద ప్రజలకు అందాలంటే వైసీపీ అధికారంలోకి రావాలని నవరత్నాలతో పేద ప్రజలకు నేరుగా వారి ఖాతాల్లో నగదు జమ చేశారని అన్నారు.అలాగే హోలహర్వి మండలంలో వైకుంతం మల్లికార్జున, మాజీ జడ్పిటిసి రేగుల రమణ లు చింతకుంట,శిరిగాపురం,ఎం.కె. పల్లి గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు.వైఎస్ జగన్ ఇచ్చిన మాట తప్పరని మీకు మంచి జరిగి ఉంటేనే ఓటు వేయమని అడిగే దమ్మున్న నాయకుడు జగనన్న అని అన్నారు.అలాగే ఆరోగ్యశ్రీ25 లక్షలకు పెంచారని రైతులకు రైతు భరోసా కేంద్రాల ద్వారా ఎరువులు, వారికి పంటలకు ముందస్తుగా ఖర్చులు అంద చేశారని అన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి భాస్కర్ నాయుడు, ఏరూరు మోహన్, రేగుల రవీంద్ర, జనార్దన్ నాయుడు, నారాయణ, రవితేజ, బాబు, ఈరన్న పాల్గొన్నారు.





అత్త గెలుపు కోసం..

# అత్తమ్మ గెలుపుకు సహకరించండి

★ జగనన్న సిఎం కావాలి.. సంక్షేమంతో పేదలు బాగుండాలి

★ బుట్టా సాహితీ వెంకటాపురం కాలనీలో ముమ్మర ప్రచారం

**ఎమ్మిగనూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్ :** ఎమ్మిగనూరు అభివృద్ధికై పాటుపడేందుకు వచ్చిన మా అత్తమ్మ బుట్టారేణుక గెలుపుకు సహకరించాలని ..ఇక్కడ బుట్టా రేణుక గెలిస్తే.. అక్కడ ముఖ్యమంత్రిగా జగనన్న ఉంటారని ఇందుకు ప్రతి ఒక్కరూ ఫ్యాన్ గుర్తుకు ఓటు వెయ్యాలని బుట్టా కోడలు సాహితీ వెంకటాపురం కాలనీలో శుక్రవారం ముమ్మర ప్రచారం చేపట్టారు. వార్డు కౌన్సిలర బజారి ఆద్వర్యంలో జరిగిన ఎన్నికల ప్రచారంలో ఆమె కాలనీ వాసులు తెలిపిన కష్టాలు తెలుసుకున్నారు. శివారు కాలనీల అభివృద్ధి లక్ష్యంగా అత్తమ అడుగులు వేస్తుందని ఇక్కడి ప్రజలు ఆశీర్వాదం ముందున్న ఎన్నికల్లో చూయించి జగనన్నకు అత్తమ్మ గెలుపును కానుకగా అందించాలన్నారు. ఎంపి అభ్యర్థిగా బివై రామయ్య, ఎమ్మెల్యే అభ్యర్థిగా అత్తమ్మ కు రెండు ఫ్యాన్ గుర్తులకు మే నెల 13వ తేదిన ఓటు వెయ్యాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైకాపా నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### డోన్ నియోజకవర్గంలో

### అరాచక పాలనకు

# చరమగీతం చెప్పండి: కోట్ల



**బేతంచర్ల మేజర్ న్యూస్ :** డోన్ నియోజకవర్గంలో వైసీపీ అరాచక పాలనకు ప్రజలు చరమ గీతం చెప్పాలని డోన్ టిడిపి అభ్యర్థి కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. శుక్రవారం మండల పరిధిలోని అంబాపురం, కొమ్మూరి కొట్టాల, హెచ్ కొట్టాల, గ్రామాలలో టిడిపి మండల కన్వీనర్ ఎల్ల నాగయ్య,పట్టణ అధ్యక్షురాలు బుగ్గన ప్రసన్న లక్ష్మీ ,సర్పంచ్ శ్రీనివాసులు ఆధ్వర్యంలో బాబు షఉరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు.కోట్ల రాకకు ఆయా గ్రామాల ప్రజలు ఘన స్వాతంత్రం పలికి గజమాలలువేసి సత్కరించారు. వైసీపీ ప్రభుత్వంలో బేతంచెర్ల మండలంలో భూ సర్వేలో భాగంగా రైతులను మోసం చేస్తోందని , భూములను అక్రమించుకుంటున్నారని విమర్శించారు. ప్రచారంలో భాగంగా ప్రజలకు అభివాదం చేస్తూ తెలుగుదేశం పార్టీని గెలిపించాలని ఇంటింటికి వెళ్లి చంద్రబాబు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలను తెలియజేస్తూ మే నెల13 జరిగే ఎన్నికలలో సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సోమశేఖర్ రెడ్డి, కోట్ల గిరిధర్ రెడ్డి,భీమేశ్వర్ రెడ్డి, జాకీరుల్లా బేగ్, బుక్కాపురం సర్పంచ్ నాగరాజు,రాష్ట్ర ఎస్టీ సెల్ కార్యదర్శి రవీందర్ నాయక్,రాష్ట్ర క్రిస్టియన్ సెల్ కార్యదర్శి మేకల నాగరాజ్,రూబెన్,మోహన్ గౌడ్, సురేంద్ర నాథ్ రెడ్డి,గ్రామ నాయకులు జగదీశ్వర రెడ్డి, చంద్రశేఖర్ యాదవ్,గుమ్మ రాముడు, టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జగనన్న సీఎం కావాలన్నదే లక్ష్యం

★ బుట్టా రేణుక నాయకత్వం పైనే నమ్మకం

★ వైకాపాలో వలసల పర్వం



**ఎమ్మిగనూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్ :** జగనన్న ముఖ్యమంత్రి కావాలన్నదే ప్రదాన అక్ష్యం.. ఇక్కడ బుట్టారేణుకమ్మ గెలుపుకై పాటుపడతాం.. అమె న్యాయకత్వం నచ్చి పార్టీలో చేరామని మహాత్మ పేర్కొన్నారు. శుక్కవారం బుట్టా రేణుక సమక్షంలో వైకాపా తీర్థం పుచ్చుకున్నారు. మున్సిపల్ వైస్ ఛైర్మన్ నజీర అహమ్మద్ , 5 వ వార్డు కౌన్సిలర్ అమానుల్లా ఆద్వర్యంలో 100 మందితో వైకాపా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ ముందున్న ఎన్నికల్లో మంచి న్యాయకత్వం వహిస్తున్న బుట్టా రేణుకమ్మ గెలుపుతో జగనన్న ముఖ్యమంత్రి కావాలన్నదే మా ముందున్న కర్తవ్యం అన్నారు. వారిని పార్టీలోకి సాదరంగా పార్టీ కండువాలు కప్పి వైకాపా అభ్యర్థి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో మహాత్మతో పాటు రవి, వీరేష్, చాంద్‌బాషా, ఫేక్‌షావలి, కాశీంబాషా, మునీశ్వర్, చంద్ర,షైఫ్,హరి,సురేంద్రగౌడు, దేవేంద్ర, రంగాలతోపాటు వంద మంది వైకాపా తీర్థం పుచ్చుకున్నారు. బుట్టా రేణుక గెలుపులో బాగస్వాములు అవుతామన్నారు.

# వైసిపి పాలనలోనే మహిళల ఆర్థికాభివృద్ధి

### కాటసాని ఉమామహేశ్వరమ్మ





**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్ :** వైసీపీ ప్రభుత్వం పాలనలోనే మహిళలు ఆర్థిక అభివృద్ధి చెందారని కాటసాని ఉమామహేశ్వరమ్మ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని ఎన్ కొంతలపాడు, కేతవరం గ్రామాలలో ప్రచారం నిర్వహించారు. వైసీపీ పాలనలోనే పేద ప్రజలకు మంచి జరిగిందని ఇంటి వద్దకే సంక్షేమ పథకాలు అందించిన వైసీపీ ప్రభుత్వానికి మళ్లీ రాబోయే ఎన్నికలలో రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుపై వేసి ఎంపీ పోచ బ్రహ్మానందరెడ్డిని ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డిని గెలిపించుకొని వైయస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి చేసుకుందామని మరోసారి వైసీపీ ప్రభుత్వాన్ని ఆశీర్వదించండి ప్రజలకు తెలియజేశారు. అనంతరం కొంతలపాడు లోని యాగంటి ఈశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కర్నూల్ మార్కెట్ యార్డ్ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి కర్నూలు డిప్యూటీ మేయర్ సిద్ధారెడ్డి రేణుక జడ్పిటిసి రంగనాథ్ గౌడ్ ఎంపీపీ తిప్పన్న జె సి ఎస్ మండల కన్వీనర్ లోటరీ భాష , ఎన్ కొంతలపాడు గ్రామ సర్పంచ్ మదుకేషన్న ఎంపిటిసి పుల్లయ్య,వైసిపి నాయకులు కుమ్మరిమద్దయ్య ఈడిగ రాముడు, మాధవస్వామి జె కృష్ణుడు ఈడిగ శ్రీనివాసులు, ఈడిగ వెంకట్ రాముడు, కేతవరం గ్రామ సర్పంచ్ గోవర్ధన్ ఎంపిటిసి లక్ష్మీదేవి వైసిపి నాయకులు కృష్ణారెడ్డి జగన్మోహన్ రెడ్డి చంద్రారెడ్డి మేకల సిద్దయ్య కె నడిపెన్న బాలమద్ది దామోదర్ బాలు గూడూరు శ్రీనివాసులు వివిధ గ్రామాలకు చెందిన సర్పంచులు ఎంపీటీసీలు కార్యకర్తలుప్రజలు పాల్గొన్నారు.




టీడీపీలో చేరుతున్న దృశ్యం

### టీడీపీలో చేరిన

# వైసీపీ నాయకుడు

**కల్లూరు, మేజర్‌న్యూస్:** పాణ్యం నియోజకవర్గంలోని ఓర్వకల్లు మండలం సోమయాజులపల్లె గ్రామానికి చెందిన వైసీపీ నేత ఆకుల మహేష్, అతని అనుచరులు టీడీపీలో చేరారు. నందికొట్కూరు నియోజకవర్గ టీడీపీ సీనియర్ నాయకులు గౌరు వెంకటరెడ్డి ఆధ్వర్యంలో టీడీపీలో తీర్థం పుచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నంద్యాల జిల్లా అధ్యక్షుడు మల్లెల రాజశేఖర్, మండల అధ్యక్షుడు గోవిందరెడ్డి పాల్గొన్నారు.

# 13 నామినేషన్లు తిరస్కరణ

**కర్నూలు నగరం, మేజర్‌న్యూస్:** సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి కర్నూలు అసెంబ్లీ నియోజకవర్గ స్థానానికి అభ్యర్థులు వేసిన 13నామినేషన్లను తిరస్కరించినట్లు 137కర్నూలు అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి భార్గవతేజ తెలిపారు. శుక్రవారం నగరంలోని నగర పాలక సంస్థ కార్యాలయంలో అభ్యర్థులు, ప్రతినిధుల సమక్షంలో అభ్యర్థులు వేసిన నామినేషన్లకు స్క్రూటిని నిర్వహించారు. ఇందులో భాగంగా మొత్తం 40మంది అభ్యర్థులు దాఖలు చేసిన 56నామినేషన్లను పరిశీలించారు. ఎన్నికల కమిషనర్ నియామవళిని అనుసరిస్తూ సవ్యంగా పత్రాలు సమర్పించిన 27మంది అభ్యర్థుల సభ్యత్వాన్ని ఆమోదించారు. లోపాలు కలిగిన పత్రాలు సమర్పించిన 13మంది అభ్యర్థుల సభ్యత్వాన్ని తిరస్కరించినట్లు ఆయన తెలిపారు. నామినేషన్ల ఉపసంహరణకు ఈ నెల 290వతేదీ చివరి తేదీ అన్నారు. ఉపసంహరణ ప్రక్రియ తర్వాత ఎన్నికల్లో పోటీ చేయబోయే అభ్యర్థుల తుది జాబితాను విడుదల చేస్తామని ఆయన తెలిపారు.




స్క్రూటీని నిర్వహిస్తున్న దృశ్యం



హాజరైన రాజకీయ పార్టీ ప్రతినిధులు

సూర్య



## ప్రజా ప్రభుత్వానికి మద్దతు పలుకుదాం



మాట్లాడుతున్న తపాలా శ్రీనివాసులు నాయుడు

**దేవనకొండ మేజర్ న్యూస్**

రానున్న ఎన్నిలలో ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పాలన సాగిస్తున్న వైకాపా అధినేత జగనన్న ప్రభుత్వానికి మద్దతు పలుకుదామని మండల కన్వీనర్ తపాలా శ్రీనివాసులు నాయుడు అన్నారు.శనివారం కో కన్వీనర్ కబీర్ తో కలిసి మండల కేంద్రమైన దేవనకొండతో పాటు మండలంలోని పలు గ్రామాలలో ఆలూరు నియోజకవర్గ అభ్యర్థి విరుపాక్షి తరపున ఎన్నికల ప్రచారం చేపట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన అధినేత జగన్మోహన్ రెడ్డి నాటి ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను పూర్తిగా అమలు చేయడం జరిగింది.కాబట్టి ఆయన మరోసారి ఎన్నికలకు ధైర్యంగా ముందుకు వస్తూ రానున్న ఎన్నికలలో 175 కు 175 అసెంబ్లీ సీట్లు గెలవాలనే ధృడ సంకల్పంతో ఉన్నాడన్నారు . అలాంటి నాయకుడికి మనమంతా సంపూర్ణ మద్దతు తెలుపి ప్రజా ప్రభుత్వాన్ని చూడాలని పిలుపునిచ్చారు.

26డిఎన్ఇ01

## ఎన్.రాచర్ల ఎస్సైగా పి.చంద్రమోహన్



సిఐ సుధాకర్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన ఎన్.రాచర్ల ఎస్సై చంద్రమోహన్

**ప్యాపిలి, మేజర్‌న్యూస్‌:**

మండల పరిధిలోని ఎన్.రాచర్ల నూతన ఎస్సైగా పి.చంద్రమోహన్ శుక్రవారం బాద్యతలు చేపట్టారు. ఈయన కడప తాలుకా పోలీసుస్టేషన్ నుండి ఎన్.రాచర్ల ఎస్సైగా బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా ప్యాపిలి సిఐ సుధాకర్‌రెడ్డిని స్థానిక సిఐ కార్యాలయం నందు మర్యాదపూర్వకంగా కలిశారు.

## పెద్దాయన కోట్లను గెలిపించుకుందాం....

### ముస్లిం సోదరులు

**డోన్, మేజర్‌న్యూస్‌:**

మాజీ కేంద్ర రైల్వేసహాయ మంత్రి, పెద్దాయన కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించుకుందామని పట్టణ ముస్లిం సోదరులు ప్రజలను కోరారు. ఈ సందర్భంగా శుక్రవారం పట్టణంలోని పలు వార్డులలో ముస్లిం సోదరులు ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ కోట్లను గెలిపించాలని వారు ప్రజలు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులు, టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.



పట్టణంలో ప్రచారం చేస్తున్న టిడిపి ముస్లిం సోదరులు

# పోటాపోటీగా మంచినీటి సరఫరా

**ఓటర్లను ప్రసన్నం చేసుకోవడమే**
**లక్ష్యంగా టిడిపి, వైకాపా నేతల పాట్లు**
**సొంత నిధులతో మంచినీటి ట్యాంకర్ల ద్వారా నీరు సరఫరా**





ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేస్తున్న వైకాపా, టిడిపి నాయకులు

**ప్యాపిలి, మేజర్‌న్యూస్‌:**

ఎందులోనైనా సరే ఒకరికి ఒకరు పోటీ ఉంటేనే ఆ మజానే వేరు. అందులో భాగంగానే మండల పరిధిలోని కలచట్ల గ్రామ ప్రజల విషయంలో ఇటు తెలుగుదేశం పార్టీ, అటు వైయస్ఆర్ పార్టీ నాయకులు పోటాపోటీగా ఒకరికి మించి మరొకరకు గ్రామంలో నెలకొన్న మంచినీటి కష్టాల నుండి ప్రజలను రక్షించేందుకు, వారిని ప్రసన్నం చేసుకోవడానికి ఇరు పార్టీల నాయకులు వారి సొంత నిధులతో ట్యాంకర్ల ద్వారా మరీ కలచట్ల గ్రామస్తుల దాహార్తిని తీరుస్తున్నారు. గతంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా అప్పటి నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ ధర్మారం మన్నె సుబ్బారెడ్డి గ్రామంలో పర్యటించిన సమయంలో గ్రామానికి చెందిన ప్రజలు మంచినీటి సమస్యను ఆయన దృష్టికి తీసుకురాగా, వెంటనే ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేసిన సంగతి తెలిసిందే. అలాగే మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి, టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డిలు కూడా ఎన్నికల ప్రచారంలో గ్రామానికి వచ్చిన సమయంలో గ్రామస్తులు వారి మంచినీటి కష్టాల గురించి ఇరు పార్టీల నేతలకు తెలియజేశారు. ఇక వారి పార్టీ నాయకుల మెప్పుకోసం, ఇటు ఓటర్లను ప్రసన్నం చేసుకోవడం కోసం ఇటు స్థానిక వైకాపా నాయకులు ఎర్రగుంట్లపల్లె పోతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి అటు టిడిపి మండల అధ్యక్షుడు గండికోట రామసుబ్బయ్య, ఎర్రగుంట్లపల్లె బత్తిన రమేష్‌రెడ్డి, కలచట్ల ప్రసాద్‌లు సొంత నిధులతో గ్రామస్తులకు ట్యాంకర్ల ద్వారా శుక్రవారం గ్రామంలోని ప్రజలకు మంచినీటిని సరఫరా చేశారు. దీనిని చూసిన గ్రామస్తులు ఇలా పోటీతత్వం ఉంటే గ్రామాలు ఏనాడో బాగుపడేవి అంటూ చర్చించుకుంటున్నారు.

# సంక్షేమం, అభివృద్ధే బుగ్గనకు హ్యాట్రిక్ అందిస్తాయి

**ఏపిఐఐసి డైరెక్టర్ బోరెడ్డి పుల్లారెడ్డి**

**ప్యాపిలి, మేజర్‌న్యూస్‌:**

ఐదేళ్ళ కాలంలోనే నియోజకవర్గ ప్రజలు ఎన్నడూ చూడని అభివృద్ధిని మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి చేసి చూపించారని, గతంలో అనేక ప్రభుత్వాలు అధికారంలో ఉన్నప్పటికీ, నియోజకవర్గ ప్రజలు ఎందరికో ఉన్నతమైన పదవులను రాజకీయంలో కట్టబెట్టినప్పటికీ ప్రజల సమస్యలను ఏనాడూ పట్టించుకోలేదని, 2014, 2019 ఎన్నికలలో వేసిన ఒక్క ఓటుకు నేడు నియోజకవర్గం అభివృద్ధిలోనే రాష్ట్రంలో రోల్‌మోడల్‌గా నిలిచిందని, త్వరలో జరగబోయే సార్వత్రిక ఎన్నికలలో మంత్రి బుగ్గన చేసిన అభివృద్ధే హ్యాట్రిక్‌ను అందిస్తాయని, మూడవ సారి బుగ్గనను ఎమ్మెల్యేగా గెలిపించుకోవడానికి నియోజకవర్గ ప్రజలు సైతం సిద్దంగా ఉన్నారని ఏపిఐఐసి డైరెక్టర్ బోరెడ్డి పుల్లారెడ్డి అన్నారు. వైకాపా నాయకులు భూశెట్టి చిన్నసుంకయ్య, ఎర్రగుంట్లపల్లె పోతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డిల ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణంలోని గడపగడపకు తిరుగుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అలాగే సినిమాగేరి, నీలకంఠేశ్వరస్వామి ఆలయ పరిధిలో ప్యాపిలి పట్టణ ఆర్యవైశ్య అధ్యక్షుడు రాజా మురళీకృష్ణ, వైకాపా నాయకులు వి.శ్రీనివాసరెడ్డి, సోమశేఖర్, జింకల అంజి, మస్తాన్‌వలిల ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించి, బుగ్గను గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు బోరా సంజీవరెడ్డి, గజ్జెల నారాయణ, పుజారి శీను, ముక్కెళ్ళ వెంకటరాముడు, వడ్డె రామకృష్ణ, జింకల ప్రతాప్, నులక నరసింహులు, పరంగి వెంకటేష్, జక్కులచెరువు రాము, బావిపల్లి సురేష్, బంగి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



మంత్రి బుగ్గన అభివృద్ధి గురించి మహిళలకు వివరిస్తున్న బోరెడ్డి పుల్లారెడ్డి, నాయకులు

# వైభవంగా సుశమీంద్ర తీర్థుల పూర్వారాధన

**– స్వామి బృందావనానికి ప్రత్యేక పూజలు**
**– టీటీడీ తరఫున పట్టు వస్త్రాలు సమార్పణ**

**మంత్రాలయం రూరల్, మేజర్ న్యూస్ :**

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి మఠంలో మఠం పీఠాధిపతి సుభుదేంద్రతీర్థుల ఆధ్వర్యంలో మఠం పూర్వపు పీఠాధిపతులు సుశమీంద్రతీర్థుల పూర్వారాధన శుక్రవారం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి మూల బృందావనానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ ఆరాధన ఉత్సవాల్లోభాగంగా, ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూ టీటీడీ తరఫున డిప్యూటీ ఈఓ లోకనాథ్ పట్టు వస్త్రాలను సమర్పించారు. వారు మఠం ప్రాంగణానికి చేరుకోగాని మఠం అధికారులు ఆలయ సంప్రదాయల ప్రకారం డప్‌లు, మంగళ వాయిద్యాలతో మంత్రోశ్చరణల మధ్య స్వాగతం పలికారు. పట్టు వస్త్రాలను స్వామి బృందావనం వద్ద ఉంచి సుశమీంద్రతీర్థుల స్వామిజీకి సమర్పించారు. అనంతరం సుశమీంద్రతీర్థుల చిత్రపటానికి పూజలు నిర్వహించి రథోత్సవంలో అధిష్టించి ఊరేగించారు. ఈ కార్యక్రమంలో మఠం అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



సుశమీంద్రతీర్థులకు పూజలు నిర్వహిస్తున్న పీఠాధిపతి



పట్టు వస్త్రాలను తీసుకొస్తున్న ఈఓ

# బాబు ఇచ్చిన బాధ్యత మరింత పెరిగింది...!



కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహిస్తున్న టీడీపీ, జనసేన, బిజెపి నాయకులు

– టీడీపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీగా కృష్ణమ్మ బాధ్యతలు

– టీడీపీ మాజీ ఇంచార్జీ గుడిసె కృష్ణమ్మ

**ఆదోని, మేజర్ న్యూస్ :**

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు ఇచ్చిన బాధ్యత మరింత పెరిగిందని మాజీ టీడీపీ ఇంచార్జ్, రాష్ట్ర మాజీ ఫుడ్ కమీషన్ మెంబరుగా గుడిసె కృష్ణమ్మ పేర్కొన్నారు. శుక్రవారం ఆమె మాట్లాడుతూ, రెండు దశాబ్దాలుగా పార్టీని నమ్ముకుంటూ, ప్రతిపక్షంలో ఉన్నప్పుడు, తెదేపా అధికారం చేపట్టినప్పుడు బాధ్యతగా తమవంతు కృషి చేశామన్నారు. అందుకుగాను గతంలో ఆదోనికి బీసీ మహిళా అభ్యర్థిగా అవకాశం దక్కింది. అనంతరం 2014-19 మధ్య రాష్ట్ర ఫుడ్ కమీషన్ మెంబరుగా నన్ను నియమించింది. నేడు రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీగా బాధ్యతలు అప్పగించినందుకు సంతోషంగా ఉందన్నారు. ఈ సార్వత్రిక ఎన్నికల్లో అభ్యర్థి విజయంకోసం కృషి చేస్తామన్నారు. అనంతరం టీడీపీ, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తల సమక్షంలో ఆమెకు శాలువ కప్పి సన్మానించి కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. ఈ అవకాశం కల్పించిన మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నారాలోకేష్, డాక్టర్ గురురాజా, జోనల్ ఫైవ్ కో-ఆర్డినేటర్ బీద రవిచంద్ర, కర్నూలు జిల్లా అధ్యక్షులు తిక్కారెడ్డి, ఎమ్మెల్సి బి.టి.నాయుడులకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కన్వీనర్ శ్రీకాంత్‌రెడ్డి, జనసేన ఇంచార్జి మల్లప్ప, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ రూం పరిశీలన

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్**

:కలెక్టరేట్‌లోని ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ రూంను ఎన్నికల వ్యయ పరిశీలకులు శుక్రవారం పరిశీలించారు నంద్యాల పార్లమెంట్, ఆరు అసెంబ్లీ నియోజకవర్గాల ఎనజ్నికల వ్యయ పరిశీలకులు ఎస్ మణికందన్, టికారం మీనా ఆకస్మికంగా తనిఖీ చేసి రిజిష్టర్‌లో నమోదు చేసిన వివరాలను పరిశీలించారు. ఈసందర్భంగా ఎన్నికల పరిశీలకులు మాట్లాడుతూ ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చాక జిల్లాలో అధికారులు సీజ్ చేసిన నగదు వివరాలతో పాటుగా అభ్యర్థుల ఖర్చులపై సంబంధిత అధికారులను వివరాలను అడిగి తెలుసుకున్నారు. మోడల్ కోడ్ ఆఫ్ కాండక్ట్, ఉల్లంఘటనలు, తీసుకున్న చర్యలు, మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ గుర్తించిన ఉల్లంఘటనలు, తీసుకున్న చర్యలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో ప్రచురితమవుతున్న పత్రికలు, వాటి ద్వారా వస్తున్న వార్తలు, జిల్లాలో ప్రసారం అవుతున్న లోకల్, శాటిలైట్ చానల్స్ వివరాలు, వాటిపై ఏర్పాటు చేసిన నిఘా, తదితర అంశాలను జిల్లా పౌర సంబంధాల అధికారి మల్లికార్జునయ్యను అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో అన్ని బృందాలు సమర్థవంతంగా పనిచేసి ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించే వారిపై తగు చర్యలు తీసుకోవాలని వారు అధికారులను ఆదేశించారు.



కమాండ్ కంట్రోల్ రూం రిజిష్టర్‌ను పరిశీలిస్తున్న ఎన్నికల వ్యయ పరిశీలకులు

# ఊపందుకున్న వైసీపీ ఎన్నికల ప్రచారం



16వ వార్డులో కౌన్సిలర్ విజయ్ చౌదరి ప్రచారం నిర్వహిస్తున్న దృశ్యం

– తన భర్తను గెలిపించాలంటూ శిల్పా సతీమణీ ప్రచారం

– పట్టణ, గ్రామాల్లో ముమ్మరంగా ఎన్నికల ప్రచారం

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్:**

శ్రీశైలం నియోజకవర్గ కేంద్రం ఆత్మకూరు పట్టణంతో పాటుమండలంలోని గ్రామాల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటేసి గెలిపించాలంటూ ప్రచారం ముమ్మరంగా సాగుతోంది. శుక్రవారం నియోజకవర్గం కేంద్రంలో వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి శిల్పా చక్రపాణి రెడ్డి సతీమణి శిల్పా భాగ్యలక్ష్మి ప్రచారం చేపట్టారు. తన భర్త సేవ చేసిఉంటేనే ఆశీర్వదించాలని, మరోసారి అఖండ మెజార్టీతో గెలిపిస్తే నియోజకవర్గ ప్రజల రుణం తీర్చుకుంటామని ప్రచారం కొనసాగిస్తున్నారు. రాజకీయం చేసి డబ్బులు సంపాదించుకునేందుకు తన భర్త రాలేదని, నియోజకవర్గ ప్రజలకు సేవ చేసి ప్రజా సేవకుడిగా మీ మధ్యకు వస్తున్నారని, ఇది వరకే ఎన్నో సేవ కార్యక్రమాలు చేసి నియోజకవర్గ ప్రజలకు అండగా నిలిచారన్నారు. నాభర్త చేసింది మేలు అనిపిస్తే మరోసారి సేవా చేసే భాగ్యం కల్పించాలంటూ , వైసిపి పథకాలను వివరిస్తు ప్రచారంలో ముందుకు సాగుతున్నారు. అలాగే 16వ వార్డు కౌన్సిలర్ విజయ్ చౌదరి, పార్వతి, రాజగోపాల్, కోఆప్షన్ సభ్యులు రశీద్, కుంట శివారెడ్డి, చేపలరఫీక్, రసూల్, ముస్తఫాలు తమ తమ వార్డులో ప్రచారం చేస్తు ఫ్యాను గెలిపించుకోవాలంటూ ప్రజలు కోరుతున్నారు. కృషిపండ్లతోటల సేవా సంఘం , వైసిపి నాయకులు బైరాపురం మహబూబ్ బాష, కుమారుడు అక్బరుద్దీన్‌లు రైతులతో కలిసి ప్రచారం చేస్తున్నారు. రైతులకు మేలు జరగాలంటే శిల్పాను గెలిపించుకోవాల్సిన బాధ్యత ప్రతి రైతుపై ఉందన్నారు. పట్టణంలో పాటు గ్రామాల్లో నాయకులు తమదైన శైలిలో ఫ్యాను గుర్తుకు ఓటువేసి వేయించి గెలిపించేందుకు సైనికుల్లా ముందుకు సాగుతున్నారు.



వైసిపి అభ్యర్థి శిల్పా సతీమణీ భాగ్యలక్ష్మి ప్రచారం నిర్వహిస్తున్న దృశ్యం

# బుధూరులో వాలంటీర్లు రాజీనామా



రాజీనామా పత్రాలను ఎంపిడిఓకు అందజేస్తున్న వాలంటీర్లు

**మంత్రాలయం రూరల్, మేజర్‌న్యూస్ :**

మంత్రాలయం మండల పరిధిలోని బుధూరు గ్రామంలో వాలంటీర్లు శుక్రవారం రాజీనామా చేశారు. ఇద్దరు వాలంటీర్లు తమ రాజీనామా పత్రాలను ఎంపిడిఓ మునెప్పకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మరోసారి సీఎం జగన్‌ను చేయడమే లక్ష్యమని, ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి గెలుపుకోసం కృషి చేస్తామన్నారు.

# టిడిపిలో చేరిన ఎస్ఎన్ తాండా వాసులు



బుడ్డా సమక్షంలో టిడిపిలో చేరుతున్న ఎస్ఎన్ తాండా వాసులు

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్:**

మండల పరిధిలోని ఎస్ఎన్ తాండాలోని వైసిపి నాయకులు బుడ్డా సమక్షంలో టిడిపిలో చేరారు. శుక్రవారం ఎస్ఎన్ తాండాకు చెందిన వైసిపి మాజి సర్పంచ్ శివమ్మ బాయి, ఉపసర్పంచ్ వరలక్ష్మి బాయి, వాలంటీర్ శశిరేఖ బాయి, మౌలాలినాయక్, ఉపేంద్ర, కిరణ్ నాయక్‌లు పార్టీలో చేరారు. వీరిని శ్రీశైలం నియోజకవర్గం టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి బుడ్డా రాజశేఖర్ రెడ్డి పార్టీ కండువాలతో సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా బుడ్డా మాట్లాడుతూ టిడిపిలో వరదలా చేరికలు కొనసాగుతున్నాయని, వైసిపి అరాచక పాలనకు విసుగు చెంది ప్రజలు, ఆ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు త స్వచ్ఛందంగా టిడిపిలో చేరుతున్నారని అన్నారు. వైసిపికి రోజులు దగ్గర పడ్డాయని, ఓటు ద్వారా వైసిపికి బుద్ధి చెప్పి ఇంటికి సాగనంపేందుకు ప్రజలు ఎదురు చూస్తున్నారని అన్నారు. ఓటమి భయంతో వైసిపి శ్రేణులు దిక్కుతోచని స్థితిలో తప్పుడు ప్రచారాలు చేస్తు పిచ్చిపట్టినట్లు వ్యవహరిస్తున్నారని, వారి మాయమాటలను నమ్మే స్థితిలో ప్రజలు లేరన్నారు. రానున్నది తెలుగుదేశం ప్రభుత్వమేనని, అన్ని వర్గాల ప్రజల భవిషత్‌కు గ్యారెంటీనిస్తు రాష్ట్రాన్ని తీర్చదిద్దడం ఒక్క బాబుకే సాధ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# బైరెడ్డి శబరికి రాయలసీమ స్టీరింగ్ కమిటీ మద్దతు

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :**

రాయలసీమకు నీళ్లు, నిధులు, నియామకాల కోసం ఉద్యమిస్తున్న రాయలసీమ కరువుకు శాశ్వత నివారణకు కృషి చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఉద్యమ రూపంలో తెలుపుతున్న రాయలసీమ స్టీరింగ్ కమిటీ సభ్యులు నంద్యాల టీడీపీ ఎంపీ అభ్యర్థి బైరెడ్డి శబరికి మద్దతు తెలిపారు. శుక్రవారం నంద్యాల టీడీపీ ఎంపీ అభ్యర్థి బైరెడ్డి శబరి ఎన్నికల కార్యాలయంలో కడప జిల్లా నాయకులు రామ్మోహన్‌రెడ్డి, చిత్తూరు జిల్లా నాయకులు పోతూరు శ్రీకాంత్ నాయుడు, కర్నూలు జిల్లా నాయకులు నరసింహ, రమేష్ తదితర రాయసీమ స్టీరింగ్ కమిటీ నాయకులు బైరెడ్డి శబరిని కలిసి సంఘీభావం తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని రంగాల్లో వెనుకబడ్డ రాయలసీమ అభివృద్ధికి రాయలసీమ ప్రజా ప్రతినిధులు పాటుపడాలని కోరారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రాయలసీమకు ప్రత్యేక నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. పార్టీలకు అతీతంగా రాయలసీమ అభ్యున్నతికి ఎంపీ, ఎమ్మెల్యేలు పాటుపడాలని వారు కోరారు. నంద్యాల ఎంపీ అభ్యర్థి డాక్టర్ బైరెడ్డి శబరి గెలుపుకోసం పనిచేస్తామని తెలిపారు.



నంద్యాల ఎంపీ అభ్యర్థి బైరెడ్డి శబరికి మద్దతు తెలుపుతున్న రాయలసీమ స్టీరింగ్ కమిటీ సభ్యులు

## నామినేషన్‌ల పరిశీలన

### – 5 నామినేషన్‌లు తిర స్కరణ

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్:**

శ్రీశైలం నియోజకవర్గం నుంచి నియోజకవర్గం కేంద్రం ఆత్మకూరు ఎన్నికల రిటర్నింగ్ అధికారి కార్యాలయానికి ఆయా పార్టీ, స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థుల నుంచి మొత్తం 41 నామినేషన్‌లు దాఖలైనట్లు రిటర్నింగ్ అధికారి సుధారాణి తెలిపారు. శుక్రవారం దాఖలైన 41 నామినేషన్‌లను పరిశీలించడం జరిగిందన్నారు. 41లో 5 నామినేషన్‌లు తిరస్కరించినట్లు ఆమె తెలిపారు. వైసిపి పార్టీ నుంచి ఒకటి, తెలుగుదేశం పార్టీ నుంచి ఒకటి, సోషల్ డెమోక్రటిక్ పార్టీ ఆఫ్ ఇండియా నుంచి ఒకటి, స్వతంత్ర అభ్యర్థులవి రెండు నామినేషన్‌ను తిరస్కరించినట్లు ఆమె తెలిపారు.

## బుడ్డాను అత్యధిక మెజారిటీతో గెలిపిస్తాం

### –టీడీపీ మండల అధ్యక్షుడు నందిపాటి నరసింహారెడ్డి



మిని మ్యానిఫెస్టోను ప్రజలకు వివరిస్తున్న టీడీపీ మండల అధ్యక్షుడు నరసింహారెడ్డి

**బండిఆత్మకూరు, రూరల్ మేజర్‌న్యూస్ :**

– వచ్చే నెలలో జరగబోయే సాధారణ ఎన్నికలలో శ్రీశైల నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి బుడ్డా రాజశేఖర్‌రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించుకుంటామని బండిఆత్మకూరు పార్టి మండల అధ్య క్షుడు నందిపాటి నరసింహారెడ్డి తెలిపారు. శుక్రవారం బండిఆత్మకూరు గ్రామంలో టీడీపీ పార్టి మినీ మ్యానిఫెస్టో ప్రజలకు వివరిస్తూ జగన్ పాలనలో పేద ప్రజలు పడుతున్న బాధలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నరసింహారెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో వైసీపీ పార్టిపై ప్రజలు తీవ్ర వ్యతిరేకత నెలకొనిందని ఫలితమే టీడీపీ పార్టిలోకి వలసలు భారీగా మొదలైయ్యాయన్నారు. వైసీపీ ప్రభుత్వంలో విధ్వంసం తప్ప సంక్షేమం ఏమూలనా కనపడలేదని పేద, మధ్య తరగతి ప్రజలు పొట్టి కూటి కోసం వలసలు వెళ్లాలీన్స పరిస్థితి ఏర్పడిందన్నారు. నియోజకవర్గంలో అభివృద్ధి జరగాలంటే బుడ్డా రాజశేఖర్‌రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించుకొవాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు జాకీర్‌ఖాన్, పీఏగారి అంజద్‌అలీ, పాల మధు, కొత్తూరయ్య తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా వ్యవసాయాధికారి ఆకస్మిక తనిఖీ



కియోస్కు మిషిన్‌ను
పరిశీలిస్తున్న జిల్లా వ్యవసాయధికారి

**గడివేముల, మేజర్‌న్యూస్ :**

మండలంలోని దుర్వేసి గ్రామంలో శుక్రవారం నాడు జిల్లా వ్యవసాయాధికారి మోహన్‌రావు ఆర్‌బి.కె కేంద్రాలను ఆకస్మిక తనిఖీ చేశారు. ఆర.బి.కె. కేంద్రాలలో రికార్డులను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు ఇచ్చారు. కియోస్కు పనితీరును పరిశీలించారు. అనంతరం రైతులతో సమావేశం ఏర్పాటు చేసి వేసవి కాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, లోతు దుక్కులు మరియు మట్టి నమూనాలు తీసుకునే విధానంపై రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి హేమసుందర్‌రెడ్డి, ఏఇవో వెంకటేశ్వర్లు, విఏఏ వెంకట రవికుమార్, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## మంచి జరిగి ఉంటేనే ఓటు వేయండి

### – ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చిన జగన్
### – టీడీపీని వీడి వైసీపీలో చేరిన 30 మైనారిటీ కుటుంబాలు

**గడివేముల, మేజర్‌న్యూస్ :**

అభివృద్ధి, సంక్షేమం రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డితోనే సాధ్యమవుతుందని పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి అన్నారు. శుక్రవారం నాడు మండలంలోని బిలకలగూడూరు గ్రామంలో ప్రచారం నిర్వహించారు. గ్రామస్థులు పెద్ద ఎత్తున గజమాలతో స్వాగతం పలికారు. ఇంటింటి ప్రచారం నిర్వహించి ఎమ్మెల్యే అభ్యర్థి, ఎంపీ అభ్యర్థి రెంటు ఓట్లు ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వ హయాంలో ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందాయని రాజన్న రాజ్యం జగన్‌మోహన్‌రెడ్డితోనే సాధ్యమవుతుందన్నారు. వైసీపీ ప్రభుత్వం పాలన, తెలుగుదేశం ప్రభుత్వ పాలనకు వ్యత్యాసం ప్రజలు గమనిస్తున్నారని టీడీపీ ప్రభుత్వ పాలనలో చంద్రబాబునాయుడు ఎన్నికలలో హామీలు ఇచ్చి నెరవేర్చకుండా ప్రజలను మోసం చేశాడని, 2019లో ఎన్నికలలో జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీలను వంద శాతం నెరవేర్చిన నాయకుడని అన్నారు. భారతదేశం స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి ఏ రాష్ట్ర ముఖ్యమంత్రి చెప్పని మాట సీఎం జగన్‌మోహన్‌రెడ్డి చెబుతున్నారని మీకు మంచి జరిగి ఉంటేనే ఓటు వేయండి అని ధైర్యంగా ప్రజల ముందుకు వచ్చి అడుగుతున్నారని అదే టీడీపీ నాయకులు 2014 నుండి 2019 వరకు ఇచ్చిన హామీలు నెరవేర్చనందున ధైర్యంగా చెప్పలేరు



కాటసాని సమక్షంలో వైసీపీలో చేరిన ముస్లీం మైనారిటీలు



ప్రచారంలో మాట్లాడుతున్న కాటసాని రాంభూపాల్‌రెడ్డి

అన్నారు. టీడీపీ వారు 2014 నుండి 2019 వరకు ఎస్సి కులంలో ఎవరైనా పుడతారా అన్నారని, అదే సీఎం జగన్‌మోహన్‌రెడ్డి నా ఎస్సీలు, నా బీసీలు, నా మైనారిటీలు అని హక్కున చేర్చుకున్నారని గుర్తు చేశారు. నామినేటెడ్ పదవులలో, కాంట్రాక్టులలో 50 శాతం ఎస్సీలకు ఇచ్చిన ఘనత జగన్‌దే అన్నారు. డిప్యూటీ సీఎం గా మైనారిటీ, ఎస్సీ వర్గాలకు ఇచ్చి వారికి పెద్దపీట వేశారన్నారు. బిలకలగూడురు గ్రామంలో కమ్యూనిటీ హాలు అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం గ్రామంలో 30 కుటుంబాలు టీడీపీ పార్టిని వీడి పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి సమక్షంలో వైసీపీలో చేరారు. వారికి కండువా కప్పి పార్టిలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ ఆర్‌బీ. చంద్రశేఖర్‌రెడ్డి, ఎంపీపీ నాగమద్దమ్మ, వైసీపీ మండల అధ్యక్షులు శివరామిరెడ్డి, సొసైటీ ఛైర్మెన్ పోగుల చంద్రశేఖర్‌రెడ్డి, వైసీపీ నాయకులు దస్తగిరిరెడ్డి, ఆనంద్‌రెడ్డి, మేఘనాథ్‌రెడ్డి అనిల్‌కుమార్‌రెడ్డి, వెంకటకృష్ణారెడ్డి, ఎల్లారెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, రాజారెడ్డి, కరిమద్దెల పుల్లయ్య, సర్వేశ్వరరెడ్డి, బాలచెన్ని, నంద్యాల వెంకటేశ్వర్లు, సీ.వీ. రమణయ్య, గండపల్లి రమేష్, బొల్లవరం భూపాల్‌రెడ్డి, ఒండుట్ల రవీంద్రనాథ్‌రెడ్డి, కాలునాయక్, గని ప్రతాప్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జగన్ అనాలోచిత నిర్ణయాలతో రాష్ట్రం చిన్నాభిన్నం

### – రాష్ట్రం, దేశంలో ఎన్‌డీఏ ప్రభుత్వం ఖాయం
### – మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్**

:రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అనాలోచిత నిర్ణయాల వల్ల రాష్ట్రాభివృద్ధి కుంటుపడడమే కాకుండా ప్రభుత్వ వ్యవస్థలు చిన్నాభిన్నమయ్యాయని మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి ధ్వజమెత్తారు. శుక్రవారం డాక్టర్ బైరెడ్డి శబరి కార్యాలయంలో టీడీపీ క్రిస్టియన్ సెల్ జిల్లా అధ్యక్షులు భాస్కర్ ఆధ్వర్యంలో టీడీపీ ఆరు గ్యారెంటీ పథకాల పోస్టర్లు బైరెడ్డి విడుదల చేశారు. ఈసందర్భంగా బైరెడ్డి మాట్లాడుతూ జగన్మోహన్‌రెడ్డి తాను తీసుకున్న గోతిలో ఆయనే పడబోతున్నారని జగన్ అనాలోచిత నిర్ణయాలతో రాష్ట్రాభివృద్ధి వెనుకడుగులో ఉందన్నారు. వైసీపీ నాయకులు, ప్రజాప్రతినిధులు కొందరు యథేచ్ఛగా ప్రకృతి సంపదు దోచేస్తున్నారని, భవిష్యత్తు తరాల ఆస్తి సహజ సంపద అని వాటిని ముందు తరాలకు లేకుండా వైసీపీ నాయకులు దోచుకుంటున్నారని బైరెడ్డి విమర్శించారు. చంద్రబాబు నాయుడు సీఎం, నరేంద్రమోడీ ప్రధానమంత్రిగా కాబోతున్నారని, వీరిద్దరి నాయకత్వంలో రాష్ట్రం, కేంద్రం అభివృద్ధిలో ముందుకు సాగుతాయని బైరెడ్డి జోస్యం చెప్పారు. వైసీపీ ప్రలోబాలకు ప్రజలు తలవంచకుండా అప్రమత్తంగా ఉండి ఎన్‌డీఏ ప్రభుత్వాన్ని గెలిపించాలని, టీడీపీ ఎంపీ అభ్యర్థిగా తన కూతురు డాక్టర్ బైరెడ్డి



టీడీపీ క్రిస్టియన్ సెల్ జిల్లా అధ్యక్షులు భాస్కర్ ఆధ్వర్యంలో ఆరు గ్యారెంటీ పథకాల పోస్టర్లు విడుదల చేసిన బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి

శబరి పోటీ చేస్తున్నారని, టీడీపీ 7 అసెంబ్లీ, ఎంపీగా శబరిని భారీ మెజారిటీతో గెలిపించాలని బైరెడ్డి కోరారు. ఈకార్యక్రమంలో టీడీపీ క్రిష్టియన్ సెల్ జిల్లా నాయకులు ప్రసాద్‌రావు, అన్నపురెడ్డి రాజేష్, పాల్‌రాజు, నరసింహులు, అనిల్‌కుమార్, బాలజోజి, లాయర్ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రానికి రాజధాని, మహిళలకు ఆర్థిక భరోసా చంద్రబాబుతోనే సాధ్యం

**గడివేముల, మేజర్‌న్యూస్ :**

రాష్ట్రానికి రాజధాని, మహిళలకు ఆర్థిక భరోసా చంద్రబాబునాయుడుతోనే సాధ్యమవుతుందని పాణ్యం టీడీపీ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి గౌరు చరితారెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని ఒండుట్ల, ఎల్.కె.తాండ, మంచాలకట్ట, గని గ్రామాలలో రోడ్ షో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో సొంత ఆస్థులు పెంచుకోవడానికి ప్రజల సొమ్మును దోచుకుంటున్నారని సెంటు స్థలం కనబడిన కబ్జాకు గురవుతుందని, ప్రజలు ఇబ్బంది పడుతున్నారన్నారు. వైసీపీ ప్రభుత్వంలో ధరలు పెంచి మధ్య తరగతి ప్రజలకు చుక్కలు చూపిస్తున్నారని కరెంట్ బిల్లుల పెంపు మద్యపాన నిషేధం అంటూ సొంత బ్రాండ్‌లను మార్కెట్లలో వదిలి అధిక ధరకు సారాను సీసాలో నింపి జేబులు నింపుకుని ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారన్నారు. టీడీపీ ప్రభుత్వం వస్తేనే సూపర్‌సిక్స్ పథకాలతో మహిళలకు పెద్దపీట వేస్తూ ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు, రైతుభరోసా కింద ఏడాదికి 25000లు, యువతకు నెలకు 3000 నిరుద్యోగ భృతి, 18 సంవత్సరాలు నిండిన ఆడపడుచులకు 1500లు, ఫింఛన్ 4000లకు పెంపు, మహిళలకు ఆర్‌టీసీలో ఉచిత ప్రయాణం లాంటి పథకాలు అమలుచేస్తారన్నారు. ఎన్నికల్లో చంద్రబాబునాయడును ముఖ్యమంత్రిని చేసుకుంటే మన జీవితాలు, పిల్లల భవిష్యత్ బాగుంటుందని అమూల్యమైన రెంటు ఓట్లు ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులకు సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ కన్వీనర్ దేశం సత్యనారాయణరెడ్డి, మాజీ ఎంపీపీ వంగాలశ్రీనివాస్‌రెడ్డి, బిడుదూరి సీతారామిరెడ్డి, పంట రామచంద్రారెడ్డి, మాజీ మండల ఉపాధ్యక్షులు ఈశ్వర్‌రెడ్డి, కత్తి శివారెడ్డి, బత్తుల సుభద్రమ్మ, ఒడ్డు లక్ష్మిదేవి, వంగాల వెంకటేశ్వరరెడ్డి, వంగాల మురళీధర్‌రెడ్డి, గని హర్షవర్ధన్, దుర్వేసి కిట్టు, భోధనం భాస్కర్, కృష్ణారెడ్డి, హైమావతమ్మ, రమణ,రాచమల్లు శ్రీనివాసులు, కందిశ్రీను, భూపాల్, పి.శ్రీను, నగరి వెంకటేశ్వర్లు, తలారి రవి, శివశంకర్, బి.వి.యన్. రాజు, గిరిబాబు, యుగంధర్‌రెడ్డి, ఎస్.ఎ. రఫిక్, ఎస్.ఎ ఫరూక్, ఎస్.ఎ. ఖాలీద్, షేక్‌వలి, షణ్ముకరెడ్డి, మాజీ సర్పంచ్ జమాల్‌బాషా, రాజునాయక్, గంజర్ల గంగాధర్‌రెడ్డి, గంజర్ల గణేష్‌రెడ్డి,టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న గౌరు చరితారెడ్డి

# మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం



మాట్లాడుతున్న బైరెడ్డి శబరి చిత్రంలో ఎన్ఎండి ఫరూక్, ఏరాసు ప్రతాప్‌రెడ్డి

- మహిళందరూ ఉద్యమ స్ఫూర్తితో విజయానికి కృషి చేయాలి
- గోస్పాడులో తెదేపా ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్ఎండి ఫరూక్

**నంద్యాల, మేజర్‌న్యూస్ బ్యూరో :**
తెలుగుదేశం పార్టీ మహా కూటమి అధికారంలోకి వస్తే మహిళలందరూ ఉచితంగా బస్సు ప్రయాణం కల్పిస్తామని మాజీ మంత్రి ఎన్ఎండి ఫరూక్ అన్నారు. మహిళలందరూ ఉద్యమ స్ఫూర్తితో కూటమి విజయానికి కృషి చేయాలని కోరారు. తెలుగుదేశం పార్టీ మహాకూటమి సంక్షేమ పథకాల గురించి విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. శుక్రవారం గోస్పాడు మండల కన్వీనర్ తులసిరెడ్డి అధ్యక్షత గోస్పాడు టీడీపీ నాయకులు వీర సింహారెడ్డి, శ్రీనివాస్ యాదవ్, శ్రీనివాస రెడ్డి, విశ్వనాథరెడ్డి, సర్పంచ్ ప్రమీలమ్మ, మాజీ ఎంపీటీసీ హుసేని, ఫరూక్ హుసేన్, బాలన్న ఆధ్వర్యంలో నంద్యాల తెలుగుదేశం పార్టీ కూటమి అభ్యర్థి ఎన్ఎండి ఫరూక్ , టీడీపీ ఎంపి అభ్యర్థి బైరెడ్డి శబరి, మాజీ మంత్రివర్యులు ఏరాసు ప్రతాప్‌రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి తులసిరెడ్డిలు ఎన్నికలు ప్రచారం నిర్వహించారు. ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ శిల్పా కుటుంబ పాలనలో గోస్పాడు అభివృద్ధికి నోచుకోలేదన్నారు. గోస్పాడులో ఎక్కడ చూసినా సమస్యలు కొలువై ఉన్నాయన్నారు. టీడీపీ అధికారంలోకి వస్తే గోస్పాడులో నీటి సమస్యను పరిష్కరిస్తామన్నారు. రోడ్లు, కాలువలు వేసి ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందిస్తామన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఉంటుందని, ప్రతి ఇంటికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితమని, రైతుకు ఏటా 20000 ఇస్తామని మేనిఫెస్టోలో పొందు పరిచిన సూపర్ సిక్స్ పథకాల గురించి ప్రజలకు వివరించారు. మహాకూటమి అఖండ విజయం కోసం అందరూ స్వచ్ఛందంగా పని చేయాలన్నారు. శబరి మాట్లాడుతూ తెలుగుదేశం అభ్యర్థుల గెలుపు తథ్యమన్నారు. రానున్న ఎన్నికలు ధర్మానికి అధర్మానికి మధ్య పోరాటంగా అభివర్ణించారు. నంద్యాల ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఎన్ఎండి ఫరూక్ , నంద్యాల ఎంపి అభ్యర్థి శబరిలను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ, జనసేన, తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

**వార్డుల్లో అభివృద్ధి నిల్ ...కౌన్సిల్ సమావేశంలో పబ్లిసిటి ఫుల్**
- సమస్యలన్నీ ఎమ్మెల్యే ఇంటి చుట్టే ...పట్టించుకోని ఎమ్మెల్యే
- సాక్షాత్తు ఎమ్మెల్యే చెల్లెలు ఎమ్మెల్యేపై ఫిర్యాదు
- 36వ వార్డు సభ్యులను మరచిన కౌన్సిలర్

నంద్యాల మున్సిపాలిటిలోని వార్డుల్లో అభివృద్ధి లేకపోయినా కౌన్సిల్ సమావేశంలో పబ్లిసిటి ప్రదర్శిస్తున్నారని మాజీ మంత్రివర్యులు నంద్యాల టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్ఎండి ఫరూక్, రాష్ట్ర కార్యదర్శి తులసిరెడ్డి, నంద్యాల టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ 36వ వార్డులో పర్యటించి ఇంటింటి ప్రచారంలో చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలను వివరించారు. వార్డు ఇంచార్జి మారుతి ఆధ్వర్యంలో ఈ సందర్భంగా ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం ఒక్క చాన్స్ అంటూ వచ్చి రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిందన్నారు. నంద్యాల పట్టణంలో అభివృద్ధి ఏమైనా జరిగిందంటే బై ఎలక్షన్లలో టీడీపీ హయాంలో జరిగిన అభివృద్ధి మాత్రమేనన్నారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి రాకముందుకు నంద్యాలను నందనవనముగా చేస్తానని హామీ ఇచ్చిన శిల్పా అధికారంలోకి వచ్చిన తర్వాత నంద్యాల ప్రజలను విస్మరించారన్నారు. తన ఇంటి చుట్టూ ఉన్న సమస్యలనే తీర్చుకోలేని ఎమ్మెల్యే నంద్యాల సమస్యలను ఎలా పరిష్కరిస్తారని ప్రశ్నించారు. ఎమ్మెల్యే ఇంటి చుట్టూ డ్రైనేజి సమస్య, రోడ్ల సమస్య ఉందని వాటిని ఎన్నిసార్లు ఎమ్మెల్యే దృష్టికి అదే విధంగా వార్డు కౌన్సిలర్ దృష్టికి తీసుకుపోయినా ఫలితం శూన్యమన్నారు. వార్డు సమస్యలు చెప్పుకుందామంటే వార్డు కౌన్సిలర్ కానీ ఎమ్మెల్యే కాని అసలు స్పందించడం లేదన్నారు. అభివృద్ధి అంటే టీడీపీలోనే జరిగిందన్నారు. ఎమ్మెల్యే సగం సగం రోడ్లు, సగం సగం కాలువలు కట్టుకుంటూ పెద్ద శిలా ఫలకాలు చేసుకోవడం చాలా హాస్యా స్పదంగా ఉందన్నారు. ప్రజలు అన్ని గమనిస్తున్నారని, వైసీపీకి బుద్ధి చెప్పే రోజులు దగ్గరలో ఉన్నాయన్నారు. ఎమ్మెల్యే శిల్పా సోదరి శిల్పా జ్యోతిరెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే శిల్పా రవిరెడ్డి చెల్లిలిని అయిన నాకే ఆయన పాలన నచ్చలేదన్నారు. ప్రజలకు ఆయన చేస్తున్న అన్యాయాలను సహించలేక వ్యతిరేకంగా ప్రచారానికి దిగాల్సి వచ్చిందన్నారు. శిల్పా కుటుంబ పాలన నుంచి నంద్యాలను విముక్తి చేయాలని ఆమె కోరారు. రాష్ట్ర కార్యదర్శి తాతిరెడ్డి తులసిరెడ్డి మాట్లాడుతూ జగన్ పాలనలో ప్రతి ఒక్కరికీ అన్యాయం జరిగిందన్నారు. 36వ వార్డును నేను దత్తత తీసుకొని అన్ని విధాలుగా ఆదుకుంటానన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శులు ఏవీఆర్ ప్రసాద్, జిల్లెల్ల శ్రీరాములు, 1వవార్డు కౌన్సిలర్ నాగార్జున, మాబు, గౌరీ జ్యువెలర్స్ అధినేత గౌరీనాథ్, బూత్ ఇంచార్జిలు కుమార్, మనోజ్, పరమేష్, చంటి, శ్రీనివాసులు, శేఖర్ రెడ్డి, శివశంకర్, నూర్‌బాష గాబ్రెల్, జనసేన నాయకులు పబ్బతి రవికుమార్, నరేష్ మరియు టీడీపీ జనసేన, బీజేపీ అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న ఎన్ఎండి ఫాజిల్



36వ వార్డులో సూపర్‌సిక్స్ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్ఎండి ఫరూక్

**టీడీపీతోనే పేదల జీవితాలలో వెలుగులు - ఎన్ఎండి ఫాజిల్**
పేదల జీవితాల్లో వెలుగులు తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని ఫరూక్ తనయుడు ఫాజిల్ అన్నారు. 37వ వార్డులో టీడీపీ నాయకులు తాటికొండ బుగ్గరాముడు, మరాఠి సూరి, శివ నాగిరెడ్డి ఆధ్వర్యంలో ఎన్ఎండి ఫాజిల్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. నంద్యాలను తక్కువ సమయంలోనే టీడీపీ ప్రభుత్వం అభివృద్ధి చేసి చూపించిందన్నారు. వైసీపీ నాయకులు 20 సంవత్సరాలు అధికారం అనుభవించి నంద్యాలకు ఏమి చేయలేకపోయారన్నారు. ఓట్లకోసం ప్రజలను మోసం చేయడానికి మరోసారి వస్తున్నారని, వారికి తగిన బుద్ధి చెప్పాలని కోరారు. రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు ఎంతో మంది పేదలకు సంక్షేమం మరియు అభివృద్ధి ఇంటి వద్దకే మంచినీటి సౌకర్యం కల్పించిన గొప్ప నాయకుడన్నారు. నంద్యాలలో ఫరూక్ తమ సొంత నిధులతో సేవా కార్యక్రమాలు నిర్వహించడమే కాకుండా కష్టాలలో ఉన్న పేదవారికి ఆర్థిక సహాయం అందిస్తున్నారన్నారు. నంద్యాలను అభివృద్ధి చేస్తూ ప్రజల గుండెల్లో నిలిచారన్నారు. ఈ కార్యక్రమంలో ఫరూక్ నగర్ శైలాబ్, 29వ వార్డు రత్నమ్మ, తాటికొండ మహేష్ బాబు, నందమూరి నగర్ గౌస్, హిమాం హుసేన్, వడ్డె నాగేంద్ర, డెను నాయక్, ప్రసాద్‌రెడ్డి, మాలిబాష, వి.నాగరాజు, శ్రీకాంత్ మరియు టీడీపీ, జనసేన కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అభివృద్ధి చేశాం.. ఆదరించండి

# అఖండ మెజార్టీతో గెలిపించండి

- వైసీపీ నాయకులకు, కార్యకర్తలకు పిలుపునిచ్చిన గంగుల ప్రభాకర్ రెడ్డి
- పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేసిన మాజీ ఎమ్మెల్సీ గంగుల

**దొర్నిపాడుమేజర్,న్యూస్ః**
దళ్లగడ్డ నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి పరిచామని త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గంగుల బిజేంద్రా రెడ్డి, నంద్యాల పార్లమెంట్ అభ్యర్థి పోచా బ్రహ్మానంద రెడ్డిలను భారీ మెజార్టీతో గెలిపించేందుకు నాయకులు, కార్యకర్తలు కలిసికట్టుగా గ్రామీణ స్థాయి నుంచి పని చేయాలని రాష్ట్ర జలవనరులశాఖ సలహాదారుడు మాజీ ఎమ్మెల్సీ గంగుల ప్రభాకర్ రెడ్డి కార్యకర్తలకు పిలుపునిచ్చారు. శుక్రవారం మండల కేంద్రమైన దొర్నిపాడులో అన్ని గ్రామాల వైసీపీ నాయకుడు కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యకర్తల మధ్య ఉన్నటువంటి చిన్నచిన్న విభేధాలు ప్రక్కనపెట్టి అందరూ కలిసికట్టుగా పనిచేయాలని ఆళ్ళగడ్డ నియోజకవర్గంలో వైసీపీ జెండా ఎగురవేసి ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్ మోహన్ రెడ్డికి కానుకగా ఇవ్వాలని ఆయన అన్నారు. ఇప్పటికీ మూడుతరాలుగా గంగుల కుటుంబీకులను ఆదరిస్తున్నారని 1968లో మా తండ్రి గారైన గంగుల తిమ్మారెడ్డి రాజకీయ అరగ్రేటం నుండి గంగుల బిజేంద్రా రెడ్డి వరకు ఆదరాభిమానాలు చూపించారని ఈ ఎన్నికల్లో కూడా అలాంటి ఉత్సాహంతో పనిచేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని గ్రామస్థాయిలో ప్రతి కార్యకర్త వైసీపీ విజయానికి కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. నాపై చేస్తున్న ఆరోపణలు నమ్మశక్యం కానివని వాటిని ఆరోపించే వారిమీద విమర్శలు చేయడం నాకిష్టం లేదన్నారు. రానున్న ఎన్నికల్లో వారికి తగిన గుణపాఠం ప్రజలే చెబుతారని క్షేత్రస్థాయిలో, నిజాయితీకి పనిచేసిన వారిని గుర్తించి గౌరవిస్తామన్నారు. వైసీపీతోనే అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి, సంక్షేమం సాధ్యమవుతాయని ఆయన అన్నారు. కార్యక్రమంలో ఎంపిపి అమర్నాథ రెడ్డి, జెడ్‌పిటిసి శకుంతలా రెడ్డి, సొసైటీ ఛైర్మెన్ భూమా చెంచిరెడ్డి, రాష్ట్ర యాదవ సంఘం డైరెక్టర్ బత్తుల నాగేశ్వర యాదవ్ అన్ని గ్రామాల వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న గంగుల ప్రభాకర్ రెడ్డి

## వాలంటీర్లు రాజీనామ

**దొర్నిపాడుమేజర్,న్యూస్ః**
మండల కేంద్రమైన దొర్నిపాడు 2 సచివాలయానికి సంబంధించిన 7క్లస్టర్ గ్రామ వాలంటీర్లు వ్యక్తిగత కారణాల వలన రాజీనామ చేసినట్లు ఎంపిడివొ సుబ్బారెడ్డి తెలిపారు. శుక్రవారం వారి రాజీనామ పత్రాలను మండల పరిషత్ కార్యాలయం నందు సమర్పించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ సుబ్బారెడ్డి, కార్యాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

## ఫ్యాను గుర్తుకు ఓటు వేసి వైకాపాను బలపర్చండి - చల్లా విఘ్నేశ్వర రెడ్డి

**అవుకుమేజర్,న్యూస్ః**
ఫ్యాను గుర్తుకు ఓటు వేసి వైకాపాని గెలిపించాలని వైకాపా నాయకుడు చల్లా విఘ్నేశ్వర రెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. ఆయన శుక్రవారం అవుకు పట్టణ ఉప సర్పంచ్ చల్లా రఘునాథ రెడ్డి, వైకాపా నాయకులు పోతిరెడ్డి శ్రీనివాస రెడ్డి తదితరులతో కలిసి మండల కేంద్రమైన అవుకులోని ఎస్సీ కాలనీలో పర్యటించి ఇంటింటికి తిరిగి ఓట్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం చేపట్టిన అనేక ప్రజా సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ప్రజలు కూడా సంతృప్తిపడి బనగానపల్లె ఎమ్మెల్యేగా కాటసాని రామిరెడ్డికి, నంద్యాల ఎంపీ అభ్యర్థి పోచా బ్రహ్మానంద రెడ్డికి ఫ్యాను గుర్తుపై ఓట్లను వేసి అఖండమైన మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. వైకాపా ప్రభుత్వంలో విద్య, వైద్యం తదితర అన్ని రంగాల్లో కూడా విప్లవాత్మకమైన మార్పులు తీసుకొని వచ్చి ప్రజలకు ఎంతో మేలు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట గ్రామ రైతు సంఘం పెద్దలు, వైకాపా కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



ప్రచారం నిర్వహిస్తున్న చల్లా విఘ్నేశ్వర రెడ్డి

## వివాహవేడుకల్లో నాయకులు



వివాహ వేడుకల్లో వైకాపా నాయకులు

**కోసిగి మేజర్ న్యూస్: కోసిగి**

మండలంలో జరిగిన వివాహ వేడుకలకు వైకాపా నాయకులు మురళీరెడ్డి హాజురు కావడం జరిగింది. ఐరనగల్, దేవరబెట్ట, సజ్జలగుడ్డం, కాగల్లు గ్రామాల్లో జరిగిన వివాహ వేడుకలకు వైకాపా నాయకులకు శ్రీనివాసరెడ్డి, బెట్టన్నగౌడు పాల్గొని నూతన వధూవరలను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమలో వైకాపా నాయకులు నేలకోసిగి లక్ష్మన్న, కందుకూరు తాయన్న, బసిరెడ్డి పాల్గొన్నారు.

## ఎండతాకిడికి వైర్లు దగ్ధం

**– కాలిపోతున్న వ్యవసాయ మోటర్లు, వైర్లు**



దగ్ధమైన వ్యవసాయ విద్యుత్ మోటర్లు

**కోసిగి మేజర్ న్యూస్:**

ఎండ తీవ్రత రోజురోజుకు పెరుగుతూ ప్రజలను, జంతువులను ఉక్కిరిబిక్కిరి చేస్తూనే ఉంది. ప్రతిరోజు 40డిగ్రీల నుండి 44డిగ్రీల వరకు కోసిగి మండంలో ఎండతీవ్రత నమోదవుతూనే ఉంది. అయితే శుక్రవారం ఎండతీవ్రతకు పెండేకల్ పొలాల్లో ఉన్న కొండగేని వీరారెడ్డి, డీలర్ నర్సన్న, ఈరన్న రైతులకు చెందిన వ్యవసాయ బోరుమోటర్లు నుండి మంటలు చెలరేగి దగ్ధం కావడం జరిగింది. ఎండ తీవ్రతకు బయటే ఉన్న విద్యుత్ వైర్లు ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో వైర్లు మోటరు కాలిపోయి దాదాపుగా లక్షరూపాయల వరకు నష్టం జరిగిందని రైతులు వాపోతున్నారు. ఏమిచేయాలో తెలియక రైతులు ఆందోళనకు గురవుతున్నారు.

## నేడు వీరశైవ ఐక్య వేదిక ఆత్మీయ సమ్మేళనం

**– అభ్యర్థులు ఎంపీ బైరెడ్డి శబరి, ఎమ్మెల్యేకు ఫరూక్‌లు రాక**

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :**

సార్వత్రిక ఎన్నికల లో భాగంగా కుల సంఘాలు తమ కోరికలను ఎవరు తీరుస్తారో వారికి మద్దతు పలుకుతున్నారనే విషయం అందరికి తెలిసిందే. ఇందులో భాగంగా నంద్యాల జిల్లాలో అత్యధికంగా ఉన్న వీరశైవులు తమ హక్కులను రాబోయే అధికార పార్టీ తీరుస్తుందనే ఉద్దేశంతో వీరశైవ ఐక్య వేదిక ఆత్మీ సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వీరశైవ సమాజ సభ్యులు నాగరాజు, రాజు, తదితరులు పేర్కొన్నారు. శనివారం సాయంత్రం 5గంటలకు మున్సిపల్ కార్యాలయం ఎదురుగా ఉన్న సూరజ్ గ్రాండ్ హోట ల్ సమావేశ భవనంలో కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వీరశైవులు మద్దతు తెలుపుతున్న తెలుగుదేశం పార్టీకి చెందిన నంద్యాల పార్లమెంట్ అభ్యర్థి బైరెడ్డి శబరి, నంద్యాల అసెంబ్లీ అభ్యర్థి ఎన్ఎండి ఫరూక్‌లు హాజరవుతున్నారని తెలిపారు. ఈకార్యక్రమానికి జిల్లాలోని వీరశైవులు పిల్లలు, పెద్దలు, యువతులు, యువకులు, మహిళలు, వృద్దులు హాజరై మన సత్తా చాటాలని పిలుపునిచ్చారు.

## ఎన్నికల నిబంధనలను ఉల్లంఘించే వారిపై చర్యలు తప్పవు

**–ప్రత్యేక పోలీస్ పరిశీలన అధికారి హిమాన్షూ శంకర్ త్రివేది**



హిమాన్షు శంకర్ త్రివేది

**నంద్యాల క్రైం, మేజర్‌న్యూస్ :**

నంద్యాల జిల్లాలో ఎన్నికల నిర్వహణలో శాంతిభద్రతల పరిరక్షణ నిమిత్తం ఎన్నికల నిబంధనలను ఉల్లంఘించే వారిపై చర్యలు తప్పవని ప్రత్యేక పోలీస్ పరిశీలన అధికారి హిమాన్షూ శంకర్ త్రివేది తెలిపారు. నగదు, బంగారు, మద్యం తదితర ఓటర్లను మభ్యపెట్టే వస్తువుల పంపిణీ జరిగినా, అక్రమంగా రవాణా జరిగినా, మరే ఇతర ఎన్నికల నిబంధనల ఉల్లంఘన జరిగిన ఎన్నికల ప్రత్యేక పోలీస్ అధికారికి తమ ఫిర్యాదులను సెల్ నెం. 6300633826కు తెలియజేయాలన్నారు.

## వైఎస్సార్‌సీపీతోనే పేదలకు గౌరవం

**– ఎన్నికల ప్రచారంలో శిల్పా చక్రపాణి రెడ్డి**



ప్రచారంలో మాట్లాడుతున్న శిల్పా చక్రపాణి రెడ్డి

**బండి ఆత్మకూరు, మేజర్‌న్యూస్:**

పేద ప్రజలందరు గౌరవంగా బ్రతుకుతున్నారంటే వైయస్ఆర్‌సీపీ ప్రభుత్వంతోనే సాధ్యమని శ్రీశైలం నియోజకవర్గం శాసనసభ్యులు వైకాపా నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి శిల్పా చక్రపాణిరెడ్డి అన్నారు. శుక్రవారం బండి ఆత్మకూరు మండలంలోని నారాయణాపురం, చిన్నదేవలాపురం, సంతజూటూరు, పెద్ద దేవలాపురం, భోజనం, పరమటూరు గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా శిల్పా చక్రపాణి రెడ్డి మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రంలోని పేద ప్రజలందరు గౌరవంగా బ్రతుకుతున్నారంటే వైయస్ జగన్‌మోహన్ రెడ్డి పరిపాలనలోనేనని తెలిపారు. పేద ప్రజల కోసం గతలలో ఏ ప్రభుత్వం చేయని సంక్షేమ పథకాలను అమలు చేస్తూ పేద ప్రజల గుండెల్లో నిలిచిన ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్‌రెడ్డి అని తెలియజేశారు. అపుడే పుట్టిన పసి పిల్లవాడి నుంచి ముసలితనం వరకు వైయస్ జగన్ సంక్షేమ పథకాలు అందజేయడం జరుగుతుందన్నారు. తద్వారా పేద ప్రజల కుటుంబాలలో ఆర్థికాభివృద్ధికి తోడ్పాటునందించడం జరిగిందన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికలలో మరోమారు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా వైయస్ జగన్‌మోహన్ రెడ్డిని గెలిపించాలని అలాగే శ్రీశైల నియోజకవర్గంలో మరింత అభివృద్ధి చేసుకోవడానికి తనను ఎమ్మెల్యేగా గెలిపించాలని శిల్పా చక్రపాణిరెడ్డి ఎన్నికల ప్రచారంలో కోరారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధ్యక్షులు దేరెడ్డి చిన్న సంజీవరెడ్డి, మండల వైయస్ఆర్‌సీపీ కన్వీనర్ బారెడ్డి శ్రీనివాసరెడ్డి, మాజీ ఎంపీపీ దేశు వెంకట రామిరెడ్డి, మండల జేసీయస్ కన్వీనర్ ముడిమల పుల్లారెడ్డి, మాజీ జడ్‌పీటీసీ సభ్యులు కంపమల్ల చిన్న మద్దిలేటి, సర్పంచ్ విజయ భాస్కర్ రెడ్డి, విక్రమ సింహ నాయక్, లింగాపురం నరసింహారెడ్డి, సగిలె క్రిష్టారెడ్డి, కొంగీస శివశంకర్, భూమా రఘునాథరెడ్డి, వైయస్ఆర్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## టీడీపీలో చేరిన కొలిమిగుండ్ల మండల కేంద్ర వైసీపీ నాయకులు

**కొలిమిగుండ్లమేజర్,న్యూస్ః**

కొలిమిగుండ్ల మండల కేంద్రానికి చెందిన కదిరి చంద్రశేఖర్ రెడ్డి, కదిరి లక్ష్మి రెడ్డి, కదిరి నాగేశ్వర రెడ్డి, కదిరి విష్ణువర్థన్ రెడ్డి, కదిరి కృష్ణ ప్రసాద్ రెడ్డి, కదిరి రామాంజనేయ రెడ్డి, శ్రీకాంత్, పేరం హనుమంత్ రెడ్డి, అశోక్ తదితర 10 కుటుంబాలు బనగానపల్లె టీడీపీ అభ్యర్థి బిసీ జనార్ధన్ రెడ్డి సమక్షంలో టీడీపీ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా టీడీపీలో చేరిన వారు మాట్లాడుతూ 2024 ఎన్నికల్లో ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడుని, బనగానపల్లె ఎమ్మెల్యేగా బిసీ జనార్ధన్ రెడ్డిని గెలిపించుకోవడమే తమ ధ్యేయమని తెలిపారు. చంద్రబాబు ప్రకటించిన సూపర్ సిక్స్ 6 పథకాతోనే నిజమైన సంక్షేమం ఆంధ్రప్రదేశ్‌కి వస్తుందని తెలిపారు. అనంతరం బిసీ జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ పార్టీలో చేరిన వారికి సముచిత ప్రాధాన్యత ఇస్తామని హామి ఇచ్చారు. అందరూ 20రోజులు కష్టపడి తెలుగుదేశం పార్టీని గెలిపించుకుందామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, బిసీ అభిమానులు పాల్గొన్నారు.



టీడపీ పార్టీ కండువాకప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న బిసీ జనార్ధన్ రెడ్డి

## వైసీపీని వీడి టీడీపీలో చేరిన ఇటిక్యాల బాలిరెడ్డి



పార్టీలో చేరిన కార్యకర్తలతో మాజీ ఎమ్మెల్యే బీసీ

**కొలిమిగుండ్లమేజర్,న్యూస్ః**

బనగానపల్లె తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన చేరికల్లో కొలిమిగుండ్ల మండలం ఇటిక్యాల గ్రామానికి చెందిన వైసీపీ జాయింట్ సెక్రెటరీ ఓబుల్ రెడ్డి గారి బాలిరెడ్డి ఆధ్వర్యంలో ఆయన కుమారులు శివప్రసాద రెడ్డి, మదన్ మోమన్ రెడ్డి, చిన్న పుల్లారెడ్డి, ఇటిక్యాల సర్పంచ్ భర్త కర్ణ , లక్ష్మి రెడ్డి తదితర కుటుంబాలు వైసీపీని వీడి టీడీపీలో చేరారు. వారికి మాజీ ఎమ్మెల్యే బిసీ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారికి సముచితస్థానం కల్పిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా బాలిరెడ్డి మాట్లాడుతూ కాటసాని రామిరెడ్డి గెలుపు కోసం అహర్నిషలు కృషి చేసిన దారుణంగా అవమానపరిచి కేసులు పెట్టించి నమ్మకద్రోహం చేశారని బనగానపల్లె నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే బిసీ జనార్ధన్ రెడ్డితోనే సాధ్యమవుతుందన్నారు. మాజీ ఎమ్మెల్యే బీసీ మాట్లాడతూ రామ్‌కో ఫ్యాక్టరీలో భూములు కోల్పోయిన వారికి 15 సంవత్సరాల తరువాత కూడా 38కోట్ల రూపాయలు నష్టపరిహారం ఇప్పించడం జరిగిందని కొలిమిగుండ్ల మండలం టీడీపీ హయాంలో జరిగిన అభివృద్ధే తప్ప జగన్ ప్రభుత్వంలో అభివృద్ధి చెందలేదని తెలిపారు.

## సీఎం జగన్‌తో సంక్షేమపాలన సాధ్యం : ఎమ్మెల్యే

**పత్తికొండ టౌన్, మేజర్ న్యూస్ :**

సీఎం జగన్‌తోనే సంక్షేమ పాలన సాధ్యమని ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి పేర్కొన్నారు. శుక్రవారం పత్తికొండ మండల పరిధిలోని జూటూరు గ్రామంలో ఇంటింటికెళ్ళి ప్రచారం చేసి కరపత్రాలను పంపిణీ చేస్తూ, ఫ్యాన్ గుర్తుకు ఓటేయాలని అభ్యర్థించారు. ప్రభుత్వ పథకాలను కొనసాగాలంటే సీఎం జగన్‌ను మరోసారి ముఖ్యమంత్రిని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసీపీ గ్రామ నాయకులు జయచంద్రరెడ్డి, మధుసూదన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, భాస్కర్‌రెడ్డి, వైస్ ఎంపిపి మంగమ్మ, మండల కన్వీనర్ కారం నాగరాజు, కేశవరెడ్డి, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ఎమ్మెల్యేకు పూల మాల వేసి సన్మానిస్తున్న గ్రామస్థులు

# ప్రతిపక్షాల పొత్తును చిత్తు చేద్దాం



శిల్పా నాగినిరెడ్డికి స్వాగతం పలుకుతున్న దృశ్యం



ప్రజలకు అభివాదం చేస్తున్న శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి

**– నంద్యాలలో వైసీపీ జెండాను రెపరెపలాడిద్దాం**
**– నంద్యాల ఎమ్మెల్యే శిల్పా రవి**

**నంద్యాల, మేజర్‌న్యూస్ బ్యూరో :**

రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ప్రతిపక్షాల పొత్తును చిత్తు చేద్దామని ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి పిలుపునిచ్చారు. నంద్యాలలో వైసీపీ జెండాను రెపరెపలాడిద్దామన్నారు. వైసీపీని ఒంటరిగా ఢీకొట్టే ధైర్యం లేక చంద్రబాబు బీజేపీ, జనసేనతో పొత్తు పెట్టుకొని ఎన్నికలకు వస్తున్నారన్నారు. శుక్రవారం నంద్యాల పట్టణంలోని 39వ వార్డులో కౌన్సిలర్ వెంకటలక్ష్మి, మాజీ కౌన్సిలర్ లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయనకు ఘనస్వాగతం పలికారు. ప్రభుత్వంలో ప్రజలకు చేసిన సంక్షేమం, అభివృద్ధిని ఆయన ప్రజలకు వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విశ్వసనీయత కలిగిన జగన్ రాష్ట్రంలో సంక్షేమ బాటలు వేశారన్నారు. టీడీపీ అమలు కాని హామీలను గుప్పిస్తుందన్నారు. మాట ఇస్తే మడమ తప్పని నేత జగన్ అన్నారు. ఓట్ల కోసం టీడీపీ అపరిమిత హామీలను ఇస్తుందన్నారు. ఐదు సంవత్సరాల వైసీపీ పాలనలో అనేక విప్లవాత్మకమైన సంస్కరణలను తీసుకొని వచ్చారన్నారు. వైసీపీకి అవకాశం కల్పిస్తే రాష్ట్రాన్ని దేశంలోనే నెంబర్ వన్‌గా నిలుపుతారన్నారు. ఎమ్మెల్యే అభ్యర్థి ఫరూక్‌తనపై దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. ఆయన కళ్ళకు గంతలు కట్టుకొని అభివృద్ధి జరగడం లేదని మాట్లాడుతున్నారన్నారు. ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరన్నారు. నంద్యాలలో అభివృద్ధిపై చర్చకు సిద్ధమన్నారు. 21 సంవత్సరాల్లో ఫరూక్ ఏం చేశారో చెప్పాలని సూటిగా ప్రశ్నించారు. చివరి అవకాశం కల్పించాలని ఫరూక్ కోరుతున్నారని, ఇదే తమ విజయానికి నాంది అన్నారు. ప్రజల మధ్య ఉంటూ ప్రజలకు శిల్పా కుటుంబం సేవ చేస్తుందన్నారు. అర్హులైే వారికి పథకాలను అందించామన్నారు. ఈ కార్యక్రమంలో పిపి నాగిరెడ్డి, రవికృష్ణ, గంగిశెట్టి శ్రీధర్, పాంషావలి, రఫి, జాకీర్,అ మీర్, కుమార్, హరినాథ్, ఆసిఫ్, దాదా కలంధర్ ,బాష, ఫైరోజ్, ఇక్బాల్, వెంకట నారాయణ, సుబ్రమణ్యం, చాంద్, హుసేన్, ఖలీల్, మోమిన్ తదితరులు పాల్గొన్నారు.

**సంక్షేమ పాలనకు పట్టం కట్టండి – నాగినిరెడ్డి**

రాష్ట్రంలో సంక్షేమ పాలన కావాలంటే మరోసారి ముఖ్యమంత్రిగా జగన్‌ను చేసుకోవాలని ఎమ్మెల్యే సతీమణి శిల్పా నాగినిరెడ్డి అన్నారు. శుక్రవారం 13వ వార్డులో కౌన్సిలర్ కాల్వ సరస్వతి, ఇన్‌చార్జి నాగరాజు, టైలర్ శివ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ టీడీపీ నాయకులు మాటలకే పరిమితయ్యారన్నారు. 2014 ఎన్నికల్లో ఇచ్చిన హామీలు ఒక్కటి నెరవేర్చలేకపోయారన్నారు. వైసీపీ ప్రతి హామీని నెరవే ర్చిందన్నారు. రానున్న ఎన్నికల్లో వైసీపీ ప్రభజంనం సృష్టించబోతుందన్నారు. ఓట్లు అడిగే హక్కు వైసీపీకే ఉందన్నారు. ప్రజలకు ఏం చేశారో చెప్పుకోలేని పరిస్థితుల్లో టీడీపీ ఉందన్నారు. నంద్యాల నియోజకవర్గంలో సంక్షేమం, అభివృద్ధి పరుగులు పెట్టిందన్నారు. సొంత నిధులతో శిల్పా సేవా సమితి కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. చిరు వ్యాపారులకు రుణాలు అందజేసి జీవితాలను నిలబెట్టామన్నారు. టీడీపీ నాయకులు రూ. 1 సేవ చేసినా చెప్పాలని కోరారు. ఎన్నికలు వస్తేనే ప్రజలు గుర్తు వస్తారన్నారు. ఈ కార్యక్రమంలో రమణయ్య, సుధాకర్, గిరిబాబు, గురునాథ్, దేవి, సుబ్బారెడ్డి, సుభాషిని, సుధీర్‌రెడ్డి, తిరుపం రెడ్డి, గురవయ్య, నబీరసూల్, నూర్, శాంతకుమారి తదితరులు పాల్గొన్నారు. సాయంత్రం ఆమె నడిగ డ్డలో పర్యటించారు. కౌన్సిలర్ ఆరిఫ్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. సంక్షేమ పథకాలు అమలు కావాలంటే ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిని, ఎమ్మెల్యే శిల్పా రవిని, ఎంపి పోచా బ్రహ్మానందరెడ్డిలనుక బలపరచాలని కోరారు.

**నాలుగు శాతం రిజర్వేషన్ ఘనత**
**వైఎస్ రాజశేఖర్‌రెడ్డిది – శాసన మండలి స్పీకర్ జాకియాఖానమ్**



ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న శాసనమండలి స్పీకర్ జకియా ఖానమ్

ముస్లింలకు నాలుగుశాతం రిజర్వేషన్ కల్పించిన ఘనత దివంగత వైఎస్ రాజశేఖర్‌రెడ్డికి దక్కుతుందని శాసనమండలి స్పీకర్ జాకీయా ఖానమ్ అన్నారు. ఎమ్మెల్యే సోదరి శిల్పారెడ్డి తో కలసి ఆమె కౌన్సిలర్ బాసిత్ ఆధ్వర్యంలో 35వ వార్డు సలీంనగర్‌లో ఆమె ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి తమ లాంటి పేదలకు మంచి చేశారన్నారు. గతంలో ఏ నాయకుడు చేయలేదన్నారు. ప్రతి ఇంటి వద్దకు సంక్షేమ పథకాలను అందించారన్నారు. వాలంటీర వ్యవస్థను తీసుకొని వచ్చిన గొప్ప నాయకుడన్నారు. శిల్పారెడ్డి మాట్లాడుతూ ప్రజలకు సేవ చేసేందుకే శిల్పా కుటుంబం రాజకీయాల్లోకి వచ్చిందన్నారు. నంద్యాలను ఎమ్మెల్యే రవి ఎవరూ చేయలేనంత అభివృద్ధి చేశారన్నారు. సొంత నిధులతో ఎందరినో ఆదుకున్నారన్నారు. జగన్ పాలనలో ఉర్దూను 2వ అధికారిక బాషగా గుర్తింపు చేశారన్నారు. మౌజమ్, ఇమామ్‌లకు గౌరవ వేతనం అందిస్తున్నారన్నారు. మైనార్టీ సబ్ ప్లాన్ తదితర ఎన్నో పథకాలను తీసుకొని వచ్చారన్నారు. ముస్లింలకు టీడీపీ ఏం చేశారో చెప్పకో లేని పరిస్థితుల్లో ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో మౌలాలి, ఆదిల్, ఫైలెట్, దాదావలి, ఫరాతుల్లా ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

**వైసీపీ ప్రభుత్వం ఏర్పాటు ఖాయం – శిల్పారెడ్డి**

రాష్ట్రంలో రెండవసారి వైసీపీ ప్రభుత్వం ఏర్పాటు కావడం ఖాయమని ఎమ్మెల్యే సోదరి శిల్పారెడ్డి అన్నారు. శుక్రవారం సాయంత్రం ఆమె నంద్యాల మండలం కొత్తపల్లి గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ మంచి చేసిన వారికి మద్దతుగా నిలవాలన్నారు. పట్టణం, గ్రామాల్లో అభివృద్ధి జరిగిందన్నారు. రానున్న ఎన్నికల్లో వైసీపీకి మద్దతుగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నరేంద్ర కుమార్‌రెడ్డి, హరినాథ్‌రెడ్డి, బాల వెంకటరెడ్డి, శ్రీనివాసరెడ్డి, నాగేశ్వరరెడ్డి, శివారెడ్డి, భాస్కర్‌రెడ్డి, లక్ష్మీరెడ్డి, మహేష్‌రెడ్డి, సత్యనారాయణరెడ్డి, లక్ష్మారెడ్డి, రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని తనిఖీ చేసిన డీఎంఅండ్‌హెచ్‌ఓ

**నంద్యాల రూరల్, మేజర్‌న్యూస్:**

బనగానపల్లె నియోజకవర్గంలోని సంజాముల మండలంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య శాఖాధికారి వెంకటరమణ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంజాములలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేయడం జరిగిందని అందులోని ఓపీ మందుల గది, ల్యాబ్, కాన్పులు గది మరియు వ్యాధి నిరోధకాల గదిని తనిఖీ చేస్తూ ఓపీకి వచ్చిన రోగులకు మెరుగైన వైద్యసేవలు అందుతున్నాయా లేదాఅని పరిశీలించడంతో పాటు రోగుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన వైద్య సిబ్బందిని కఠినంగా శిక్షిస్తామని హెచ్చరించారు. అదే విధంగా మాతా శిశు సంరక్షణ సేవలు చేపట్టాలని హెచ్ ఎంఐయస్ పోర్టల్, సీయస్‌యస్‌ఎం పోర్టల్ నందు వైద్య వివరాలను పొందుపరచాలని ఆదేశాలు జారి చేశామన్నారు. ఎండా ఎక్కువ కారణంగా వడదెబ్బ సోకకుండా ఉదయం 10గంటల నుండి సాయంత్రం 4గంటల వరకు వృద్ధులు, గర్భిణీలు, బాలింతలు, చిన్న పిల్లలు బయట తిరుగకూడదని బయట తిరగాల్సిన పరిస్థితి ఏర్పడితే తలకు టోపీ కాని రుమాలు కానీ తప్పకుండా ధరించాలని అదే విధంగా మజ్జిగ, కొబ్బరినీరు మరియు మంచినీరును తప్పనిసరిగా తీసుకునే విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేసే సిబ్బంది పాల్గొన్నారు.



ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభిస్తున్న డీఎంఅండ్‌హెచ్‌ఓ

## టీడీపీ నాయకులకు ఘనస్వాగతం పలికిన రామవరం గ్రామ ప్రజలు

**అవుకుమేజర్,న్యూస్‌:**

అవుకు మండలంలోని రామవరం గ్రామంలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజాగళం కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కాటసాని చంద్రశేఖర్ రెడ్డి, యువ నాయకుడు కాట్రెడ్డి మల్లికార్జున రెడ్డి, టీడీపీ సీనియర్ నాయకులు వంగళ పరమేశ్వర రెడ్డి మరియు ఇతర టీడీపీ నాయకులు, కార్యకర్తలు , గ్రామ ప్రజలు పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ దాదాపు 13లక్షల కోట్లకు పైగా అప్పులు చేసింది వైసీపీ ప్రభుత్వం అప్పు పుట్టకుంటే జీతాలు , ఫించన్‌లు ఇచ్చే పరిస్థితి కూడా లేని స్థితికి కూడా లేని స్థితికి రాష్ట్రాన్ని దిగజార్చారు. అధికారంలోకి వచ్చినప్పటి నుండి పెట్టుబడుల్ని రాష్ట్రం నుండి తరిమేశారు. పెట్టుబడి పెట్టేందుకు వచ్చిన వారిపై బెదిరింపులకు దిగారు. ఒక్క ఛాన్స్ అని నమ్మి అధికారం ఇచ్చినందుకు నష్టపోయింది చాలు అని మండిపడ్డారు. ఈ సందర్భంగా 6 భవిష్యత్తు గ్యారంటీ పథకాల గురించి ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంఓ స్థానిక టీడీపీ, జనసేన పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు, అభిమానులు పాల్గొన్నారు.



ప్రజలకు పథకాల గురించి వివరిస్తున్న కాటసాని చంద్రశేఖర్ రెడ్డి, కాట్రెడ్డి మల్లికార్జున రెడ్డి

## బ్రాహ్మణుల అభివృద్ధి జగనన్నతోనే సాధ్యం

**– ఆం.ప్ర. బ్రాహ్మణ కార్పొరేషన్ ఛైర్మన్**

**ఆదోని, మేజర్ న్యూస్ :**

బ్రాహ్మణుల అభివృద్ధి జగనన్నతోనే సాధ్యమని ఆం. ప్ర.దేవాదాయ దర్మదాయ శాఖ సలహాదారు జ్వాలాపురం శ్రీకాంత్, ఆం.ప్ర. బ్రాహ్మణ కార్పొరేషన్ ఛైర్మన్ కామేశ్వరరావు, కార్పొరేషన్ డైరెక్టర్ మంగళంపల్లి ఆంజిబాబులు పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక వైఎస్సార్ పార్టీ కార్యాలయంలో బ్రాహ్మణ సంఘం నాయకులు వెల్లాల మధుసూదన్ శర్మ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్‌లో బ్రాహ్మణులు ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా అభివృద్ధి చెందాలంటే సీఎం జగన్‌తోనే సాధ్యమని ధ్వజమెత్తారు. 2014 తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే రూ.500 కోట్లతో కార్పొరేషన్ ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చాక కేవలం 135 కోట్లు మాత్రమే అరకొర నిధులు ఇచ్చి బ్రాహ్మణులను మోసం చేసిన వ్యక్తి చంద్రబాబు అన్నారు. అంతేకాకుండా బ్రాహ్మణుల కార్పొరేషన్‌తోపాటు దాదాపు రూ.600 కోట్లు ఒక్క బ్రాహ్మణజాతికి లబ్ది చేకూరిందన్నారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ నాయకులు నఖాతే శ్యాం, రాఘవేంద్ర ఆచారి, గరుడాద్రి దత్తత్రేయ శర్మ, గిరి, నఖాతే శ్రీధర్, మధుసుదన్‌రావు, గాడిచర్ల బాలాజీ, పవన్ కుమార్, విక్రమ్ సింహా, తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్లు

సూర్య



# ఎన్నికల ప్రవర్తనా నియమావళి పకడ్బందీగా అమలు



మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ జి.సృజన

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:** కర్నూలు జిల్లాలో ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పకడ్బందీగా అమలు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్, రిటర్నింగ్ అధికారి జి.సృజన పేర్కొన్నారు. గత నెల 16వతేదీ నుంచి నేటి వరకు వివిధ దినపత్రికల్లో వచ్చిన ఎన్నికల ప్రతికూల కథనాలను సంబంధిత మండల ప్రవర్తనా నియమావళి బృందాలకు పంపించి 105ఫిర్యాదులపై చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. అలాగే వివిధ పబ్లిక్ ప్రదేశాల్లో అనధికారికంగా ఏర్పాటు చేసిన గోడరాతలు, బ్యానర్లు, పోస్టర్లను 17,069 తొలగించినట్లు పేర్కొన్నారు. అలాగే ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనకు పాల్పడిన 32మంది వాలంటీర్లు, ఒక మెప్మా ఆర్‌పీ, ఆప్కాస్ కేఎంసీ డ్రైవర్లు ఇద్దరు, ఒక అటెండర్, ఒక ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్, ఇద్దరు డీఆర్‌డీఏ వైకేపీ సిబ్బంది, రైతుమిత్ర కంప్యూటర్ ఆపరేటర్, హోంగార్డు, ఒక ప్రభుత్వ ఉపాధ్యాయుడు సస్పెన్షన్ చేసినట్లు తెలిపారు. అలాగే బీజేపీ జిల్లా అధ్యక్షుడు కునిగిరి నీలకంఠ ఎఫ్ఐఆర్ నమోదు చేయడంతోపాటు వాహనాలను దుర్వినియోగం, లౌడ్‌స్పీకర్ల ఉల్లంఘన, అనుమతులు లేకుండా సమావేశాలు, ప్రసంగాలు చేసినందుకు ఇలా పలు ఫిర్యాదులపై మొత్తం 34మందిపై చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. భారత ఎన్నికల సంఘం ఏర్పాటు చేసిన సి విజిల్‌యాప్ ద్వారా 210ఫిర్యాదులు రాగా అందులో 149 సహేతుకరమైన ఫిర్యాదులను విచారించి చర్యలు చేపట్టడం జరిగిందని, 134ఫిర్యాదులను నిర్దేశించిన 100నిమిషాల్లోపు పరిష్కరించినట్లు ఆమె తెలిపారు.

# నంద్యాల పార్లమెంట్, అసెంబ్లీ నామినేషన్ల పరిశీలన



నంద్యాల పార్లమెంట్ నియోజకవర్గానికి సంబంధించి నామినేషన్ల పరిశీలన ప్రక్రియను నిర్వహిస్తున్న కలెక్టర్ శ్రీనివాసులు



నంద్యాల అసెంబ్లీ నామినేషన్ల పరిశీలన ప్రక్రియను నిర్వహిస్తున్న జాయింట్ కలెక్టర్ రాహుల్‌కుమార్‌రెడ్డి

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** సార్వత్రిక ఎన్నికలలో భాగంగా ఈనెల 18వ తేదీ నుంచి ప్రారంభమైన నామినేషన్ల ప్రక్రియ 25వ తేదీ ముగింపు వరకు అభ్యర్థులు తమ నామినేషన్లను దాఖలు చేశారు. ఇందులో భాగంగా శుక్రవారం నామినేషన్ల పరిశీలన ప్రక్రియను నంద్యాల పార్లమెంట్ నియోజకవర్గానికి సంబంధించి కలెక్టర్ తన చాంబర్‌లో నామినేషన్ల పరిశీలన ప్రక్రియను ఎన్నికల అధికారి కలెక్టర్ శ్రీనివాసులు నిర్వహించారు. 17 పార్లమెంట్ నియోజకవర్గం నామినేషన్ల పరిశీలన ప్రక్రియను, 135 – శ్రీశైలం నియోజకవర్గం, 136 – నందికొట్కూరు, 141 – డోన్ అసెంబ్లీ నియోజకవర్గాల సాధారణ పరిశీలకులు పంకజ్ కుమార్ నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న పార్లమెంటరీ నియోజకవర్గం ఏఆర్ఓ పద్మజ, నామినేషన్ దాఖలు చేసిన పలువురు అభ్యర్థులు పాల్గొన్నారు. నామినేషన్ల పరిశీలన ప్రక్రియ సజావుగా, ప్రశాంతంగా జరిగేందుకు పటిష్టమైన పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేశారు.

### ఆశ చూపడం మినహా

# ఆచరణలో పెట్టని మోసగాడు చంద్రబాబు : బుగ్గన

**బేతంచెర్ల, మేజర్‌న్యూస్ :** టిడిపి పార్టీ ఎన్నికలకు సిద్ధంగా లేమని, సమయం కావాలని టీడీపీ నాయకుడు చంద్రబాబు కేంద్రాన్ని అర్థించడం వలనే ఏపీలో ఎన్నికలు ఆలస్యమయ్యాయని ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన అన్నారు. తెలుగుదేశం ప్రకటించింది సూపర్ సిక్స్ కాదని..అవన్నీ మరో మోసం 'ఫిక్స్' అని మంత్రి పేర్కొన్నారు. గత చరిత్ర మొత్తం టీడీపీ బూటకపు హామీలతో ప్రజల ఓట్లను బుట్టలో వేసుకుని, గెలిచాక అమలు చేసే సమయంలో ప్రజలను మోసం చేస్తోందని అన్నారు. గతంలో గెలవడం కోసం టీడీపీ ప్రకటించిన మహాలక్ష్మి, ఉచిత గ్యాస్ సిలిండర్లు, రుణమాఫీ హామీలు అమలు కాకపోవడమే అందుకు నిదర్శనమన్నారు. చంద్రబాబు భవిష్యత్ కే గ్యారంటీ లేకపోగా ..పాతికేళ్ల యువత భవిష్యత్ కు తాను గ్యారంటీ అంటూ 75 ఏళ్ల వయసున్న చంద్రబాబు హామీ ఇవ్వడం అర్థంలేనిదన్నారు. ఆశ పెట్టడం మినహా ఆచరణలో ఏమీ చేయని మోసగాడు చంద్రబాబు అన్నారు.డోన్ టీడీపీ అభ్యర్థి కోట్లపైనా మంత్రి బుగ్గన మాట్లాడుతూ రామళ్ల కోట–వెల్దుర్తి, బేతంచెర్ల, ముద్దవరం గ్రామాలకు డబుల్ రోడ్ వేయడం అభివృద్ధి కాదా? ప్రతిపక్షాలు చెప్పాలన్నారు. మట్టి దారిగా ఉండి వర్షం పడితే బురద జారేలా ఉన్న ముసలాయిచెరువు గ్రామ రహదారిని, సీతారామాపురం, పెండేకల్ ప్రాంతాలకు రోడ్లు ఏర్పాటు చేయడం అభివృద్ధి కాదా? అని ప్రశ్నించారు. గోరుమాను కొండ వద్ద 600 మంది చిన్నారులు చదువుకునే బీసీ పాఠశాల, ఐటీఐ కాలేజీలు



ఏర్పాటు చేయడం అభివృద్ధి కాదా అన్నారు. దేశవ్యాప్తంగా ఆర్థిక మాంద్యంతో నిత్యావసరాలు పెరిగితే దాన్ని కూడా ప్రతిపక్షాలు అధికారపార్టీకి అంటగట్టి అబద్దాలు చెబుతున్నారని అన్నారు. బేతంచెర్ల మండలంలోని ఊరు పేర్లయినా కోట్లకు తెలుసా అని ప్రశ్నించారు. స్థానికులు కానివారికి ఓటేస్తే ఎన్నికల తర్వాత టెంట్ ఎత్తేసి పోతారన్నారు. కోట్ల వారి ఊరేది? నియోజకవర్గమేది? వారు చేసిన అభివృద్ధి ఎక్కడో చెప్పాలన్నారు. ప్రభుత్వ భవనమైన బీసీ హాస్టల్ కోసం ఎర్రమట్టిని తరలిస్తుంటే అడ్డుపడ్డవారికి ఎన్నికల తర్వాత సమాధానం చెబుతామన్నారు. ప్రజలకు మంచి చేసే పనులు చేశామనుకుంటే డోన్ ఎమ్మెల్యేగా బుగ్గనను, నంద్యాల ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డిని గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బుగ్గన నాగభూషణం రెడ్డి , వైసీపీ నాయకులు బాబుల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ప్రజలతో మాట్లాడుతున్న టీజీ భరత్

### తెలుగుదేశం పార్టీలోనే

# అభివృద్ధి సాధ్యం : టీజీ భరత్

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:** తమ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తేనే రాష్ట్రంలో అభివృద్ధి సాధ్యమవుతుందని కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి టీజీ భరత్ అన్నారు. శుక్రవారం నగరంలోని 10వవార్డు ఖడక్‌పుర, చాకలిగేరి ప్రాంతాల్లో ఆయన టీజీ భరత్ భరోసా యాత్ర చేపట్టారు. ప్రతి ఇంటికి వెళ్లి మహిళలు, పెద్దలు, యువతను కలిసి రానున్న ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి టీడీపీని గెలిపించాలని కోరారు. రాష్ట్రంలో చంద్రబాబునాయుడును ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఇక కర్నూలులో నిస్వార్థంగా ప్రజా సేవ చేసేందుకు రాజకీయాల్లో ఉన్న తనను ఎమ్మెల్యేగా గెలిపించాలని అభ్యర్థించారు. తమ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వ స్తే ముస్లిం నాలుగు శాతం రిజర్వేషన్లు తీసేస్తారని వస్తున్న పుకార్లను నమ్మవద్దన్నారు. ఎన్నికల్లో గెలవలేమని తెలుసుకున్న వైసీపీ నేతలు ఇలాంటి తప్పుడు ప్రచారాలు చేస్తూ ఇలాంటి తప్పుడు ప్రచారాలు చేస్తూ లబ్ది పొందాలని చూస్తున్నారన్నారు. ముస్లింలకు అండగా ఉండి సంక్షేమం, అభివృద్ధి అందించేది తమ తెలుగుదేశం ప్రభుత్వమేనన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన ఇన్‌చార్జి అర్షద్, టీడీపీ నేతలు జియా, నౌషద్, మెహబూబ్‌ఖాన్, అదీప్, ఇంజార్, నిజాం, ఇమ్రాన్, జాకీర్, మాలిక్, రేష్మా, హఫీజ్, పాలిబీ, వెంకటేష్, హరి, షాహిద్, రఫి, పప్పు, నూరుద్దీన్ పాల్గొన్నారు.

# సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి

### – జిల్లా ఎస్పీ జి.కృష్ణకాంత్



పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఎస్పీ జి.కృష్ణకాంత్

**కర్నూలు క్రైమ్, మేజర్‌న్యూస్:** ఎన్నికలు సమీపిస్తున్నందున సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, ప్రశాంత వాతావరణంలో సార్వత్రిక ఎన్నికలు నిర్వహించడమే లక్ష్యంగా పని చేయాలని జిల్లా ఎస్పీ జి.కృష్ణకాంత్ అన్నారు. శుక్రవారం కర్నూలు తాలూకా పోలీసుస్టేషన్ పరిధిలోని ఆర్.కొంతలపాడు, తొలిశాపురం సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. అక్కడ భద్రత ఏర్పాట్లను సమీక్షించారు. పోలింగ్ సమయంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా చేపట్టాల్సిన భద్రత చర్యల గురించి ఎస్పీ ఆరా తీశారు. మే 13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు ప్రశాంత వాతావరణంలో ఓటు హక్కును స్వేచ్ఛగా, నిర్భయంగా వినియోగించుకునేలా గట్టి చర్యలు చేపట్టాలన్నారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగే విధంగా అందరూ సహకరించాలని ఎస్పీ కోరారు. ఎస్పీ వెంట స్పెషల్‌బ్రాంచ్ సీఐ శ్రీనివాసరెడ్డి, సిబ్బంది ఉన్నారు.

# టీడీపీతోనే అభివృద్ధి



ప్రచారం నిర్వహిస్తున్న గౌరు జనార్దన్‌రెడ్డి

**కల్లూరు, మేజర్‌న్యూస్:** టీడీపీతోనే అభివృద్ధి సాధ్యమని పాణ్యం నియోజకవర్గ టీడీపీ యువ నాయకుడు గౌరు జనార్దన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం కల్లూరు అర్బన్ పరిధిలోని 19వార్డు, 27వ వార్డులో ఇంటింటికి తిరిగి పాణ్యం నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గౌరుచరితారెడ్డి, ఎంపీ అభ్యర్థి బైరెడ్డి శబరికి రెండు ఓట్లు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు పెరుగు పురుషోత్తంరెడ్డి, ప్రభాకర్‌యాదవ్, బ్రాహ్మణపల్లి నాగిరెడ్డి, పల్లె రఘునాథ్‌రెడ్డి, అయ్యప్పయాదవ్, బీజేపీ నాయకులు రామ్మోహన్‌రెడ్డి, నాగరాజు, సాయి, మాండ్ర నరేంద్రరెడ్డి, ప్రణీత్‌రెడ్డి, వీరేంద్రకుమార్, విశ్వం, టీడీపీ, బీజేపీ, జనసేన పార్టీ నాయకులు తెలిపారు.

### టీడీపీ అభ్యర్థుల విజయంలో

# భాగస్వామ్యం అవుతాం

### అభిరుచి మధు



బిసి జనార్థన్‌రెడ్డిని సన్మానిస్తున్న అభిరుచి



బీజేపీ సమన్వయ సమావేశంలో మాట్లాడుతున్న అభిరుచి మధు

**బనగానపల్లె రూరల్, మేజర్‌న్యూస్ :** నంద్యాల జిల్లాలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థుల విజయంలో బీజేపీ భాగస్వామ్యం అవుతుందని నంద్యాల జిల్లా బీజేపీ కో ఆర్డినేటర్ అభిరుచి మధు అన్నారు. బనగానపల్లె టీడీపీ అభ్యర్థి బిసి జనార్దన్‌రెడ్డి ఆహ్వానం మేరకు ఆయన బనగానపల్లెలో బీజేపీ నేతలతో సమన్వయ సమావేశం ఏర్పాటు చేశారు. ముందుగా బీజేపీలను పరిచయం చేశారు. అంతకు ముందు బీజేపీ కార్యాలయంలో కార్యకర్తలతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే కేంద్రంలో మోడీ, రాష్ట్రంలో చంద్రబాబుతోనే సాధ్యం అన్నారు. బీజేపీ అధిష్ఠానం ఆదేశాల మేరకు కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలని కోరారు.